ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-8-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 207, పేజీలు : 12 వెల : 6.50


భారత్, గ్రీస్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం రెట్టింపు లక్ష్యం: ప్రధాని మోడీ 2లో

దేశంలోనే తొలిసారి పిల్లలకు అల్పాహార పథకం 9లో

## వీఆర్‌ఎల భారీ ఆందోళన

### నాయకుల అరెస్టు, విడుదల

**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** వేతనం పెంచాలంటూ వీఆర్‌ఏలు శుక్రవారం ఆందోళన నిర్వహించారు.తమకు నెలకు కనీస వేతనంగా 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేసారు.వేతనాల పెంపుపై వీఆర్ ఏల సంఘం ఛలో విజయవాడకు రాష్ట్ర వ్యాప్త పిలుపు నిచ్చారు.అయితే ఈ ఆందోళనకు పోలీసులు అనుమతినివ్వలేదు. అయినప్పటికి ఆందోళన కొనసాగిస్తామని వీఆర్ ఏల నాయకులు ప్రకటించారు.ఈ క్రమంలో పలువురు నాయకులను పోలీసులు ఎక్కడిక్కడి గృహనిర్భంధం చేసారు.తీవ్ర ఆంక్షలు నడుమ విజయవాడ నగర ప్రధాన కూడలికి వివిధ జిల్లాల నుంచి చేరుకున్న వీఆర్‌ఏలు నిరసన ప్రదర్శనకు ≫2

## వైఎస్సార్ జీవన సాఫల్య పురస్కారాలకు దరఖాస్తులు

### 31 దాకా గడువు: సమాచార కమిషనర్ విజయకుమార్ రెడ్డి



**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న వైఎస్సార్ లైఫ్‌టైమ్ ఆచీవ్‌మెంట్(జీవనసాఫల్య పురస్కారం). వైఎస్సార్ అచీవ్‌మెంట్ 2023 అత్యున్నత పురస్కారాలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈ మాసాంతానికి ముగుస్తుంది.శుక్రవారం ఈ విషయాన్ని హైపవర్ కమిటీ స్క్రీనింగ్ కమిటీ సభ్యులు, సమాచార పౌర సంబంధాలు శాఖ ≫2

# గిరిపుత్రుల జీవితాల్లో ఇక కొత్త కాంతి

### రూ.834 కోట్ల వ్యయంతో గిరిజన వర్సిటీకి శంకుస్థాపన చేసిన సిఎం జగన్, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్

**విజయనగరం, ఆగస్టు 25, ప్రభాతవార్త:** గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేలా గిరిజన విశ్వవిద్యాలయం రూపు దిద్దుకుంటుందని ఎపి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లాల్లోని మెంటాడ మండలం చినమేడపల్లి వద్ద 561.88 ఎకరాల విస్తీర్ణంలో 834 కోట్ల వ్యయంతో ఏర్పాటుచేయనున్న కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం నిర్మాణ పనులకు ఆయన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం దత్తిరాజేరు మండలం మరడాంలో జరిగిన బహిరంగ సభలో జగన్ మాట్లాడుతూ గిరిజనుల కుటుంబాల్లో ఉన్నత విద్యాకాంతులు విరజిల్లేందుకు ఈ గిరిజన యూనివర్సిటీ దోహదపడుతుందన్నారు. గిరిజనులు సామాజికంగా ఇప్పటికీ వెనుకబడే ఉన్నారని పేర్కొంటూ వారి జీవన ప్రమాణాలు ఇంకా మెరుగు పడాలని ఆకాంక్షించారు.సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయ పరంగా గిరిపుత్రలకు వైసీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ట్రైబల్‌అడ్వైజర్ కమిటీని నియమించానని, ఇద్దరు గిరిజనులను డిప్యూటీ సీఎంలుగా చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కు ≫2



శుక్రవారం చినమేడపల్లి వద్ద గిరిజన వర్సిటీకి శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, సిఎం జగన్ తదితరులు

# 24మందితో టిటిడి పాలక మండలి

### బోర్డు సభ్యులలో పొన్నాడ సతీష్‌కుమార్, సామినేని ఉదయభాను, తిప్పేస్వామి, శిద్దా సుధీర్‌కుమార్, మేక శేషుబాబు, గడ్డం సీతారెడ్డి ప్రభృతులు



**తిరుమల,ఆగస్టు 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం పూర్తిస్థాయి ధర్మకర్తలమండలి సభ్యుల్ని ఖరారు చేస్తూ ప్రభుత్వం శుక్రవారంరాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. 24మంది సభ్యులతో తాజాగా ధర్మకర్తలమండలిని ఏర్పాటు చేసింది. 2024లో ఎన్నికలు జరగనున్న తరుణంలో పార్టీలో పనిచేసిన వారికి, పలువురు ఎమ్మెల్యేలు, ఎంపిలకు టిటిడి బోర్డులో ఈ సారి అవకాశం లభిస్తుందని భావించారు. అయితే ఎన్నికల ముందు నియామకమైన ప్రాధాన్యత ఉన్న బోర్డులో కూడా మన రాష్ట్రానికి చెందిన వారితో బాటు తమిళనాడు, మహారాష్ట్ర,కర్ణాటక నుంచి పలువురికి ప్రాతినిధ్యం కల్పించారు. వీరిలో డాక్టర్ కేతన్‌దేశాయి గతంలోనూ గుజరాత్ నుంచి టిటిడిబోర్డులోసభ్యుడుగా పనిచేశారు.కాగా రాష్ట్రంలో ముమ్మిడివరం, జగ్గయ్యపేట, మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యేలకు,కడపజిల్లా సిద్దవటంకు చెందిన నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్రచైర్మన్‌గా పని ≫2

## ఐఎఎస్ అధికారి శ్రీలక్ష్మికి సుప్రీం నోటీసు

### ఓబులాపురం మైనింగ్ కేసులో పలు అభియోగాలు 2లో



# శేషాచలంలో మరో ఐదు 'చిరుత'లు!

### ఆపరేషన్ చిరుతలో 320కిపైగా ట్రాప్ కెమెరాలు, 36బోన్లు

**తిరుమల, ఆగస్టు 25ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అటవీప్రాంతంలో వెలసిన తిరుమలకొండకు కాలినడక మార్గాల్లో మళ్లీ ఐదు చిరుతపులుల కదలికలు ఉన్నట్లు గుర్తించారు. ఈ చిరుతలు సంపర్కంలో భాగంగా అడవిలో ఒకచోట నుంచి మరోచోటుకు సంచరించే సమయంలో భక్తుల సంచారం ఉండే కాలినడకమార్గాల ప్రాంతాలైన గాలిగోపురం, నామాలగవి, లక్ష్మీనరసింహస్వామి ఆలయం,మోకాలిమిట్ట పరిసరాల్లో చిరుతలు సంచరిస్తున్నట్లు టిటిడి అటవీశాఖ ఏర్పాటుచేసిన ట్రాఫ్ సిసి కెమెరాల్లో రికార్డయ్యింది. ఇప్పటికే ఈ ప్రాంతంలో మూడు చిరుతలను బంధించిన అధికారులు రెండింటిని మ్యాన్‌ఈటర్‌గా తిరుపతి ఎస్వీజూపార్కుకు తరలించిన విషయం విదితమే. ఇప్పటికే తిరుపతి అలిపిరి, శ్రీవారి మెట్టుమార్గాల్లో కాలినడక భక్తులకు పూర్తి భద్రత కల్పిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం, అటవీశాఖ, పోలీసుశాఖలు తాజాగా ట్రాఫ్ కెమెరాల ఆధారంగా మరో ఐదు చిరుతలు ఉన్నట్లు గుర్తించారు. గత కొన్నేళ్ళక్రిందట వరకు తిరుమలలోని అటవీప్రాంతానికి సమీపంలో ఉన్న ఘాట్‌రోడ్లు, పాపవినాశనం, గోగర్భమ్‌జలాశయం,కుమారధార తీర్థాల పరిసరాల్లోని అతిధి గృహాల వద్ద మాత్రమే కనిపించే ఈ చిరుతలు, ఏనుగులు, ఎలుగుబంట్లు, హైనాలు, దుప్పులు జనసంచారం ఉన్న ప్రాంతాల్లో సంచరిస్తుండటం భక్తులను భయాందోళనకు గురిచేస్తోంది. గత జూన్‌నెలలో కర్నూలు జిల్లాకు చెందిన నాలుగేళ్ళ బాబు కౌశిక్‌పై కాలినడక మార్గంలో దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన చిరుత అదృష్టంతో బాలుడ్ని వదలిపెట్టింది. ఈనెల 11న ఇదే కాలినడక మార్గంలో నెల్లూరుజిల్లా పోతిరెడ్డిపాళెంకు చెందిన ఐదేళ్ళచిన్నారి లక్షితపై రాత్రివేళ దాడిచేసి తీవ్రంగా గొంతు కొరికి తలభాగాన్ని తిని దారుణంగా చంపేసిన ఘటన జరిగింది. ఈ విషాద సంఘటనలతో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. కాలినడకన తిరుమలకు వచ్చే భక్తుల్లో భయాందోళన తొలగించేందుకు 320కిపైగా ట్రాఫ్ సిసికెమెరాలు అటవీప్రాంతంలో, చిరుతలను, ఎలుగుబంటిని బంధించడానికి 32వరకు బోన్లు ఏర్పాటుచేసి 24గంటలూ ఆపరేషన్ చిరుత కొనసాగిస్తున్నారు. అంతేగాక మధ్యాహ్నం 2గంటల తరువాత కాలినడక మార్గంలో 12ఏళ్ళలోపు పిల్లలను, వారి తల్లిదండ్రులను అనుమతించడంలేదు. ఘాట్‌రోడ్లలో ఏకంగా సాయంత్రం 6గంటల తరువాత ఉదయం 6గంటల వరకు ద్విచక్రవాహనాలను నిషేధించారు. తిరుమల కాలినడక మార్గాలు, ఘాట్‌రోడ్లలో పరిస్థితిని ఎప్పటికప్పుడు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అటవీశాఖ సిసిఎఫ్ నాగేశ్వరరావు, టిటిడి అటవీశాఖ డిఎఫ్ఓ శ్రీనివాసులు, అటవీశాఖ డిఎఫ్ఒ సతీష్‌రెడ్డి సమీక్షిస్తూ భక్తుల భద్రతకు చర్యలు తీసుకున్నారు. గాలిగోపురం వద్ద నుంచి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు కాలినడకన వందమంది భక్తులను గుంపుగా అనుమతినిస్తూ వారికి ముందూ వెనుకా భద్రత సిబ్బందిని పూర్తిస్థాయిలో రక్షణగా పంపుతున్నారు.శేషాచలంలో కాలినడక మార్గాల్లో ఆపరేషన్ చిరుత కొనసాగుతోందని, ఎలుగుబంటిని కూడా పట్టుకుని బంధిస్తామని ఇప్పటికే టిటిడి ఇఒ ధర్మారెడ్డి ప్రకటించిన విషయంవిదితమే. తాజాగా ఐదు వరకు చిరుతలు సంచరిస్తున్నట్లు ట్రాఫ్ కెమెరాల్లో గుర్తించడంతో మరింత అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.






శుక్రవారం గిరిజన వర్సిటీ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు

# ఇక కొత్త కాంతి

≫ తుందని జగన్ అన్నారు. డిబిటి ద్వారా లక్షలాది మంది గిరిజనులకు లబ్ధి చేకూరుస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో మూడు మెడికల్ కాలేజీలు నిర్మాణంలో ఉన్నాయన్నారు. గిరిజనుల కోసం రెండు జిల్లాల ఏర్పాటు చేసిన ఘనత కూడా వైసీపీ ప్రభుత్వానిదే దక్కుతుందన్నారు. నాడు నేడు కార్యక్రమంతో పాఠశాలల రూపురేఖలు మారిపోతున్నాయని, విద్యార్థుల అడుగులు ప్రభుత్వ స్కూళ్ల వైపు పడుతున్నాయని ఆయనన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మూడవ తరగతి నుంచి సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్ అమలు చేస్తున్నామని, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌తో ఉన్నత విద్య అందిస్తున్నామన్నారు. వివక్ష, అవినీతి లేని పాలన అందిస్తున్న ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీ మంజూరు చేసిన ప్రధాని మోదీకి జగన్ కృతజ్ఞతలు తెలిపారు. **జగన్ చొరవతోనే యూనివర్సిటీ : కేంద్రమంత్రి:** ఏపీలో గిరిజన విశ్వ విద్యాలయం సీఎం జగన్ చొరవ తోటే ఏర్పాటయ్యిందని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు వలన గిరిజన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ యూనివర్సిటీ ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోని గిరిజన విద్యార్థులకు కూడా ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ యూనివర్సిటీలో అంతర్జాతీయ కోర్సులు ప్రవేశ పెడతామన్నారు. ఏపీ ప్రభుత్వం ఇంగ్లీష్‌కి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని, ఏపీ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని ధర్మేంద్ర పేర్కొన్నారు. చంద్రయాన్-3 విజయంలో కీలక భూమి పోషించిన ఏపికి రావడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర, మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు బొత్స అప్పల నర్సయ్య, పాముల పుష్పశ్రీవాణి శంబంగి, అలజంగి జోగారావు, బడుకొండ అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ నాగమణి, యూనివర్సిటీ వీసీ కట్టిమణి తదితరులు పాల్గొన్నారు.

# ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి సుప్రీం నోటీసు



**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ,ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీం కోర్టు ఓబుళాపురం మైనింగ్ కేసులో శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఓబుళాపురం మైనింగ్ కేసులో శ్రీలక్ష్మిపై పలు అభియోగాలను సీబీఐ మోపింది.ఆమె 2007లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయంలో పరిశ్రమల శాఖ కార్యదర్శిగా ఉన్నారు.అధికార దుర్వినియోగానికి పాల్పడి శ్రీలక్ష్మి అనంతపురం జిల్లా ఓబుళాపురంలో మైనింగ్ కంపెనీకి అక్రమంగా గనులు కేటాయించారంటూ సీబీఐ కేసులు నమోదు చేసింది.సీబీఐ కోర్టులో శ్రీలక్ష్మికి వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. సీబీఐ కోర్టు తీర్పు ను సవాల్ చేస్తూ ఆమె తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.శ్రీలక్ష్మిపై అభియోగాలను కొట్టి వేస్తూ గత ఏడాది నవంబరు8న హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సీబీఐ తాజాగా సుప్రీం కోర్టు లో పిటిషన్‌దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై నేడు విచారణ జరిపిన సుప్రీం కోర్టు ధర్మాసనం జస్టిస్ ఎస్ బోపన్న, జస్టిస్ ఎంఎం సుందరేశ్‌లతో కూడిన ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. వీటిపై శ్రీలక్ష్మి న్యాయపరంగా సలహాలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఓబుళాపురం మైనింగ్ కేసులకు సంబంధించి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో శ్రీలక్ష్మి కూడా సీబీఐపై మరో పిటిషన్ దాఖలు చేసే అవకాశాలున్నాయి. ఓబుళాపురం మైనింగ్ కేసు విచారణలో ఉన్న సందర్భంలోనే ఆమె తెలంగాణలో ప్రభుత్వంలో సర్వీసులు అందించారు. అనంతరం ఆమె ఏపీ ప్రభుత్వ పరిధిలోకి తన సేవలను బదలాయించుకున్నారు.

# వాన్‌పిక్ కేసులో ప్రభుత్వానికి సుప్రీం నోటీసు

**విజయవాడ,ఆగస్టు23,ప్రభాతవార్తప్రతినిధి:** వాన్‌పిక్ కేసులో ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది.వాన్‌పిక్ భూములకు సంబంధించి దాఖలైన పిటిషన్‌పై సుప్రీం కోర్టు నేడు విచారణ నిర్వహించింది. గతంలో వాన్‌పిక్ ప్రాజెక్ట్స్‌కు అనుకూల రీతిలో ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, పంకజ్ మిట్టల్‌లతో కూడిన ధరాసనం ముందు ఈ కేసు నేడు విచారణకు వచ్చింది.వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం,ప్రతివాదులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది.తదుపరి విచారణ, ఉత్తర్వులు ఇచ్చే వరకు 'స్టేటస్‌కో' అమలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.వాన్‌పిక్ ఆస్తుల అలాట్‌మెంట్ చెల్లదంటూ ఏపీ హైకోర్టు గతంలో తీర్పు ఇచ్చింది. ఇందుకు సంబంధించి ఈడీ అటాచ్ చేసిన 11,804.78 ఎకరాలను విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది.గత ఏడాది సెప్టెంబరులో 1,416 ఎకరాల విడుదలకు ఆదేశాలు జారీ అయ్యాయి. అయితే 2014,2017లో వాన్‌పిక్ చెందిన 13,221 ఎకరాలను ఈడీ అటాచ్ చేసింది.ఈడీ చర్యను పీఎంఎల్‌ఏ అప్పీలేట్ ట్రిబ్యునల్ సమర్థించింది.వాడరేవు,నిజాంపట్టణం పోర్ట్ అండ్ ఇండస్ట్రియల్ కారిడార్(వాన్‌పిక్) ప్రాజెక్ట్స్ పేరుతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌దేశాల్లో ఒకటైన రస్‌అల్‌ఖైమాతో ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలనుకున్నాయి.



గ్లోబల్ అవార్డును సాధించిన స్టార్టప్ కంపెనీ ఏపీ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రతినిధులను అభినందిస్తున్న సిఎం జగన్

# ఆక్వారంగంలో ఏపి దేశంలోనే ముందంజ: సిఎం జగన్

## జీ20 డిజిటల్ ఇన్నోవేషన్ అలయెన్స్ సమ్మిట్-2023లో

## గ్లోబల్ అవార్డు విజేతగా నిలిచిన ఏపి స్టార్టప్ కంపెనీ

**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆక్వా రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు జాతీయ స్థాయిలో మంచిఫలితాలు ఇస్తున్నాయని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.ఆక్వా రంగంలో రాష్ట్రం జాతీయ స్థాయిలో ముందంజ నిలుస్తోందన్నారు.10ఫిషింగ్ హార్బర్లు అందుబాటులో వస్తున్నాయన్నారు.ఆక్వారంగంలో జాతీయ స్థాయిలో అవార్డులు సాధించడం అభినందనీయమన్నారు.సీఎం వ్యక్తిగత మజిలీ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ ఛైర్మన్ వడ్డి రఘురామ్, ఏపీకి చెందిన స్టార్టప్ కంపెనీ ఆక్వా ఎక్స్చేంజ్ కో ఫౌండర్ బండి కిరణ్‌కుమార్, సీఈఓ పవన్ కృష్ణలు కలుసుకున్నారు.ఇటీవల బెంగుళూరులో జరిగిన జీ20 డిజిటల్ ఇన్నోవేషన్ అలయెన్స్ సమ్మిట్-2023లో విజేతగా నిలిచి గ్లోబల్ అవార్డును సాధించారు. వారు ఈ అవార్డును ఆక్వా ఎక్స్చేంజ్ కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.అవార్డు అందుకున్న కంపెనీ ప్రతినిధులను సీఎం జగన్ అభినందించారు, చిన్న సన్నకారు ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను,సవాళ్లను పరిష్కరించే విధంగా ఆలోచనలు చేయాలని సీఎం జగన్ సూచించారు.సుదీర్ఘ సముద్ర తీర ప్రాంతం 974 కిలో మీటర్లు మేరకు విస్తరించి ఉన్న 555 మత్స్యకార గ్రామాలకు చెందిన 6.3లక్షల మంది మత్స్యకార కుటుంబాలకు స్థానికంగానే ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం రూ.3,520 కోట్లతో తొమ్మిది ఫిషింగ్ హార్బర్లను నిర్మిస్తుందని సీఎం వైఎస్ జగన్ వివరించారు.ఇందులో తొలిదశలో రూ.1,522.8 కోట్లతో నిర్మిస్తున్న జువ్వలదిన్నె, నిజాంపట్టణం, మచిలీపట్టణం,ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ల పనులు శరవేగంగా సాగుతున్నాయ న్నారు.ఈ నాలుగు హార్బర్లును వచ్చే డిసెంబరు నాటికి అందుబాటు లోకి తీసుకుని రావాలని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంగా నిర్దేశించుకున్నారు.రెండో దశలో రూ.1,997.77 కోట్లతో నిర్మిస్తున్న బుడగట్లపాలెం, పూడిమడక, కొత్తపట్నం, బియ్యపుతిప్ప, వోడరేవు ఫిషింగ్ హార్బర్ల పనులు మొదలైనట్లు తెలిపారు.శ్రీకాకుళం జిల్లా వజ్రపు కొత్తూరు మండలం మంచినీళ్ళ పేట వద్ద ఈ హార్బర్‌ను ఏపీ మారిటైమ్ బోర్డు ద్వారా నిర్మించడానికి ముందు అక్కడి స్థానిక మత్స్యకారుల ఆకాంక్ష మేరకు హార్బర్‌కు తమకు వినతిని అందించారన్నారు. వారి అభ్యర్థన సందర్భంగా ఇచ్చిన హామీని అనుసరించి ఏపీ మారిటైమ్ బోర్డు ద్వారా హార్బర్లను నిర్మించనుందని చర్యలు తీసుకున్నామన్నారు.పీఎం మత్స్య సంపద యోజన పథకం కింద మంచినీళ్ళ పేట వద్ద హార్బర్ నిర్మాణానికి ఏపీ మారిటైమ్ బోర్డు ద్వారా కేంద్రానికి ప్రతిపాదనలను పంపడం జరిగిందన్నారు. మొత్తంగా రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న 10 ఫిషింగ్ హార్బర్ల ద్వారా ప్రత్యక్షంగా.పరోక్షంగా లక్షమందికి ఉపాధి లభిస్తుందన్నారు.వీటికి అదనంగా శ్రీ రామ్ నెల్లూరు జిల్లా నెల్లూరు వద్ద అదానీ గ్రూపు సుమారు రూ.25.85 కోట్లతో ఫిషింగ్ జెట్టీని నిర్మిస్తోంది.చిన్నపడవలు, ఇంజన్ బోట్లు నిలుపుకోవడానికి.వేటలు ఆరబెట్టుకునేందుకు రూ.10కోట్లు వ్యయంతో హార్బర్ వద్ద ఫిష్ ల్యాండర్లు నిర్మాణం చేసేందుకు అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు.ఫిషింగ్ హార్బర్ల వద్ద పెద్ద బోట్లు నిలుపుకునేందుకు బెర్తులు,జెట్టీలు నిర్మాణం చేస్తున్నామన్నారు.వేటల స్టోరేజీకి అవకాశం కల్పిస్తున్నామన్నారు.ఇందుకు నిర్మాణ ఖర్చు రూ.150కోట్లు వరకు ఉంటుందన్నారు. గ్లోబల్ అవార్డును సాధించిన ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ ఛైర్మన్ వడ్డి రఘురామ్, ఏపీకి చెందిన స్టార్టప్ కంపెనీ ఆక్వా ఎక్స్చేంజ్ కో ఫౌండర్ బండి కిరణ్‌కుమార్, సీఈవో పవన్ కృష్ణలను ఉచితరీతిన సన్మానించారు. వారు సీఎం జగన్‌ను సత్కరించి,ఆక్వా రంగానికి ఆయన అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

# వీఆర్‌ఏల భారీ ఆందోళన

≫ ఉపక్రమించారు.ఇది గమనించిన పోలీసులు వారిని అడ్డగించి అదుపులోకి తీసుకున్నారు.సమీప పోలీసు స్టేషన్లకు,ఫంక్షన్ హాళ్లకు తరలించారు.ప్రభుత్వం తమకు ప్రస్తుతం రూ.1050లు చెల్లిస్తుందని, ఈ వేతనం తమ కనీస అవసరాలకు సరిపోవడం లేదని వీఆర్‌ఏలు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేసారు.నామినీ వీఆర్‌ఏలుగా పనిచేస్తున్న వారిని రెగ్యూలర్ చేయాలని వీఆర్‌ఏ సంఘం నేతలు ప్రభుత్వాన్ని కోరారు.ఆందోళన చేస్తూన్న వీఆర్‌ఏలను పోలీసులు అదుపులోకి తీసుకుంటున్న సందర్భంలో తొపులాట జరిగింది.దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకుంది.పోలీసులు అదుపులోకి తీసుకున్న వీఆర్‌ఏ నాయకులను వ్యక్తిగత పూచీకత్తుపై సాయంత్రానికి విడుదల చేసారు.

# భారత్, గ్రీస్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం రెట్టింపు లక్ష్యం: ప్రధాని మోడీ

**ఏథెన్స్,ఆగస్టు 25:** యూరోపియన్‌దేశంలో కీలకమైన గ్రీస్ దేశంలో సుమారు 40 ఏళ్ల తర్వాత భారత్‌నుంచి తొలిసారిగా ప్రధానిమోడీ పర్యటించారు. రెండుదేశాలమధ్య సహజసిద్ధమైన మైత్రీ బంధం ఉందని, పెట్టుబడులు, వాణిజ్యరంగ పరంగా పరస్పర సహకారం వృద్ధిచెందుతున్న దన్నారు. శుక్రవారం గ్రీస్‌రాజధానిలోప్రత్యేక విమానంలో దిగిన ప్రధానిమోడీకి ఘనస్వాగతం లభించింది. వ్యూహాత్మక భాగస్వామ్యంతో రెండుదేశాలు మరింత ముందుకువెళతాయని అన్నారు. ప్రధానితోపాటు గ్రీక్ ప్రధాని కిరియాకోస్ మిట్సోటాకిస్‌లు ఇరువురు సంయుక్తప్రకటన చేసారు. రక్షణరంగం, భద్రత, ఆదునిక సాంకేతికత విభాగాల్లో రెండుదేశాలు పరస్పరం సహకరించుకుంటాయని ప్రకటించారు. గ్రీస్‌పర్యటనలో ఆదేశ అధ్యక్షుడు చేతులమీదుగా ప్రధానికి గ్రాండ్‌క్రాస్‌ఆఫ్‌ది ఆర్డర్ ఆఫ్ ఆనర్ అత్యున్నత పురస్కారాన్ని ప్రదానంచేసారు. ఆదేశ అధ్యక్షుడు కాతెరినా ఎన్ సాకెల్లారకోపోలోవ్ చేతులమీదుగా ప్రధాని ఈ అవార్డు అందుకున్నారు. రెండుదేశాల మధ్య ద్వైపాక్షిక బంధం దినదినప్రవర్ధమానంగా వృద్ధి చెందుతోందనిఇరువురుప్రధానులు అంగీకరించారు. 2030నాటికి రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక వాణిజ్యం రెట్టింపుచేసే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. ఉగ్రవాదం, సైబర్ సెక్యూరిటీలపై రెండుదేశాలు పరస్పరం సహకరించుకుంటాయని ఎన్‌ఎస్‌ఏ స్థాయి చర్చలు వేదిక ఉంటుందని తెలిపారు. ప్రపంచంలోని అత్యంత



ప్రాచీన నాగరికత ఉన్న దేశాల్లో భారత్, గ్రీస్ దేశాలు మాత్రమే ఉన్నాయని అన్నారు. గ్రీక్ ప్రధాని కైరియాకోస్‌తోకలిసి ప్రధానిమోడీ జాయింట్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. రెండుదేశాలమధ్య వలసలు,రవాణాభాగసామ్య ఒప్పందం సత్వరమే జరుగుతుందని, అంతేకాకుండా వలసల్లో అత్యంత నైపుణ్యం ఉన్నవారిని రెండుదేశాలు రాబట్టుకుంటాయని చెప్పారు. భద్రతపరంగా జాతీయ భద్రతాసలహాదారుల స్థాయిలో ఒక చర్చల సమావేశం ఉంటుందని కూడా ప్రధాని వివరించారు. ప్రత్యేకించి రక్షణ, పారిశ్రామికరంగ సహకారం పెంచుకోవాలని, మిలిటరీ టైఅప్ పెరగాల్సి ఉందని అన్నారు. ఉక్రెయిన్ సంక్షోభంపై మోడీ మాట్లాడుతూ ఇండియా, గ్రీస్ దేశాలు దౌత్యపరమైన చర్చలద్వారానే పరిష్కరించుకోవాలని ముందునుంచీ చెపుతున్నాయన్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:25/08/23

DAY - SINGAM SERIES Dr No:201
1st Prize Rs.100000/- 297668
2nd Prize Rs.7000/- 39357
3rd Prize Rs.3500/-
07044 07591 16198 17703 20889
40323 47086 55540 57227 71245
4th Prize Rs.200/-
1526 2447 3806 5001 5516 5885 6551
6803 7171 7384
5th Prize Rs.100/-
0524 1531 1718 1964 3700 5361 6914
7068 8489 9763
6th Prize Rs.50/-
0215 1861 3499 4774 5936 7637 9404
0417 1871 3643 4788 5997 7789 9475
0651 1924 3661 4894 6049 7873 9545
0876 2012 3701 4898 6312 8118 9630
1011 2116 3780 5084 6329 8238 9652
1024 2152 3971 5221 6415 8447 9658
1031 2167 3996 5374 6716 8523 9717
1108 2350 4181 5402 6763 8570 9779
1173 2481 4236 5466 6859 8588 9829
1329 2789 4240 5545 7076 8772 9988
1546 2929 4401 5654 7152 8896
1560 2931 4426 5722 7249 8986
1629 3276 4461 5842 7409 9225
1686 3303 4507 5856 7516 9246
1696 3491 4639 5903 7532 9281

DAY - KUIL SERIES Dr No:201
1st Prize Rs.100000/- 889447
2nd Prize Rs.7000/- 32881
3rd Prize Rs.3500/-
17392 28577 32955 38527 40283
49773 53154 60954 80608 94041
4th Prize Rs.200/-
0564 1776 2298 3670 3773 5021 7080
7242 7664 8776
5th Prize Rs.100/-
1786 3272 4198 4765 6564 7928 8618
8684 9760 9783
6th Prize Rs.50/-
0149 1239 2925 4108 5557 7353 9167
0188 1367 3010 4117 5612 7530 9289
0235 1469 3047 4164 5665 7551 9295
0249 1539 3183 4301 5690 7635 9428
0268 1757 3195 4545 6062 7743 9578
0386 1817 3262 4584 6068 7787 9631
0442 1937 3393 4755 6087 7987 9715
0491 2031 3559 4849 6128 8030 9751
0542 2435 3622 4908 6206 8039 9946
0717 2461 3653 4915 6362 8069 9966
1102 2553 3678 4963 6372 8201
1156 2594 3732 5048 6576 8439
1182 2652 3852 5054 6838 8616
1201 2751 3861 5057 6997 8625
1223 2909 4063 5374 7007 8770

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:25/08/23

DAY - ROSA SERIES Dr No:201
1st Prize Rs.100000/- 932556
2nd Prize Rs.7000/- 38932
3rd Prize Rs.3500/-
06445 11732 18656 20791 26683
39390 73587 75876 89987 90000
4th Prize Rs.200/-
0157 1963 2678 2714 2748 3304 5282
6579 9581 9765
5th Prize Rs.100/-
1389 3560 4363 6465 6727 7185 7570
9197 9902 9915
6th Prize Rs.50/-
0013 1049 2571 4837 5937 7003 8293
0046 1094 2740 4844 5990 7105 8296
0047 1172 2917 4888 6046 7125 8340
0092 1385 3552 4959 6115 7609 8383
0207 1438 3657 5026 6147 7679 8594
0285 1618 3775 5044 6169 7773 8759
0287 1630 3845 5075 6312 7840 8940
0341 1896 3861 5243 6388 7841 9614
0381 1946 3892 5324 6574 7851 9691
0421 2167 3913 5399 6620 7858 9784
0511 2449 4059 5521 6677 7966
0558 2494 4147 5546 6694 7989
0732 2510 4161 5563 6822 8040
0863 2521 4477 5685 6838 8147
0916 2567 4493 5694 6989 8148

DAY - DEAR SERIES Dr No:201
1st Prize Rs.100000/- 349831
2nd Prize Rs.7000/- 05259
3rd Prize Rs.3500/-
17545 22963 39243 39322 40286
44213 55151 72439 83433 90503
4th Prize Rs.200/-
0591 1514 2550 3313 6370 6391 7771
7785 7925 9827
5th Prize Rs.100/-
0253 0354 2492 2926 4601 5485 5973
6452 9317 9563
6th Prize Rs.50/-
0102 1808 3070 4956 6415 7329 8839
0199 1974 3300 5003 6488 7792 9065
0222 2002 3445 5135 6519 7854 9178
0241 2097 3450 5220 6561 7935 9278
0302 2121 3566 5293 6582 7937 9427
0476 2177 3808 5423 6625 8047 9461
0493 2320 3873 5438 6707 8094 9544
0663 2407 3904 5530 6809 8169 9723
0790 2453 3922 5577 6831 8253 9790
0862 2496 4048 5583 6835 8392 9854
1125 2685 4197 5748 6887 8501
1440 2756 4432 5898 7081 8693
1483 2779 4545 5965 7102 8740
1666 2899 4613 6197 7123 8808
1736 2951 4898 6238 7161 8813

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:25/08/23

DAY - THANGAM SERIES Dr No:201
1st Prize Rs.100000/- 574623
2nd Prize Rs.7000/- 58001
3rd Prize Rs.3500/-
07730 12256 28283 34300 39258
52128 80874 87826 96189 96223
4th Prize Rs.200/-
1242 2512 3285 5334 5852 6896 7126
8411 8730 9519
5th Prize Rs.100/-
0019 2261 2957 3826 5410 5544 5588
6773 8064 9702
6th Prize Rs.50/-
0134 2125 3216 4845 6280 7503 8702
0143 2138 3458 4879 6319 7545 8862
0265 2140 3474 5002 6355 7573 8907
0325 2240 3632 5309 6677 7769 8945
0757 2465 3695 5351 6745 7775 8948
0800 2483 3746 5435 7088 7918 9163
0999 2491 3825 5597 7275 7949 9185
1066 2592 3893 5686 7299 7984 9398
1346 2706 4363 5821 7341 8182 9735
1399 2870 4377 5866 7388 8230 9801
1409 2872 4386 5877 7437 8274
1660 2912 4528 5956 7458 8368
1757 3052 4531 6104 7483 8660
1844 3098 4551 6143 7486 8670
2077 3100 4641 6208 7497 8698

DAY - VAIRAM SERIES Dr No:60
1st Prize Rs.50000/- 417569
2nd Prize Rs.7000/- 55279
3rd Prize Rs.3500/-
06192 07420 18071 28605 50382
73056 81744 81771 85723 86079
4th Prize Rs.200/-
1519 3451 3459 3724 4334 6742 7419
7830 8253 8537
5th Prize Rs.100/-
0457 1720 2622 2759 3552 4853 6037
6227 8951 9614
6th Prize Rs.50/-
0100 1463 2762 4467 5502 7191 8952
0338 1496 2796 4735 5587 7197 9122
0441 1520 2837 4974 5759 7214 9123
0461 1878 2853 4993 5885 7219 9267
0533 1911 3054 5030 5985 7411 9362
0564 1947 3083 5078 6002 7568 9412
0632 1987 3205 5133 6061 7813 9633
0693 2063 3361 5150 6167 7932 9883
0789 2113 3383 5155 6277 8108 9921
0864 2201 3567 5226 6456 8201 9979
1364 2268 3693 5230 6699 8443
1374 2482 3814 5326 6723 8589
1385 2509 3856 5444 6917 8645
1401 2670 4064 5457 6932 8674
1462 2671 4135 5496 7099 8870

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:25/08/23

DAY - NALLANERAM SERIES Dr No:201
1st Prize Rs.50000/- 875323
2nd Prize Rs.7000/- 70428
3rd Prize Rs.3500/-
02693 31493 43557 44266 55959
63771 76684 93693 93949 99869
4th Prize Rs.200/-
0260 0331 0415 2213 2478 3411 3492
4023 8452 8616
5th Prize Rs.100/-
2218 2542 2686 3197 4244 5402 6434
7213 8989 9893
6th Prize Rs.50/-
0030 2277 3335 4709 6247 7926 9142
0183 2370 3453 4865 6361 8078 9159
0416 2432 3510 4991 6455 8094 9185
0501 2440 3514 5013 6602 8236 9347
0627 2515 3559 5038 6808 8242 9509
0639 2538 3612 5040 6964 8358 9533
1237 2745 3626 5132 7088 8370 9594
1324 2835 3675 5320 7097 8410 9706
1355 2947 3727 5469 7199 8620 9899
1418 2971 3766 5505 7224 8644 9971
1778 2977 3778 5553 7230 8705
1868 2981 4084 5904 7465 8776
1954 3002 4186 5977 7726 8802
2197 3148 4275 6087 7764 8820
2271 3186 4511 6138 7771 9041

DAY - MANI SERIES Dr No:60
1st Prize Rs.50000/- 241770
2nd Prize Rs.7000/- 58247
3rd Prize Rs.3500/-
05051 12156 13319 17826 45024
47560 48590 59770 85984 96469
4th Prize Rs.200/-
2443 4035 4183 5866 7124 7283 7432
8255 8727 9152
5th Prize Rs.100/-
0421 1219 2120 2608 3104 4169 5242
5981 9061 9700
6th Prize Rs.50/-
0159 1939 2929 3919 5274 7359 9084
0176 2107 2953 4001 5287 7445 9170
0436 2124 2959 4050 5447 7626 9194
0581 2131 3025 4184 5567 7675 9511
0802 2159 3136 4244 5818 7820 9534
0834 2238 3143 4286 6001 7991 9627
0835 2319 3199 4477 6040 8203 9653
1239 2422 3247 4495 6153 8227 9860
1282 2670 3389 4556 6442 8296 9942
1369 2705 3403 4653 6691 8317 9977
1524 2754 3579 4738 6829 8461
1707 2788 3693 4940 6859 8575
1848 2816 3780 4979 6907 8645
1914 2908 3875 5035 7045 8882
1938 2919 3904 5067 7308 8895

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:25/08/23

DAY - KUMARAN SERIES Dr No:201
1st Prize Rs.50000/- 427915
2nd Prize Rs.7000/- 64335
3rd Prize Rs.3500/-
03471 04063 08230 39998 47746
69779 77495 79758 88947 91097
4th Prize Rs.200/-
3406 4222 5072 5801 7721 8018 8237
8576 8849 9145
5th Prize Rs.100/-
0476 0501 1542 3001 3684 4683 5461
5788 8050 8311
6th Prize Rs.50/-
0104 1398 2277 3991 4797 6935 8847
0125 1464 2386 4079 5112 6950 8873
0356 1710 2458 4165 5164 7095 9059
0377 1728 2506 4190 5665 7109 9107
0386 1734 2595 4214 5731 7125 9123
0505 1735 2704 4253 5737 7310 9401
0546 1944 2857 4336 5793 7337 9748
0586 1977 3282 4386 5909 7468 9832
0614 2005 3301 4449 6151 8003 9931
0691 2055 3318 4458 6245 8179 9991
0999 2073 3333 4501 6378 8220
1012 2166 3646 4506 6468 8286
1202 2193 3901 4557 6485 8306
1232 2203 3918 4722 6669 8330
1315 2205 3958 4793 6833 8620

DAY - VISHNU SERIES Dr No:201
1st Prize Rs.50000/- 645969
2nd Prize Rs.7000/- 35277
3rd Prize Rs.3500/-
06195 15583 17744 29429 32005
59282 67016 80794 81094 93310
4th Prize Rs.200/-
0445 1831 2194 3877 7029 7655 7790
8403 8638 9389
5th Prize Rs.100/-
1860 2198 2298 4019 5395 5781 6209
6645 7551 9161
6th Prize Rs.50/-
0065 1932 3139 4762 6173 7299 8765
0101 2280 3201 4794 6191 7740 8838
0353 2487 3267 4966 6258 7806 9098
0423 2528 3351 5119 6281 7845 9261
0472 2533 3418 5253 6292 8109 9264
0792 2575 3701 5274 6337 8174 9404
0895 2629 4009 5529 6505 8329 9463
0992 2641 4120 5657 6534 8365 9583
1067 2661 4132 5658 6614 8411 9637
1196 2696 4393 5680 6618 8472 9690
1407 2701 4468 5868 6646 8496
1457 2872 4560 6008 6957 8571
1603 2927 4611 6012 6987 8588
1669 3008 4693 6147 7252 8624
1755 3122 4761 6151 7259 8726

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:25/08/23

SWARNALAXMI SERIES Dr No:201
1st Prize Rs.50000/- 386733
2nd Prize Rs.7000/- 18865
3rd Prize Rs.3500/-
18499 29360 31302 31628 42534
53844 64509 75306 86491 97237
4th Prize Rs.200/-
0809 1561 2027 2568 4692 5352 6197
6399 7475 8006
5th Prize Rs.100/-
0428 0903 1225 1977 2034 3007 4367
4827 7771 8251
6th Prize Rs.50/-
0190 2355 3734 4765 5990 7892 9231
0310 2455 3832 4800 6123 7999 9406
0887 2684 3856 4891 6204 8064 9438
0905 2685 3913 4937 6352 8067 9464
0921 2758 3978 5229 6572 8173 9479
1056 2859 4071 5263 6795 8225 9745
1084 2899 4185 5384 6814 8382 9772
1101 3051 4188 5402 6830 8577 9889
1419 3152 4219 5695 6836 8659 9912
1433 3325 4335 5708 7096 8679 9975
1791 3422 4361 5756 7119 8743
1877 3547 4371 5788 7393 8884
1885 3584 4564 5816 7451 8995
1915 3669 4646 5821 7710 9003
2307 3686 4678 5966 7847 9172

DAY - LION SERIES Dr No:60
1st Prize Rs.50000/- 417244
2nd Prize Rs.7000/- 52310
3rd Prize Rs.3500/-
17637 28715 39775 41512 52966
63332 63952 74601 85599 96271
4th Prize Rs.200/-
2442 2554 2780 3210 3235 4681 7104
7134 8123 9075
5th Prize Rs.100/-
0056 0210 0956 5194 5398 5602 6290
6583 8109 9100
6th Prize Rs.50/-
0011 1676 3031 5212 6461 7746 9155
0035 1755 3106 5232 6545 7771 9353
0109 1841 3120 5410 6743 7924 9357
0174 1938 3353 5615 6795 7982 9413
0261 2110 3416 5698 6820 8088 9716
0268 2197 3597 5756 6884 8090 9796
0673 2326 3843 5844 7055 8111 9832
0717 2376 4242 5946 7094 8235 9864
0728 2382 4392 6066 7158 8388 9917
1043 2525 4418 6082 7215 8468 9983
1066 2691 4486 6094 7324 8773
1159 2778 4534 6100 7467 8910
1353 2946 4573 6164 7474 9010
1442 2992 4693 6170 7484 9138
1618 3000 4890 6192 7720 9153

# 24మందితో టిటిడి పాలకమండలి

≫ చేసిన, వైసిపిలో కీలకంగా ఉంటున్న సిద్దవటంయానాదయ్యకు దేవుని సేవచేసుకునే భాగ్యం కలిగింది. మాజీ ఎమ్మెల్సీ,వ్యాపారవేత్త పాలకొల్లుకు చెందినమేకశేషుబాబుకూడా బోర్డులో సభ్యుడుగా నియమితులయ్యారు. ఇదివరకే ఈనెల 10వతేదీ టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్‌గా తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన విషయం విదితమే. తిరుపతిలో తుడ ఛైర్మన్ టిటిడి బోర్డులో ఎక్స్ అఫిషియో సభ్యుడుగా కొనసాగుతారు. అయితే తుడ ఛైర్మన్‌గా ఇప్పటికే చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నియమితులయ్యారు. ఆయన ప్రమాణస్వీకారం చేయాల్సి ఉంది. దీంతో టిటిడి పూర్తిస్థాయి ధర్మకర్తలమండలి 25మంది సభ్యులతో ఏర్పాటైంది.

సాధారణంగా ఎమ్మెల్యే, ఎంపి పదవులకంటే కూడా టిటిడి బోర్డులో సభ్యుడుగా ఉండటం దేశవిదేశాల్లో ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది. రాజ్యాంగబద్దమైన పదవుల్లో ఉన్న ప్రముఖులు కూడా టిటిడి బోర్డు సభ్యులకు పలుకుబడి ఉంటుంది. తాజాగా శుక్రవారం రాత్రి ప్రభుత్వం నియమించిన 24మంది సభ్యులు జాబితాలో ముగ్గురు ఎమ్మెల్యేలకు అవకాశం కల్పించారు. ఇంకా పలువురు వైసిపి నేతలు,ఎంపిలు బోర్డులో సభ్యులుగా కొనసాగేందుకు ప్రయత్నాలు చేసినా చివరకు నిరాశే మిగిలింది. నూతన జాబితాలో పారిశ్రామికవేత్తలకు సేవాభాగ్యం లభించింది.

తాజా టిటిడి బోర్డులో సభ్యులుగా ఎమ్మెల్యేలు పొన్నాడ వెంకటసతీష్‌కుమార్, ఉదయభాను సామినేని, ఎం.తిప్పేస్వామి, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ సిద్దవటం యానాదయ్య, చండే అశ్వర్థనాయక్, మాజీ ఎమ్మెల్సీ మేక శేషుబాబు, ఆర్.వెంకటసుబ్బారెడ్డి, యల్లారెడ్డిగారి సీతారామరెడ్డి, గడిరాజు వెంకటసుబ్బరాజు, పేనాక శరత్‌చంద్రారెడ్డి, రామ్‌రెడ్డి సాముల, బాలసుబ్రమణియన్‌పళనిస్వామి, ఎస్ఆర్ విశ్వనాధరెడ్డి, గడ్డం సీతారెడ్డి, కృష్ణమూర్తి వైద్యనాథన్, శిద్దావీరవెంకటసు ధీర్‌కుమార్, సుదర్శన్‌వేణు, నెరుసు నాగసత్యం, ఆర్‌వి దేశ్‌పాండే, అమోల్‌కాలే. డాక్టర్ ఎస్. శంకర్, మిలింద్‌కేశవ్‌నర్వేకర్, డాక్టర్ కేతన్‌దేశాయ్, బోరా సౌరబ్‌లు ఉన్నారు. వీరంతా దేవుని సేవకు సేవకులుగా బాధ్యతలు చేపట్టనున్నారు. స్వామిచెంత సేవకులుగా, హిందూ ధర్మప్రచారానికి కృషి చేయనున్నారు.

## వారం - వర్జ్యం

**26-8-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె మఖ
దశమి సా.06-40; మూల తె.03-31
వర్జ్యం రా.01-58 ల 03-31
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సమస్యలు పరిష్కారం. వృత్తి వ్యాపారులకు రుణాలు మంజూరు.

**వృషభం:** ఉద్యోగులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో విజయం లభిస్తుంది.

**మిథునం:** విద్యార్థులకు శుభ యోగం. ఉద్యోగులకు సమస్యలుంటాయి.

**కర్కాటకం:** ఆకస్మిక సంఘటనలు జరిగే ఆస్కారం. వృత్తిలో సామాన్య విజయం.

**సింహం:** పనులు నిర్విఘ్నంగా పూర్తి చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

**కన్య:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**తుల:** ఊహించని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**వృశ్చికం:** వ్యతిరేకతలున్నా పనులు పూర్తి చేస్తారు. సామాన్య ధన లాభం.

**ధనుస్సు:** ఉద్యోగులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో విజయం లభిస్తుంది.

**మకరం:** వ్యాపారులకు ఆశాజనకంగా ఉంటుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కుంభం:** కుటుంబ సమస్యలు తీరుతాయి. బంధుప్రీతి పెరుగుతుంది.

**మీనం:** గృహ సౌఖ్యం. మానసిక వత్తిడికి లోనవుతారు. వ్యాపారులకు యథాతథం.

**- పాలకుర్తి సంతోష్ శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# వైఎస్సార్ జీవన సాఫల్య పురస్కారాలకు దరఖాస్తులు

≫ కమిషనర్ తుమ్మా విజయకుమార్ రెడ్డి శుక్రవారం మీడియాకు సమాచారం అందించారు.ప్రజాసేవలో ప్రతిభ కనబర్చిన వ్యక్తులు,సంస్థలు చేసిన సేవలకు గుర్తింపుగా వైఎస్సాఆర్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్, వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డులతో రాష్ట్ర ప్రభుత్వం సత్కరిస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత పురస్కారాల తరహాలోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైఎస్సార్ అవార్డులను అందజేస్తోందన్నారు.దరఖాస్తు చేసుకునే వ్యక్తులు,సంస్థలు తమ విజయాలు,సేవలు గురించి ఒక పేజీకి మించకుండా సమాచారాన్ని అందించాలని,వారి ఫోన్ నెంబర్, ఈ- మెయిల్ ఐడీ వంటి వివరాలు పొందు పర్చాలని ఆయన స్పష్టం చేసారు.నామినేషన్స్ స్వీకరించడానికి చివరి తేది 31 ఆగస్టు 2023 అని ఆయన పేర్కొన్నారు.దరఖాస్తు చేసుకునే వ్యక్తులు, సంస్థలు తమ నామినేషన్లుఎన్ఇసీవై-పివోఎల్ఐసిఏఎల్ ఏట్ రేట్ ఆఫ్ ఏపి.జీవోవి.ఐఎన్ మెయిల్ ఐడీకి పంపవచ్చునన్నారు.అత్యుత్తమ ప్రతిభ కనభరిచిన వారి దరఖాస్తులను పంపించేలా శాఖాధిపతులు,కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.నామినేషన్లకు అర్హులు కళలు, సామాజిసేవ, పబ్లిక్ ఆఫైర్స్,సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ, మెడిసిన్,లిటరేచర్,ఎడ్యుకేషన్,సివిల్ సర్వీస్, స్పోర్ట్స్ తదితర రంగాల్లోను,ఇతర రంగాల్లో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించిన వ్యక్తులకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.సైన పేర్కొన్న రంగాల్లో గ్రామాల్లో, మురికివాడల్లో పనిచేస్తూ గుర్తింపు పొందని రాష్ట్రానికి చెందిన వ్యక్తులు,పొలిటికల్ ఎన్జీవోలు,స్వచ్ఛంధ సేవా సంస్థలు,చరిత్రలో పేరుగాంచిన సంస్థల,సంఘాలు అవార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చును.ప్రభుత్వం ఈ అవార్డుల కింద భారీ మొత్తంలో నగదు ప్రోత్సహం ఇచ్చింది.గత ఏడాది జీవన కాలసాఫల్యపురస్కార గ్రహీతలకు రూ.10లక్షలు,సాఫల్య పురస్కారాల కింద రూ.5లక్షలు అందించారు.రాష్ట్రం జాతీయ స్థాయి అవార్డులకు దీటుగా ఈ పురస్కారాలను అందజేస్తోంది.

# ఇసుకాసురుడు జగన్: నాలుగేళ్లలో రూ.40వేల కోట్ల దోపిడీ: చంద్రబాబు

**అమరావతి, ఆగస్టు 25, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ ఒక ఇసుకాసురుడు అని నాలుగేళ్లలో రూ.40వేలకోట్ల ఇసుక దోపిడీకి పాల్పడ్డారని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్రంలో ఇసుక దోపిడీ చేస్తున్నారని పేర్కొంటూ శుక్రవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో చంద్రబాబు మీడియాలో సమావేశంలో మాట్లాడారు. ఎన్జీటి, సుప్రీం కోర్టుల తీర్పుల ఉల్లంఘన, 40 కోట్ల టన్నుల ఇసుక అక్రమ తవ్వకాలు జరిగాయంటూ ఆధారాలున్నాయని వివరించారు..ఈమేరకు తాముప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామన్నారు. ఇసుక నిర్మాణ రంగానికి చాలా కీలకమని, 40లక్షల మంది నిర్మాణరంగ కార్మికులకు జీవనోపాధి కల్పిస్తుందన్నారు. అలాగే 125 ఇతర వృత్తుల జీవనోపాధికి కూడ ఇసుక చాలా కీలకం అన్నారు. భూగర్భ జలాల వృద్ధి, పర్యావరణ సమతుల్యత, నదీజలాల పరిరక్షణ, మంచినీటి వనరుల సంక్షణకు ఇసుక అవసరం అన్నారు. టిడిపి హయాంలో ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చామని తెలిపారు.. దానివల్ల లక్షలాది మందికి ఉపాధి కల్గిందన్నారు. ప్రతిపక్షంలో తానే ఇసుకను నేరుగా డోర్ డెలివరీ చేస్తానని హామీ ఇచ్చిన పెద్దమనిషి, విజయవంతంగా ఈ నాలుగేళ్లలో ఎక్కడా ఎవరికీ దొరక్కుండా ఇసుకను దోచేస్తున్నారని అన్నారు..ప్రమాణ స్వీకారం చేసిన రోజునే టిడిపి అమలు చేసిన ఉచిత ఇసుక విధానాన్ని రద్దుచేశారన్నారు.

# ప్రవాసాంధ్రుల సంక్షేమానికి

## ప్రభుత్వం పూర్తి చర్యలు



తనను కలిసిన గల్ఫ్ దేశాల కో ఆర్డినేటర్లతో సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రవాసాంధ్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని ఏపీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేసారు.ఏపీకి చెందిన వారు ఏ దేశంలో వున్నా వారిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెంచి ఉంచుతుందన్నారు. గల్ఫ్ దేశాలకు చెందిన పలువురు వైకాంగ్రెస్ పార్టీకి చెందిన సమన్వయ కర్తలు,ఏపీఎన్ఆర్టీఎస్ కోఆర్డి నేటర్లు ఏపీ సీఎం జగన్‌తో ఆయన కార్యా లయంలో బేటీ అయ్యారు.గల్ఫ్‌దేశాల్లో ఉన్న రాష్ట్ర వలస కార్మికులకు ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయం,వారికి అవసరతలపై సీఎం జగన్‌తో గల్ఫ్‌లోని ప్రవా సాంధ్ర ప్రతినిధులు చర్చించారు.పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళారు.హజ్ యాత్రికులకు ప్రభుత్వం సహకరం అందించిందని వారు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. హజ్ పవిత్ర జలంను వారు సీఎం జగన్‌కు అందించారు.గల్ఫ్‌లోని ఉద్యోగులు,కార్మికులకు ఎటువంటి సహాయం అందించాలన్న ప్రభుత్వం సిద్దంగా ఉంటుందని ఈ సందర్భంగా సీఎం జగన్ తెలిపారు.గల్ఫ్‌దేశాలల్లో నివసించే ఏపీ వాసుల కోసం ప్రత్యేకంగా సహాయక చర్యలు ఆయా సంక్షోభసమయాల్లో ప్రభుత్వం అందిం చిన విషయాన్ని సీఎం జగన్ గుర్తు చేసారు. ఆయా దేశాల్లో పార్టీ పరంగా అందుతున్న సేవా కార్యక్ర మాలను ప్రశంసనీయమన్నారు.రాష్ట్రంలో తమ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి అందిస్తున్న పథకా లను సీఎం జగన్ ప్రస్తావించారు.భవిష్యత్తులో అంత ర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మన దేశంలో విద్యా, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తా యన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజాద్ బాషా, ఏపీఎన్ఆర్టీఎన్ అధ్యక్షుడు వెంకట్ ఎస్ మేడపాటి, దుబా య్, ఖతర్, సౌదీఅరేబియా దేశాల వైకాంగ్రెస్‌పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# టిడిపి నేతలు అయన్నపాత్రుడు, బుద్ధా వెంకన్నలపై కేసు నమోదు

**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు,మాజీ ఎంఎల్‌సీ బుద్దా వెంకన్నలపై కృష్ణాజిల్లా ఆత్కూరు పోలీసులు కేసు నమోదు చేసారు.మాజీ మంత్రి,ఎంఎల్‌ఏ పేర్ని వెంకట్రామయ్య(నాని) ఫిర్యాదు మేరకు .పోలీసులు ఈ కేసును నమోదు చేసారు.తెలుగుదేశం పార్టీ నేత నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా నిర్వహించిన బహిరంగసభలో టీడీపీ నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసారంటూ నాని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సీఎం జగన్, మంత్రి రోజాపై వారు అనుచిత వ్యాఖ్యలు చేసారని వివరించారు.అత్యంత దిగజారినతనంతో అయ్యన్న, బుద్దా వెంకన్నలు వ్యాఖ్యానించారని నాని తన ఫిర్యాదులో వివరించారు. వారి వ్యాఖ్యలు సభ్య సమాజం ఏ మాత్రం అంగీకరించిన దిశలో ఉన్నాయన్నారు. ప్రజల నడుమ వైషమ్యాలను రెచ్చగొట్టే దిశలో వారి మాటలున్నాయని పేర్ని నాని ఆరోపించారు.ఈ వ్యాఖ్యలుపై కచ్చితంగా అయ్యన్న.బుద్దా వెంకన్నలపై కేసులు నమోదు చేయాలని నాని కోరారు.నాని ఫిర్యాదు మేరకు ఆత్కూరు పోలీసులు అయ్యన్నపాత్రుడు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్నపై వేర్వేరుగా వివిధ క్రిమినల్ సెక్షన్లులపై కేసులు నమోదు చేసారు.ఆత్కూరు పోలీసులు ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న అయ్యన్నపాత్రుడు,బుదా ్దవెంకన్నకు 41సీఆర్పీసీ కింద నోటీసులు జారీ చేసే అవకాశం ఉంది.లోకేష్ యువగళం సభలో సీఎం, మంత్రి రోజాపై వ్యాఖ్యలు తీవ్ర వివాదస్పదంగా మారాయి.

# మణిపూర్‌పై కేంద్రం స్పందించాలంటూ 11 రోజులుగా 'నేటి గాంధీ' దీక్ష



మణిపూర్ ఘటనపై దీక్ష కొనసాగింపుకు అనుమతిని కోరుతూ పోలీసుస్టేషన్‌కు పాదయాత్రగా వెళ్తున్న నేటి గాంధీ

**విజయవాడ,ఆగస్టు25,ప్రభాతవార్తప్రతినిధి:**మణిపూర్‌లో చోటు చేసుకున్న విద్రోహక చర్యలు, స్త్రీలపై అమానవీయదాడులకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ప్రధాని మోడీ,ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయాలంటూ ఆర్ఆర్‌గాంధీ నాగరాజన్ .(నేటిగాంధీ) 11 రోజులుగా విజయవాడ భవాని పురంలో నిరసన దీక్ష చేస్తున్నారు.ఆయన తన దీక్షను విరమించుకోవాలని పోలీసులు కోరడంతో శుక్రవారం తన ఆశ్రమం నుంచి పాదయాత్రగా పోలీసుస్టేషన్‌కు వెళ్ళి తాను గాంధేయ మార్గ ్గంలో తన ఆశ్రమంలో చేస్తున్న దీక్షను భగ్నం చేయడానికి ప్రయత్నం చేస్తే నగరం నడిబోడ్డులో ఆందోళన చేస్తానంటూ వివరించి చెప్పి తిరిగి వచ్చారు.నటరాజన్ గాంధీ విజయవాడలో గాంధీ దేశం సోషల్ వేల్ఫేర్ ట్రస్టు పేరిట సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తున్నారు.ఆయన మతసామరస్యం, వేర్పాటు వాదాన్ని వ్యతిరేకిస్తున్నారు.ఆయా సందర్భాల్లో ఆయన నిరహరదీక్షలు, పాదయాత్రలు చేస్తున్నారు.విజయవాడ నగరంలో వీధి బాలలు,ఆర్థికంగా స్తోమత లేని విద్యార్దులకు అండగా ఉంటున్నారు.

ఈ క్రమంలో ఆయన ప్రభుత్వానికి తెలియచేసి, మణిపూర్ ఘటనపై స్పందించాలంటూ ఆందోళన చేస్తున్నారు.అక్కడి పరిస్థితులను మతపరంగా ప్రభుత్వమే చిత్రీకరించడాన్ని ఆయన ఖండిస్తున్నారు.ఇది లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించ డమని ఆయన వ్యాఖ్యానిస్తున్నారు.

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

## పూజలతో పునీతం

## వెల్లి విరిసిన భక్తి భావం



బ్రహ్మగుడి ఆవరణలో వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలు, ఆలయ ఛైర్మన్, ఇఓ తదితరులు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 25 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రం దక్షిణ కైలాసం.భక్తి భావంతో పునీతం. శ్రావణ మాసం మహిళలకు ప్రత్యేకం. నెల నెలా ఓ ఉత్సవాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్వహించటం ఆన వాయితి. శ్రావణ మాసం వరలక్ష్మి వ్రతాన్నిగతంలో ప్రసన్నవరదరాజస్వామి ఆలయం కళ్యాణ మండపంలో నిర్వహించటం ఆనవాయితి. అయితే ఈ ఏడాది ఇక్కడ జీర్ణోద్ధారణ జరుగుతున్న దృష్ట్యా వేదికను మార్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని బ్రహ్మగుడి వద్ద వేదికను చక్కగా ఏర్పాట్లు చేసారు. ప్రత్యేక షెడ్డులు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు ,దీపావళి నోముల్ని ఆలయంలో నిర్వహించటం ప్రత్యేక ఏర్పాట్లు చేయటం ఆనవాయితిగా వస్తుంది. ఈ ఏడాది వరలక్ష్మి వ్రతాన్ని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వారి సహచరులు ఇఓ వికె సాగర్‌బాబు పర్యవేక్షణలో చక్కటి ఏర్పాట్లు చేపట్టారు. శ్రీకాళహస్తీశ్వరాయం శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రతపూజలు నిర్వహించారు.శ్రీకాళహస్తీశ్వరాలయం తమ అనుబంధ ఆలయమైన బ్రహ్మగుడి వద్ద సంప్రదాయబద్దంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహిళలు విశేష సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు.మహిళా భక్త జనులతో నిర్వహించటం వేలాది మంది మహిళలు నోములు నోచుకున్నారు. సుమారు 5వేల మంది నోములు నోచుకున్నారు. వర్షం వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసారు. కానీ సూర్యభగవానుడు తమ ప్రతాపం చూపాడు. పట్టణ నలుమూలల నుంచే కాకుండా చుట్టు పక్కల గ్రామాల నుంచి కూడా మహిళా భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు. గతం కన్నా ఈ ఏడాది మహిళ సంఖ్య బాగా పెరిగింది. శ్రావణ మాసం మహిళలు నియమనిష్టలతో నిర్వహించే వ్రతరీ వరలక్ష్మి వ్రతం' ఇందుకు ప్రతి ఏడాది శ్రీకాళహస్తీశ్వరాయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయటం ఆనవాయితి. ఇక్కడి కార్యక్రమాల్ని డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, అనుబంద ఆలయాల ఇన్‌చార్జి లోకేష్‌ఔడ్డిల పర్యవేణలో టెంపుల్ ఇన్సె పెక్టర్లు, చిన్న ఆలయాల ఇన్‌చార్జిలు నిర్వహించారు. అధికారుల పర్యవేక్షణలో జరిగే కార్యక్రమాలు కాబట్టి మహిళలకు సంబంధించి ఎలాంటి విమర్శలు ఆరోపణలు ఆరోపణలు లేకుండా ఏర్పాట్లును చేపట్టారు. మహిళల సెంటిమెంటుకు సంబంధించి వ్రతం కాబట్టి రెండు రోజులుగా ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వయంగా పర్యవేక్షించారు. చిన్న ఆలయాల ఇన్‌చార్జి లోకేష్‌రెడ్డి, సతీష్‌మాలిక్‌లు చక్కటి ఏర్పాట్లు చేపట్టారు. ఆలయానికి సమీపంలోని ఓంకార మఠం. నుంచి ఆలయం వరకు మామిడి తోరణాలు పూల తోరణాలు, అరటి చెట్లతో ముస్తాబు చేశారు. నిత్యకళ్యాణం పచ్చతోరణం అన్నట్లు అరటి చెట్లతో ముస్తాబు చేశారు. పట్టణంలోని ఇతర ఆలయాల్ని కూడా ముస్తాబు చేశారు. బ్రహ్మగుడి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక షెడ్డులో సినిమా సెట్టింగ్‌లా చక్కటి ఏర్పాట్లు చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై అమ్మవారి విగ్రహాన్ని అలంకరించారు. కలశ స్థాపన గావించారు. వేదపండితులు,అలయ పౌరోహితులు అర్ధగిరి వ్రతం మహత్యంను పఠిస్తుండగా ఆలయ ప్రధానార్చకులు,సంబంధం గురుకుల్,కరుణాకర్ గురుకుల్ దక్షిణామూర్తి, శాస్త్రోక్తంగా మహిళలు పూజలు నిర్వహించారు.మహిళలు నోములు నోచుకున్నారు. మహిమాన్వితమైన ఈ వ్రతాన్ని ఆచరించుటకు దేవస్థానం తరఫున ఏర్పాట్లతో పాటు పలువురు భక్తులు వాయనాల్ని అందించారు. పూజలను ఉదయం 7గంటల నుంచి ప్రారంభించారు.మొదటి విడత పూజల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఇఓ కె వి సాగర్‌బాబు,శాసనసభ్యుడు తనయ బియ్యపు పవిత్రారెడ్డి, ఆయన సతీమని బియ్యపు శ్రీవాణి, ధర్మకర్తల మండలి సభ్యులు కొండూరు సునీత,రమాప్రభ,లక్ష్మి, ఆలయాధి కారులు ఎసి మల్లికార్జున్ ప్రసాద్‌లు పాల్గొన్నారు. వ్రతాన్ని ఆచరించిన మహిళా భక్తులు శ్రీకాళ హస్తీశ్వరాలయంలోని దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని బంగారు చీర, వజ్రాల కిరిటం అలంకారంలో దర్శించుకున్నారు.

# ఎన్నికల రోజే రాజకీయం: మిగిలిన రోజుల్లో పుణ్యక్షేత్రం అభివృద్ధి అజెండాగా పని చేద్దాం

## ఒకే వేదికపై అన్ని రాజకీయ పక్షాలు

## శాంతారాంజె పవార్ జయంతోత్సవాల్లో నాయకులు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మున్సిపాలిటికి సంబంధించిన విజన్ గల నాయకుడు, తమ సొంత ఆస్తులను ప్రజలకు ధారాదత్తం చేసి,వేలాది మందికి ఉపాధి కల్పించిన పవార్ కుటుంబానికి చెందిన శాంతారాంజెపవార్ సేవలు ఎన్నటికి మరువరానిదని వక్తలు అభివర్ణించారు. మున్సిపల్ ఛైర్మెన్‌గా రెండు సార్లు,శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్ల మండలి ఛైర్మెన్‌గా మూడు సార్లు పదవులు అనుభవించిన శాంతారాజెపవార్ జయంతోత్సవాల సభలకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఒకే వేదిక మీదకు రావటం ఆయనసేవలను కొనియాడటం పవార్ కుటుంబం జవాబుదారి తనానికి నిదర్శనంగా నిలించింది. శ్రీకాళహస్తి మాజీ మున్సిపల్,శ్రీకాళహస్తీశ్వరాలయల ధర్మకర్తల మండలి ఛైర్మెన్, ద స్కూల్ కరస్పాండెంట్ శాంతారాంజెపవార్ జయంతోత్సవాలను శుక్రవారం భారీ ఎత్తున ఏర్పాటు చేసారు. ఆయన కాంస్యవిగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించారు.ఈ సభలను శాంతారాంజెపవార్ కుమార్తె డాక్టర్ అర్చనా కిషోర్‌లు సారధ్యంలో ఏర్పాటు చేసారు.ప్రస్తుత ద స్కూల్ కరస్పాండెంట్ జనార్ధన్‌రావు పవార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు, ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం,శ్రీకాళహస్తి తెలుగుదేశం ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి,శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, శ్రీకాళహస్తి బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జి కోలా ఆనంద్‌కుమార్,బుల్లితెర మాంత్రికుడు పల్లమాల సుధాకర్,తొట్టంబేడు మండల నాయకుడు ఉన్నంవాసుదేవనాయుడులు ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు మాజీ కౌన్సిలర్ ఓ మాలతి వ్యాఖ్యాతగా వ్యవహారించారు.నాయకులు, పట్టణ ప్రముఖులు, అధికారులు హాజరు కాగా కాంస్యవిగ్రహాన్ని ఆవిష్కరించి పూజలు జరిపారు. ఈ సభలో శాసనసభ్యుడు బియ్యపు మదుసూదనరెడ్డి మాట్లాడుతూ తాము రాజకీయంగా అభివృద్ధి చేయవచ్చు, అభివృద్ధి చెందవచ్చు.కానీ పవార్ కుటుంబం 60 సంవత్సరాల పాటు శ్రీకాళహస్తి మున్సిపాలిటిని అభివృద్ధి పథంలో నడపటమే కాకుండా




వేలాది మందికి బీడీ పరిశ్రమ ద్వారా ఉపాధి కల్పించారన్నారు. అంతేకాక మున్సిపాలిటి ఆస్తులను కల్పించటమే కాకుండా తమ సొంత ఆస్తులను కూడా అప్పగించిన పవార్ కుటుంబం అంటే ీవైట్ హౌస్'అని దేశం మొత్తం మీద తెలుసునన్నారు. నీతి నిజాయితిగా పరిపాలిం చిన శాంతారాంజెపవార్ సేవలను ఎంత పొగిడినా తక్కువే అన్నారు. తెలుగు దేశం నాయకుడు బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ శాంతారాంజెపవార్ విజన్‌గల నాయకుడని అభివర్ణించారు.ఆయన ముందుచూపుతో నేడు మున్సిపాలిటి, శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఎన్నోఅభివృద్ధి సేవాకార్యక్రమాలు అందించారన్నారు.

# వేళల మార్పులతో మచిలీపట్నం-మంత్రాలయం ప్రత్యేక రైళ్లు సెప్టెంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 25 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రజల సౌకర్యార్థం, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుతం మచిలీపట్నం-మంత్రాలయాల మధ్య నడుపుతున్న ప్రత్యేక త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసుల వేళలను మార్పులు, చేర్పులతో సెప్టెంబర్ ఆఖరు వరకు పొడిగంచినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. మచిలీపట్నం నుంచి మంత్రాలయంకు బయల్దేరే నెంబర్ 07067 త్రై వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 31 నుంచి సెప్టెంబర్ 30 వరకు పొడిగింఆచరు. అలాగే మంత్రాలయం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07068త్రై వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను సెప్టెంబర్ 01 నుంచి అక్టోబర్ 01 వరకు పొడిగించారు. మచిలీపట్నం నుంచిమంత్రాలయం వెళ్లే నెంబర్ 07067 ప్రత్యేక త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతి శని, మంగళ, గురువారాల్లో మచిలీపట్నం నుంచి రాత్రి 8:00 గంటలకు బయల్దేరి, గుడివాడ 08:45/47, విజయవాడ 09:45/55, గుంటూరు 10:40/45, నర్సారావుపేట 11:39/40, దొనకొండ అర్ధరాత్రి 12:44/45, మార్కాపురం 01:14/15, కంభం 01:34/35, గిద్దలూరు 02:09/10, నంద్యాల 03:20/25, డోన్ తెల్లవారుజామున 05:45/55, కర్నూలు సిటీ 07:20/30, గద్వాల 08:30/40, రాయచూరు 09:55/10:00, మంత్రాలయంకు ఉదయం 11:00 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మంత్రాలయం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07068 ప్రత్యేక త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతి ఆది, బుధ, శుక్ర వారాల్లో మంత్రాలయం నుంచి మధ్యాహ్నం 3:30 గంటలకు బయల్దేరి, రాయచూరు 03:50/55, గద్వాల సాయంత్రం 5:00/05:10, కర్నూలు సిటీ 06:35/45, డోన్ రాత్రి 08:45/55, నంద్యాల 10:20/25, గిద్దలూరు 11:29/30, కంభం అర్ధరాత్రి 12:04/05, మార్కాపురం 12:21/22, దొనకొండ 12:39/40, నరసరావుపేట 1:39/40, గుంటూరు తెల్లవారుజామున 03:35/40, విజయవాడ 04:50/05:00, గుడివాడ 05:48/50, మచిలీపట్నంకు ఉదయం 07:05గంటలకు చేరుకుంటుంది.

# గోవిందుని దర్శించుకున్న తమిళనటుడు వసంతరవి



**తిరుమల,ఆగస్టు 25ప్రభాత వార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరుని తమిళనటుడు వసంతరవి దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన విఐపి బ్రేక్ దర్శనంలో ఆలయంలోనికి చేరుకుని స్వామివారి సేవలో పాల్గొన్నారు. టిటిడి అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# వెంకన్న ఆశీస్సులతో అందరికీ మంచిజరగాలి

## జానపదగాయకురాలు మంగ్లీ

**తిరుమల,ఆగస్టు 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియు గప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు సినీ గాయకురాలు మంగ్లీ తెలిపారు. స్వామివారే విశ్వమానవాళిని కాపా డుతున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు.



# ఎస్వీయూలో హోదాను మార్పు చేయాలని వినూత్న నిరసన



**తిరుపతి (క్రీడ), ఆగస్టు 25 ప్రభాతవార్త :** ఎస్వీయూలో ఒప్పంద అధ్యాపకులుగా పని చేస్తున్న అకాడమిక్ కన్సల్టెంట్ హోదాను మార్పుచేస్తూ అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంటాక్ట్ అని ఇవ్వాలని కోరుతూ శ్రీనివాస ఆడిటోరియం నుంచి పరిపాలన భవనం మీదుగా ర్యాలీగా వెళ్లి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం పరిపాలన భవనంలోని ఎదుట నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష కార్యదర్శులు కల్లూరు కిషోర్ రెడ్డి, కిషోర్, ఆనంద అమృత రాజ్‌లు మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం ఉన్నత విద్యా మండలి కార్యాలయాన్ని ముట్టడి సందర్భంగా ఆచార్య హేమచంద్ర రెడ్డి 110 జీవో అమలు బాధ్యత వర్సిటీ ఉపకులపతులపై ఉందని స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. రాష్ట్రంలో దాదాపుగా అన్ని విశ్వ విద్యాలయాలు 110 జీవో అమలు చేస్తుండగా ఎస్వీ యూనివర్సిటీలో మాత్రం కనీసం అకడమిక్ కన్సల్టెంట్ హోదాను అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంటాక్ట్‌గా మార్చి అమలు చేసేందుకు అధికారులు సానుకూలంగా స్పందించకపోవడం బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్సిటీలో అన్నీ విధాలుగా అకడమిక్ కన్సల్టెంట్‌లు వర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. నాక్ కమిటీ వర్సిటీ సందర్శించినప్పుడు కూడా అన్నీ రకాల పనులను అకడమిక్ కన్సల్టెంట్‌లతో చేపించుకోవడం జరిగిందన్నారు. నాక్ కమిటీలోఉన్నత ర్యాంకు రాగానే మీకు 110 జీవో అమలు చేస్తామని అధికారుల హామీల గుప్పించి ఇప్పుడు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటి వరకు వారు ఇచ్చిన మాట డిసిగ్నేషన్ మార్పు చేయకపోవడం తీరం మనోవేదనకు గురవుతున్నామన్నారు. అంతే కాదు 110 డిసిగ్నేషన్ అమలు చేయమని వారం రోజుల క్రితం అడిగితే ఐదు రోజుల కాలవ్యవధి ఇవ్వమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మేల్కొని తమకు 110 జివో అమలు చేస్తూ అకడమిక్ కన్సల్టెంట్ అని పదాన్ని మారుస్తూ హోదాను అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంటాక్ట్‌గా మార్చులని డిమాండ్ చేశారు. లేని పక్షంలోఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా తీసుకెళ్ళి ఉన్నత విద్యా మండలి దగ్గరే ముట్టడికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్ రెడ్డి, అంజన్ సింగ్, ముఖరాజు కూమార్ రాజు, శివశంకర్ రాయల్, దాము యాదవ్, శివప్రసాద్, మల్లీశ్వరి, సునీత, గడ్డం రమణ, స్వప్న, శ్రీలత, జగదీశ్వరి, బాలు, రాఘవేంద్ర, రేణుక, గౌతమి, సుధేష్ణ, వీరారెడ్డి, సాదు రంగనాథ్, ప్రతాప్ నాయుడు, ఒప్పంద అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతో టిడిపి నాయకులు మానసిక ఉన్మాదులుగా మారుతున్నారు

## - మంత్రి జోగిరమేష్

**విజయవాడ,ఆగస్టు25, ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ నాయకులు ఓటమి భయంతో మానసిక ఉన్మాదులుగా మారుతున్నారని ఏపీ గృహనిర్మాణశాఖా మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యానించారు. చంద్రబాబు,లోకేష్‌లతో సహా టీడీపీ నాయకులు ఓర్పు,సహనం లేని సంధిస్దితి ఏర్పడిందన్నారు.అందుకే ఏం మాట్లాడుతున్నారో, వాగుతున్నారో,మెరుగుతున్నారో తెలియన పరిస్థితిలో ఉన్నారు.ఆయన శుక్రవారం స్దానిక మీడియాతో మాట్లాడుతూ జనం లేక గన్నవరం ప్రాంతంలో పాదయాత్రను రద్దు చేసుకున్న నారా లోకేష్ సాయంత్రం నిర్వహించిన బహిరంగ సభలో గుంటూరు.కృష్ణా జిల్లాలో యువగళం ఫ్లాప్ అయిందన్న ప్రస్టేఫన్‌లో నోటికి వచ్చింది మాట్లాడాడన్నారు.బూతులు తిట్టడానికన్నట్లు గన్నవరం సభలో టీడీపీ నాయకులు మాట్లాడారన్నారు.కొందరు నాయకులు మద్యం సేవించినట్లు ఊగిపోతూ పిచ్చిపట్టినట్లు వాగారన్నారు.వారంతా ఒక ఎత్తయితే లోకేష్ సీఎం జగన్‌పై అనుచిత విమర్శలు చేసాడన్నారు.ఇందుకు తగిన మూల్యం ఆయన చెల్లించుకుంటారన్నారు.సీఎం జగన్‌ను తిట్టడం. ప్రభుత్వంపై నిందలు వేయడం కోసమే యాత్ర చేస్తున్నాడన్నారు.గత ప్రభుత్వం ఏమీ జరిగిందో, తమ ప్రభుత్వంలో ఏమీ జరిగిందో చెతనైతే తనతో ముఖాముఃి చర్చకు రావాలన్నారు.తాను గతంలో మీ ఇంటికి వచ్చా.మీ నాన్న పారిపోయాడన్నారు,మీ నాన్ననే ఉరికించాం, నెవ్వెంత,టైమ్,ప్లేస్ చెబితే నీ దగ్గరికి వస్తా,పాదయాత్ర అంటే బౌన్సరు ్లను తిట్టడంవ, ప్రభుత్వంపై నిందలు వేయడం లోకేష్ పాదయాత్ర చేస్తున్నాడని ఆయన ధ్వజమెత్తారు. మీరు పాదయాత్రలు చేసినా,వారాహి యాత్రలు చేసినా అధికారంలోకి రారు.దమ్ముంటే పవన్ కల్యాణ్ భీమవరంలో, చంద్రబాబు కుప్పంలో ఒంటరిగా పోటీ చేయాలని జోగి రమేష్ ఛాలెంజ్ చేసారు.

# తిరుచానూరు ఆస్థానమండపంలో శాస్త్రోక్తంగా వరలక్ష్మీవ్రతం



**తిరుమల,ఆగస్టు 25 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణమాసం రెండవ శుక్రవారం పురస్కరించు కుని శుక్ర వారం ఉదయం తిరుమలతి రుప ీతిదేవస్థానం ఆధ్వర్యం లోని తిరుచా నూరు పద్మావతి అమ్మవారి ఆల యంలో శాస్త్రోక్తంగా వర లక్ష్మీవ్రతం జరిగింది. అమ్మ వారి ఆస్థాన మండపంలో ఉత్స వ మూర్తిని వేం చేపుచేసి పద్మపీఠంపై ఆశీనులు చేశారు. అక్కడ ఆలయ అర్చకులు పాంచరాత్ర ఆగమోక్తంగా విశ్వక్సే నారాధన, పుణ్యాహవచనం, కలశస్థాపన, అమ్మవారి ఆరాధన, అంగపూజ, లక్ష్మీసహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి నిర్వహించారు. అమ్మవారిని రోజా, సంపంగి, తులసి,పన్నీరు ఆకు, మరువము, తామరపూలు,వృక్షి వంటి పుష్పాలతో అమ్మవారిని వేదమంత్రోచ్చరణలతో ఆరాధించారు. 9గ్రంధులతో (నూలుపోగు)అలంకరించారు. ఒక్కోగ్రంధిని ఒక్కో దేవతకు గుర్తుగా ఆరాధించారు. అనంతరం 12రకాల నైవేద్యాలను అమ్మవారికి నివేదించారు. మహామంగళహారతితో వరలక్ష్మీవ్రతం ముగిసింది. టిటిడి ఉద్యానవనవిభాగం ఆధ్వర్యంలో వ్రతమండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. 2టన్నుల సంప్రదాయ పుష్పాలు, 20వేల కట్‌ఫ్లవర్స్‌తో అమ్మవారి ఆలయం, ఆస్థానమండపం,వ్రతమండపాన్ని సుందరంగా అలంకరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
నెం.5/టి.ఓ/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 25.08.2023
ర.భ శాఖ, మైలవరం డివిజను పరిధిలో గల 1 పనికి గాను టెండర్లు కోరడమైనది. అంచనా విలువ: రూ.13.00 లక్షలు. టెండర్లు స్వీకరించు తేదీలు: 01.09.2023, రా.10.00 గం. నుండి. టెండర్లు స్వీకరించుటకు ఆఖరు తేది: 05.09.2023, మ.3.00 గం. వరకు. ఇతర వివరాలను ఈ కార్యాలయములో పొందగలరు. ఫోన్: 9440818058.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, (ర.భ) డివిజను, మైలవరం
DIPR.No.10695/CL/Advt/1/1/2022-23, తేది: 25.08.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
వ్యవసాయ మార్కెటింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నెం.07/2023-24/EE(AM)/VJA/AE/K. Dist. తేది: 24.08.2023
కృష్ణా జిల్లాలోని పెడన మార్కెట్ యార్డ్ వద్ద గల గోడౌనకు సిసి అప్రోచ్ రోడ్, గొల్లపూడి A.M.C. ఆఫీస్ యొక్క నిర్వహణ, మరమ్మతులు, కలిదిండి రైతు బజార్ బాలన్స్ పనులు (3 పనులు-50.64 లక్షలు) కొరకు ఆన్‌లైన్ టెండర్లు కోరడమైనది. ఇతర వివరాలను www.eprocurement.gov.in లో తేది: 26.08.2023, మ.1.00 నుండి చూడవచ్చును. ఫోన్ నెం.9182361369.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, వ్యవసాయ మార్కెటింగ్, విజయవాడ
DIPR.No.10686/CL/Advt/1/1/2022-23, తేది: 25.08.2023

వార్త

ఎలా పొందాలో తెలుసుకుంటే,
అనంతమైన శక్తి మనిషికి
అందుబాటులో ఉంది.
-ఆడమ్స్ బెక్

# విస్తరిస్తున్న ఆర్థిక నేరాలు!


దొరతనంబు నందు, దొంగతనంబు నందు భాగ్యవంతునికి ఏదైనా బాధ లేదు అన్నారు పెద్దలు. ఏ సందర్భంలో, ఏ అనుభవంతో, ఎవరిని ఉద్దేశించి ఈ లోకోక్తి పుట్టిందో కానీ ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే వారు చెప్పింది నిజమేమోనని అనిపిస్తుంది. మన రాజ్యాంగ నిర్మాతలు ఇవేమీ దృష్టిలో పెట్టుకోకుండా కుల,మత, వర్గ బేధాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో లేదా దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మల్చుకుంటారని నాటి రాజ్యాంగనిర్మాతలు ఊహించలేకపోయారేమో. ఫలితంగా వందలాది కరుడుగట్టిన నేరస్తులు ప్రజలను దగా చేసి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు తప్పించుకోగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు చేసి, పటిష్టంగా రికార్డులు తయారు చేసి, అవసరమైన సాక్ష్యాలను కోర్టు ముందు ఉంచి నేరాన్ని రుజువు చేయడంలో విఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తు సక్రమంగా ముందుకు నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో అధికారులే కేసులు వీగిపోయే విధంగా రికార్డులు తయారు చేస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలుపడి కోర్టుల ముందు రుజువుకు సర్వం సిద్ధం చేసినప్పుడు పాలకపెద్దలే కొందరు ఏకంగా ఒక్క కలం పోటుతో కేసును ఉపసంహరిస్తున్నారు. అలాంటి ప్రభుత్వ చర్య సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారుల్లో నిరాశా నిస్పృహలను పెంచుతుంది. దీనికితోడు ఆనాటి పరిస్థితు లకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలను కాలానుగుణంగా సవరించాలనే పోలీసు అధికారుల వాదన కూడా సమంజసమే. ఇప్పుడుతాజాగా కేంద్రప్రభుత్వం ఐపిసి, సిఆర్‌పిసిలో సమగ్ర మార్పులు, సవరణలకు నడుం కట్టింది. ఈ మేరకు పార్లమెంటులో చర్చకు ప్రవేశపెట్టేందుకు సంసిద్ధమైంది. చర్చోపచర్చలు జరిగిన తర్వాత అన్ని కోణాల్లో పరిశీలించిన పిదప వచ్చే సమావేశాల్లో మార్పులకు నాంది పలకవచ్చునని ఊహిస్తున్నారు. కానీ ఉన్న నిబంధనలను చట్టాలనుఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారన్నదే ప్రశ్న. ధనిక,పేద తేడాలు లేకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారన్నదే ముఖ్యం. ఏ అండలేని నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తున్నారో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. ఇక దేశవ్యాప్తంగా అనేక బోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి లక్షలాది మంది అమాయకుల కష్టార్జితాన్ని కోట్లల్లో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలం పాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే గత పదేళ్లలో కనీసం పది హేనువేల కోట్లకుపైగా ఫైనాన్స్‌కంపెనీలు, చిన్నచిన్న చిట్‌ఫండ్ కంపెనీలు ప్రజలను మోసం చేసి దోచుకున్నట్లు అనధికార లెక్కలు చెబుతూనే ఉన్నాయి.ఇరవైఐదు లక్షల రూపాయలు మొదలుకొని రెండువందల యాభైకోట్లవరకు మోసం చేసిన ఫైనాన్స్‌కంపెనీల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో పోలీసులు సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారు. ఇవేకాదు రకరకాల మోసాలు పెరిగిపోతున్నాయి. ఒకే ప్లాట్‌ను ఇద్దరి,ముగ్గురికి అమ్ముతూ కొన్నిసార్లు అయితే లేని ప్లాట్లను విక్రయించడం ఇలా ఇళ్లస్థలాల అమ్మకాల్లో ఘరానా మోసం చేసిన పెద్దలెందరో నిర్భయంగా తిరుగుతున్నారు. ఇక నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ లక్షలాది రూపాయలు వసూలు చేసుకుంటూ దగా చేస్తున్న దళారుల సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఏదోరకంగా డబ్బు సంపాదించగలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన రోజురోజుకు విస్తరిస్తున్నది. అందుకే ఒకరిని చూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసం చేసి కోటీశ్వర్లు అయిపోతున్నారు. ఈ విషయాల్లో బాధితులు కొందరు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయం సంగతి ఎలావున్నా అసలు కేసు నమోదు చేసుకోవడానికి కూడా కొందరు అధికారులు ఇష్టపడడం లేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా?లాభం వస్తే మావద్దకు వచ్చేవాడివా? అంటూ రకరకాల ప్రశ్నలవర్షం కురిపించి బాధితులు మళ్లీస్టేషన్‌కు రాకుండా చేసిపంపుతున్నారు. అంతేకాదు ఇది పూర్తిగా సివిల్ తగాదా అని జోక్యంచేసుకోవడానికి వీల్లేదని, కోర్టుకువెళ్లి కేసుపెట్టి వసూలు చేసుకోమని సలహాలు ఇస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో రాజకీయ ఒత్తిడో లేక మరే రకమైన కారణా లతో కేసు నమోదు చేసి చర్యలు చేపడుతున్నారు. అయితే ఇలాంటి ఫిర్యాదులన్నీ నమోదు చేస్తే పోలీసులు వేరే పనిచేయలేరనే వాదన కూడా తోసిపుచ్చలేం.పెరిగిన నేరాలతోపాటు పోలీసులకు కూడా బాధ్యతలు పెరిగిపోయా యనడంలో సందేహం లేదు. ముఖ్యంగా విఐపి బందో బస్తులోనే ఎక్కువ సమయం గడపాల్సివస్తున్నది.ఆయా ప్రాంతాల్లో దోపిడీలు జరుగుతున్నా, అరాచకశక్తులు విజృంభించడంతో శాంతిభద్రతలు క్షీణించినా పర్వాలేదు కానీ విఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగానికి ముప్పుతప్పదన్న భావనతోనేప్రజా సమస్యలను విస్మరించి నేతలసేవవైపు మొగ్గుచూపుతున్నారు. అందుకే సాధ్యమైనంతవరకు ఇలాంటి ఫిర్యాదు లన్నింటిని నమోదు చేసుకోవడానికి ఇష్టపడడం లేదు. ఫలితంగా నేరాలు పెరిగిపోతున్నాయి. అమాయకులు అన్నివిధాలుగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకొని ఈ మోసాలకు అడ్డుకట్టవేసేందుకు అవసరమైనా చర్యలు తీసుకోవాలి.

మనుషులకు వారి అవసరాలు గుర్తుంటాయేకాని, సామర్థ్యాలు గుర్తుండవు.



నెపోలియన్

ప్రతి మనిషీ కావలసినవాడే. కాకపోతే ఏ మనిషీ ఎక్కువగా కావలసినవాడు కాదు.



ఎమర్సన్

## ప్రజావాక్కు



### ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులేవి?

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే అసలైన ఉపాధ్యాయు లకు బదులు నకిలీ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని ప్రభుత్వ ఉపాధ్యాయులందరికీ గుర్తింపు కార్డులు ఇస్తామని విద్యాశాఖాధికారులు చెప్పిన విషయం ఇంకా వాస్తవ రూపం దాల్చటం లేదు. రెండేళ్ల క్రితమే ఉపాధ్యాయుల ఫొటో, ఇతర వివరాలు అన్నీ సేకరించి ఇంటర్నెట్‌లో నిక్షిప్తం చేసుకున్నారు. ఐడెంటిటీ కార్డులతయారీకి ఒప్పందం కుదుర్చుకుని ఒక ప్రైవేట్ సంస్థకు అప్పచెప్పమంటున్నారు.కాని విద్యాశాఖాధికారుల మాటలు నమ్మకం కలిగించేవిగా లేవు. ఇకనైనా రాష్ట్రంలోని నకిలీ ఉపాధ్యాయులను ఏరివేసే కార్యక్రమంలో భాగంగా అసలైన ఉపాధ్యాయులకుగుర్తింపు కార్డులువెంటనే జారీచేయాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### సబ్సిడీ తగ్గింపు

పోషక విలువలు గల ఎరువులపై ఇస్తున్న సబ్సిడీని తగ్గించాలని కేంద్రం నిర్ణయించడం రైతుల పాలిట అశనిపాతం. రుతుపవనాల రాక ఆలస్యమవుతుందన్న వార్తలు రైతుల్లో గుబులు పుట్టిస్తున్న తరుణంలో ఇటువంటి నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రభుత్వ నిర్ణయం వలన ఎరువుల ధరలు పెరుగుతాయి. రైతులు ప్రకృతి వైపరీత్యాల వల్ల విపరీతంగా నష్టపోతున్నారు. ముఖ్యంగా అకాల వర్షాలు, వర్షాభావ పరిస్థితులు వలన రైతులకు పెట్టుబడి వ్యయం కూడా లభించడం లేదు. ఎరువుల వాడకం అధికం కావడం వల్ల రైతుల పెట్టుబడి వ్యయం బాగా పెరిగిపోయింది. నీటి సౌకర్యాలు పెరిగినా ఆ మేరకు ఎరువులు, క్రిమిసంహారక మందుల వ్యయం తడిసి మోపెడు కావడం వల్ల రైతులకు వ్యవసాయం గిట్టుబాటుకావడం లేదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### గుత్తేదారునిదే బాధ్యత?

పోలవరం ప్రాజెక్టునిర్మాణంలో జరిగినలోపాలకు, జాప్యానికి గుత్తేదారుడే బాధ్యుడు! రాష్ట్రానిదే బాధ్యత అని కేంద్రం స్పష్టం చేసిన నేపథ్యంలో రివర్స్ టెండర్ ద్వారా నిర్మాణ బాధ్యతలు తీసుకున్న గుత్తేదారు జరిగిన జాప్యానికి, నాణ్యతా ప్రమాణాలు పాటించనందువలన జరిగిన నష్టానికి పూర్తి బాధ్యత గుత్తేదారునిదే. రాష్ట్ర పాలకులు ఈ విషయంలో రాజీ పడకూడదు. పాలకుల తప్పుడు నిర్ణయాలకు, ప్రజలపై భారం పడకూడదు.

-జి. రామకృష్ణ, నల్గొండ జిల్లా

### విద్యాసంస్థల్లో కుల వివక్ష?

రాష్ట్రంలోని కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థల్లో కుల వివక్షత రోజు రోజుకు ఎక్కువ అవుతుంది. గత కొన్నిసంవత్సరాల క్రితం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాలంలో జరిగినట్లుగా దళిల విద్యార్థులను క్లాస్‌రూమ్‌లలో వారు ప్రయాణించే స్కూల్ బస్సులలో నిలబెట్టి ప్రయాణించడం అది ఏమిటని ప్రశ్నిస్తే దళిత విద్యార్థులనుస్కూల్ బస్సు ఎక్కనీయకపోవడం జరుగుతుంది. పాఠశాలలో మంచినీళ్లు ఇవ్వడం లేదు. హామీ పత్రం ఇచ్చే విధంగా తెలంగాణ రాష్ట్రవిద్యాశాఖ కృషిచేయాలి. కుల వివక్షత చూపిన యజమానికి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టంకింద కేసు నమోదు చేయాలని ఎస్సీ,ఎస్టీ పేరెంట్స్ విద్యాశాఖకువిపన్నం చేస్తున్నది.

-రాపాక వీరందర్, జనగాం

### ధరలను అదుపులో ఉంచాలి

దేశంలో ఆర్థికపరిస్థితి బాగుపడాలంటే రూపాయి విలువ సరైన స్థితిలో నిలబడాలి. అలా జరగాలంటే ఆహారధాన్యాల ఉత్పత్తి ఎక్కువగా జరిగి, స్థిరమైన తక్కువ ధరలలో ఉంచాలి. ధర తక్కువైనప్పటికీ రూపాయి విలువ నిలకడగా ఉంటే, ప్రజల ఆర్థిక వ్యవస్థగాని, ప్రభుత్వ ఆర్థిక స్థితిగాని దెబ్బతినదు. అలా కాకుండా నిత్యావసర వస్తువులధరలు రోజురోజుకీ పెరిగిపోతుంటే రైతులకు గాని,వ్యాపారస్తులకు గాని, ఉద్యోగులకు కాని ఎంత రాబడి ఉన్నా, సుఖజీవితం ఉండదు. అంచేత ధరలను అదుపులో పెట్టడం చాలా అవసరం. అయితే ధరలను అదుపు పెట్టే చర్యలు దేశమంతటా ఒకేలా అమలు జరగాలి. రైతుల పెట్టుబడికీ, కృషికి తగిన ఫలితం చేకూరేలా ప్రభుత్వం ధరలను నిర్ణయించాలి. అప్పుడే నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉంటాయి.

-కె.నాగేంద్ర, హైదరాబాద్

### పోలీసు వ్యవస్థ తీరు మారాలి!

గతనాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో పోలీసుల అక్రమాలు, దుర్వినియోగం, మోసాలు, న్యాయస్థానం ఆదేశాలు బేఖాతరు చేయడం పెరిగిపోతున్నాయి. తాజాగా విశాఖలో ఓ పోలీసు అధికారిణి నోట్ల మార్పిడి మోసం కేసుల్లో పట్టుబడడం వాస్తవ పరిస్థితికి అద్దంపడుతున్నది. రాజకీయనాయకుల పైరవీలతో ఈ అక్రమాలకు అంతులేకుండాపోతున్నది. ఏ అధికారి కూడా నిజాయితీగా విధులు నిర్వహించే పరిస్థితి లేదు. గంజాయి అక్రమ రవాణాలో భూ కుంభకోణాల్లో హత్యల్లో అత్యాచారాల్లో పోలీసుల పాత్ర శృతి మించిపోయింది. ఈ దుస్థితికి పాలకులే బాధ్యత వహించాలి.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

# ఎన్నాళ్లీ చిలుక జోస్యం?

**అమెరికా లాంటి దేశాలు ఉపయోగిస్తున్న నేషనల్ సెంటర్స్ ఫర్ ప్రిడక్షన్ కొంతమేరకైనా వాస్తవాలకు దగ్గరగా ఉండే సమాచారాన్ని అందిస్తున్నది. త్రిడి మోడల్‌గా ఉన్న ఎన్‌సిఇపి చాలా క్లిష్టమైన వాతావరణం, సముద్రాల్లో వచ్చే మార్పును నిశితంగా పరిశీలించి పసిగట్టగలుగుతుంది. అలాంటి అభివృద్ధిచెందిన సాంకేతిక పరికరాలు, పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు కచ్చితమైన సమాచారాన్ని అందిస్తూ ప్రజావిశ్వాసాన్ని పెంచుకుంటూ ఆయా దేశాలు పురోగమిస్తుంటే మనదేశంలో కాలం చెల్లిన పరికరాలతో కాలం గడుపుతున్నారు. ఎవరెన్ని చెప్పినా రైతుల్లో మాత్రం వాతావరణ శాస్త్రజ్ఞుల మాటలపై రానురాను నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి.**

దామెర్ల సాయిబాబ

విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎదుర్కొంటాడు. అదే వ్యక్తికి విశ్వాసం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బ తగిలినా తట్టుకోలేడు. తనకుతాను సమిధైపోతాడు. అందుకే విశ్వాసం అన్నది మానవ జీవన పోరాటంలో ఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే దేశంలో లక్షలాది మంది రైతులు తమను ఆదుకునేవారు ఎవరూ లేరనే నిరాశానిస్పృహలతో తమలో తాము కృంగికృశించిపోతున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్నో కార్యక్రమాలు చేపట్టినా రైతులు అంతగా విశ్వసించలేకపోతున్నారు. యేడాదియేడాదికి వ్యవసాయరంగం అంతకంతకు నష్టాల ఊబిలో దిగబడిపోతున్నది. ఐదేళ్లలో వ్యవసాయ ఆదాయం రెట్టింపు చేస్తామని కేంద్రపెద్దలు చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి. రెట్టింపు సంగతి దేవుడెరుగు పెరిగిన పెట్టుబడులతో నష్టాలు మూడింతలుగా పెరిగిపోయాయి.అసలు వ్యవసాయమే గిట్టుబాటు కాకుండాపోతున్నది. ఇందుకు తోటి మనుషులు చేస్తున్న మాయాజాలం ఒక ఎత్తుఅయితే ప్రకృతి అన్నదాతపై పగబట్టి వ్యవహరిస్తున్నదేమోననిపిస్తున్నది. భారతదేశంలో రైతులు అధికశాతం వర్షాధారంపైనే ఆధారపడి సాగు చేస్తున్న విషయం తెలియందికాదు. అయితే ఈ వర్షాలు ఎప్పుడు వస్తాయో, ఏ మేరకు ఎక్కడ కురుస్తాయో అంచనాలు వేసి రైతులకు సరైన సమాచారం అందించడంలో అధికారయంత్రాంగం విఫలమవుతున్నది. కోట్లాది రైతుకుటుంబాల జీవనోపాధికి సంబంధించిన సమాచారం అందించాల్సిన వాతావరణ పరిశోధన విభాగం సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నదనే విమర్శలు ఏనాటి నుంచో ఎదుర్కొంటున్నది. అయితే కోట్లాది మంది రైతులను తప్పుతోవ పట్టించడానికే కావాలని తప్పుడు సమాచారం ఇస్తున్నారని చెప్పడం లేదు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా రైతులకు మాత్రం సరైన సమాచారం ఇవ్వడంలో విఫలమవుతున్నారనే మాట వాస్తవం. ప్రజల్లో వాతావరణ శాఖ అంచనాల పట్ల రానురాను నమ్మకం సన్నగిల్లుతున్నది. ఎంతో మంది అనుభవజ్ఞులైన నిపుణులు, సాంకేతిక పరిజ్ఞానం ఉందని చెప్పుకుంటూ ఎందుకు సరైన సమాచారం ఇవ్వలేకపోతున్నారనేది సామాన్యులను వేధిస్తున్న ప్రశ్న. రుతుపవనాల గమనం వర్షపాత విషయంలో భారత వాతావరణశాఖ కచ్చితమైన అంచనాలు వేయలేకపోతున్నది. కేంద్ర మంత్రులు కూడా సాక్ష్యాత్తు పార్లమెంటులోనే ఈ విషయాన్ని అంగీకరించారు. వారు చెప్పే మాటలకు వేసే అంచనాలకు, జరుగుతున్న దానికి పొంతనలేకుండాపోతున్నది. ఈ యేడాది తీసుకున్నా తెలుగు రాష్ట్రాల్లో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని సెలవిచ్చారు. కానీ వారి అంచనాలు కొంతవరకు నిజమని భావించినా కురిస్తే కుంభవృష్టి లేకుంటే అనావృష్టిగా అన్నట్లుగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనే కొన్ని ప్రాంతాల్లో రాష్ట్ర చరిత్రలో లేనివిధంగా ఒక్కసారిగా అంచనాలకు మించి కుంభవృష్టి కురవడం, వరదలు పెరగడంతో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు అతలాకుతలం అయ్యారు. భారీగా నష్టం జరిగింది. ఆ తర్వాత వాతావరణశాఖ మరో మూడు రోజులు వర్షాలని ఎప్పటికప్పుడు చెబుతున్నా గత రెండుమూడు వారాలుగా వర్షాల జాడ లేకపోయింది. తలతాకట్టుపెట్టి అప్పులు తెచ్చి లక్షలాది ఎకరాల్లో విత్తిన విత్తనాలు మాడుముఖం పట్టాయి. మబ్బులు చూసి ముంతలో నీరు పారబోసుకున్నట్లు అయిందని రైతులు వాపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో వరుణదేవుడికోసం పూజలు, పునస్కారాలు, జపాలు కూడా చేస్తున్నారు. వందలాది కోట్లు వెచ్చించి నిర్వహిస్తున్న వాతావరణ పరిశీలన కేంద్రాలు ఎందుకు సరైన సమాచారాన్ని ఇవ్వలేకపోతున్నాయి? రకరకాల లెక్కలు చెబుతున్నారు. ముప్పైఏళ్లను ఒక శకంగా అంచనా కడతారు. 1901 నుంచి తీసుకుంటే 1930 ఒక శకం. 1930 నుంచి 1960 వరకు మరొక శకం. 1960 నుంచి 1990 వరకు మరొక శకం.1990 నుంచి 2020వరకు ఇంకొక శకం. 2020-2050 వరకు మరొక శకంగా అభివర్ణిస్తారు. రెండు శకాల్లో వర్షాలు బాగాపడ్డాయి. మూడో శకంలో తిరిగి వర్షాభావం ఏర్పడిందని, నాలుగో శకంలో వర్షాలు కురిశాయి. ఐదో శకంలో వర్షాభావం ఉండవచ్చునని దీనికి శాస్త్రీయ కారణాలు కూడాఉన్నాయని అంటున్నారు.సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందామని చెప్పుకుంటున్న దశలో వర్షాలుసృష్టించి కురిపించలేకపోతే పోయారు. కానీ ఎప్పుడు వస్తాయో అంచనా వేయలేని పరిస్థితులు ఉన్నట్లు ఎన్నోసార్లు రుజువైంది. గత ఇరవై ఏళ్లలో వాతావరణ శాఖ వర్షపాత అంచనాలను పరిగణనలోకి తీసుకుంటే సగం శాతం కూడా సరైన సమాచారం ఇవ్వలేకపోయింది. అంచనాలు తప్పుతున్నాయనే విషయం కాదనలేం. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం మూడురకాల వాతావరణ పద్ధతులను అనుసరిస్తున్నారు. సంగ్రహ, సంఖ్యాత్మక, గణక విధానాల్లో జోస్యాలు చెబుతున్నారు. సంగ్రహ విధానం 1950 నాటిది.వాతావరణ కేంద్రాల నుంచి పాత రికార్డులను సేకరించి, విశ్లేషణ సేకరించి క్రోడీకరించి వాతావరణాన్ని అంచనా వేసే పద్ధతిఇది. గణితశాస్త్ర ఆధారంగా ప్రస్తుత వాతావరణాన్ని బట్టి భవిష్యత్ వాతావరణాన్ని అంచనా వేసేది సంఖ్యాత్మక పద్ధతి. దీనిని 1940 నుండి అనుసరిస్తున్నారు. అయితే ఈ విధానాన్ని అనుసరించడానికి ఎన్నో ఇబ్బందులున్నాయి. ఏ చిన్న పొరపాటు జరిగినా ఫలితాలు పూర్తిగా తారుమారవుతాయి. గణాంక పద్ధతులను సంఖ్యాత్మక పద్ధతితో అనుసంధానించి ఉపయోగించడం ద్వారా దీర్ఘకాలిక వాతావరణ పరిస్థితులను అంచనా వేయడంలో మంచి ఫలితాలు వస్తాయనేది నిపుణుల వాదన. ఈ పద్ధతిని అనుసరించి అభివృద్ధి చెందిన సాంకేతిక పరికరాలతో అమెరికా లాంటి దేశాలు చాలావరకు కచ్చితమైన అంచనాలు అందించడంలో ముందుకు తీసుకువెళ్తుంటే భారత్ మాత్రం కాలంచెల్లిన పరికరాలతో రైతులకు సరైన సమాచారం అందించడంలో విఫలమవుతున్నదనే విమర్శను కొట్టివేయలేం.ఆ దేశాలు వాస్తవానికి అత్యంత చేరువుగా వాతావరణాన్ని అంచనా వేయగలుగుతున్నాయి. ప్రపంచ ప్రఖ్యాతగాంచిన వింబుల్డన్ టెన్నీస్ క్రీడల గురించి అక్కడ వర్షాలు ఎప్పుడు కురుస్తాయో ఎంతో ముందుగా అంతో ఇంతో కచ్చితమైన వివరాలు ఇవ్వగలుగుతున్నారు.భారతదేశంలో మాత్రంఎందుకు ఈ అధ్వాన్న పరిస్థితి దాపురిస్తుందో సామాన్యులకు అర్థంకాదు. భారత వాతావరణ పరిశోధనకు సుదీర్ఘమైన చరిత్ర ఉంది. కోల్‌కత్తా నగరాన్ని వరదలు ముంచెత్తి తీవ్రనష్టం కలగడంతో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఆందోళన చెందింది. అల్పపీడనాలు,వాయుగుండాలు, తుఫాన్‌లు ఎండలు, రుతుపవనాలు, వర్షపాతాలువంటి సమాచారాన్ని ముందుగా సేకరించి ఇటు ప్రభుత్వాన్ని, అటు ప్రజలను హెచ్చరించడానికి 1875లో కోల్‌కతా కేంద్రంగా వాతావరణ పరిశీలన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత అంచలంచెలుగా అభివృద్ధి చెంది దేశవ్యాప్తంగా శాఖోపశాఖలుగా విస్తరించింది. ఇందుకోసం వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు.అయితే అందుకు కావాల్సిన, అవసరమైన అభివృద్ధిచెందిన సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు సమకూర్చడంలో పాలకులు శ్రద్ధ చూపడం లేదు.మనం ఉపయోగిస్తున్న రిగ్రేషన్ మోడల్ కొన్ని పరిమితుల్లో పనిచేస్తుందని దీర్ఘకాల అంచనాలకు కొంతమేరకు ఉపయోగపడినా స్వల్పకాలిక అంచనాలకు ఉపయోగపడదని నిపుణుల అభిప్రాయం. రిగ్రేషన్ మోడల్‌తోపాటు ఆర్టిఫిషియల్, నూడల్ నెట్‌వర్క్ వంటి పద్ధతులు ఉపయోగిస్తున్నా అంత కచ్చితమైన ఫలితాలు ఇవ్వడం లేదు. అమెరికాలాంటి దేశాలు ఉపయోగిస్తున్న నేషనల్ సెంటర్స్ ఫర్ ప్రిడక్షన్ కొంతమేరకైనా వాస్తవాలకు దగ్గరగా ఉండే సమాచారాన్ని అందిస్తున్నది. త్రిడిమోడల్‌గా ఉన్న ఎన్‌సిఇపి చాలా క్లిష్టమైన వాతావరణం, సముద్రాల్లో వచ్చే మార్పును నిశితంగా పరిశీలించి పసిగట్టగలుగుతుంది. అలాంటి అభివృద్ధిచెందిన సాంకేతిక పరికరాలు, పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు కచ్చితమైన సమాచారాన్ని అందిస్తూ ప్రజావిశ్వాసాన్ని పెంచుకుంటూ ఆయా దేశాలు పురోగమిస్తుంటే మనదేశంలో కాలం చెల్లిన పరికరాలతో కాలం గడుపుతున్నారు. ఎవరెన్ని చెప్పినా రైతుల్లో మాత్రం వాతావరణ శాస్త్రజ్ఞుల మాటలపై రాను రాను నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి. ఏదో కాకిలెక్కలు చెబుతున్నారనే అపవాదు మూటకట్టుకుంటున్నారు. చివరకు సినిమాల్లో వాతావరణ పరిశోధన కేంద్రాలపై జోకులు వేసే పరిస్థితి దాపురించింది. వ్యవసాయానికి మూలాధారమైన ఈ వాతావరణ పరి శోధన, పరిశీలనపై ఇప్పటికైనా పాలకులు దృష్టిపెట్టాలి. రుతు పవనాల గమనాన్ని వర్షపాతాలను కచ్చితంగా అంచనా వేయగల సాంకేతిక పరిజ్ఞానాన్ని, పరికరాలను శాస్త్రజ్ఞులకు అందుబాటులోకి రావాలి. కాకిలెక్కలతో రైతుల జీవితాలతో ఆడుకోవడం ఏరకంగా సమంజసంకాదు. ●

## ఒక్క మాట

# చదువు విద్యార్థుల్లో వివేకాన్ని పెంపొందించాలి

గడీల సుధాకర్‌రెడ్డి

ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ సంస్కరణలు తెచ్చిన అత్యంత దుర్మార్గం విద్యతోపాటు అనేక సేవా రంగాలను ప్రైవేటీకరించడం ధనార్జనకు విచ్చలవిడిగా సరళీకరించడం వ్యాపారీకరించడం మానవ జాతి మస్తిష్కాలను మొత్తం 'ధనమేరా జీవితం' అనే విధంగా ఉసిగొల్పింది. స్వేచ్ఛగా ఆనందంగా హాయిగా అభ్యసించాల్సిన విద్యను నిర్బంధ ఒత్తిడి విధానంగా కుక్కడం కక్కడంగా మార్చడం వల్ల పాఠశాల స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు విద్యార్థులు అనేక మంది ఆత్మహత్యలకు బలవన్మరణాలకు గురి కావడం నిత్యకృత్యంగా మారింది. పేద మధ్యతరగతి విద్యార్థులే కాదు ఉన్నత వర్గాల విద్యార్థులు ఒత్తిడి చదువుల సుడిగుండానికి సమిధలై పోతున్నారు. అయినా విద్యావ్యాపారస్తుల మనసు మారడం లేదు. ప్రభుత్వాల తీరు అంతకంటే మారడం లేదు. విద్యావ్యాపార సంస్థలు గల్లీ నుండి ఢిల్లీ వరకు చెలరేగిపోతూనేఉన్న అత్యంత దయనీయ విషాద పరిస్థితి దేశవ్యాప్తంగా నెలకొంది. విద్య విద్యార్థుల జీవితంలో ఏ రంగంలో అయినా రాణించగలం అనే ఆత్మస్థైర్యం, వివేకం కల్పించకుండా విద్య కేవలం ఉద్యోగం ఉపాధి కొరకే అన్న విష గుళికలు తల్లిదండ్రులు విద్యార్థుల శరీరంలోని అణువణువునా జీర్ణించుకపోయి, వందల ఉద్యోగాల కొరకు లక్షల మంది పోటీపడడం, పోటీలో నెగ్గని సున్నిత మనస్కులు బలవన్మరణాలకు ఆత్మహత్యలకు గురవుతున్నారు. పరోక్షంగా ఇవి వ్యాపార విద్య సృష్టించిన ప్రభుత్వాల విద్యావ్యాపారుల హత్యలే అని గమనించాలి. తల్లిదండ్రుల తీరు మారాలి. తమ పిల్లలపై ర్యాంక్‌ల ఒత్తిడి నుంచి పూర్తిగా దూరం చేస్తూ, విద్య మొత్తానికి మొత్తం ప్రభుత్వ రంగంలోనే పాఠశాల స్థాయి నుండి కళాశాల స్థాయి వరకు ఉండేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలి. కామన్ స్కూల్ విధానం కొరకు గ్రామస్థాయి నుండి పట్టణ నగర స్థాయిలో దేశవ్యాప్త ఉద్యమం చేపట్టాల్సిన అవసరం మెండుగా ఉంది. వ్యవసాయ రంగం బలోపేతం అయితేనే అందరికీ ఉపాధిహామీ లభించినట్లు అవుతుంది. తద్వారా దేశ ప్రజలందరికీ మంచి ఆహారం



అవసరం కావున సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి పెట్టడం ప్రథమకర్తవ్యంగా తల్లిదండ్రులు స్వీకరించాలి. ఎన్ని చదువులు చదివినా పొట్టకూటికోసం అనేది నగ్నసత్యం. అసమంజస చదువులు చదవడం కంటే చదవకపోవడమే మేలు. విద్యపరమార్థం మనిషిని మనిషిగా తయారు చేయడం, తద్వారా జాతి బలోపేతం అనే భావనను విద్యావ్యాపారం పూర్తిగా పక్కతోవ పట్టించినది. ధనమేరా జీవిత సర్వస్వం అనే అసంబద్ధమైన మూర్ఖభావన ప్రజల మస్తిష్కంలో పేరుకుపోవడం శోచనీయం. విద్య అంటే యువతను జీవితాంతం జ్ఞాన సంపాదనకు సమాయత్తం చేయడం. ఎలా నేర్చుకోవాలో తెలుపడం. పిల్లల్లో నిగూఢంగా ఉన్న శక్తియుక్తులను బహిర్గతపర్చడం, జీవితానాందానికి సోపానమని, తల్లిగర్భం నుంచి సమాధి వరకు నేర్చుకునే ప్రక్రియ అని, సమాజ వ్యవస్థను సవ్యదిశగా సమూలంగా మార్చే ప్రక్రియ అని ప్రతి విషయాన్ని ప్రశ్నించే గుణాన్ని పెంపొందించడానికని, నూతన ప్రపంచానికి తాళం చెవి లాంటిదని, ప్రకృతి సిద్ధమైన జీవనం గడపడానికి ఉపకరించే మౌలిక అంశాలతో కూడుకున్నది. ఇంకెన్నో ఉదాత్త భావనల మిళితం సమ్మేళనమే విద్య. సారాంశంగా చెప్పాలంటే విద్య మానవ సమాజాలను ఉన్నత స్థాయి నుండి ఉన్నతీకరిస్తూ పరిమళ భరితమైన జీవితాలకు తోడ్పడేది. సకలశాస్త్రాల సారం విశ్వమానవ కళ్యాణానికే అనే నగ్న సత్యాన్ని ఆకళింపు చేసుకోవడానికే. హింస దౌర్జన్యాలు దుర్మార్గాలు అరాచకాలు అవినీతి లేని సమాజాల ద్వారా ఇతర ప్రాణుల కంటే మెరుగ్గా బతకడానికే, జీవించడానికే అనే విషయాన్ని మానవ మస్తిష్కంలో జొప్పించడం విద్య విస్తృత కర్తవ్యం. అసలైన విద్య పనిమీద అభిమానం, తోటి వాళ్లను ప్రేమించడం, ప్రతి వాళ్లను బాధ్యతను నిర్వర్తించేలా ప్రోత్సహిస్తుంది. ప్రతి మనిషి నిజాయితీతో వ్యవహరించడానికి విద్య ప్రేరణనివ్వాలి. మనిషిని స్వార్థరహితునిగా మార్చడానికే విద్య ఉపకరించాలి. మానవ సంబంధాలలో ముఖ్యమైన స్వతంత్ర్యం, గౌరవం, నిజాయితీ లక్షణాలను పెంపొందించేదే అసలు సిసలైన విద్య. ఆధునిక పరిపాలకులకు ఆధునిక తాత్వికచింతనలోని పాత పద్ధతిని అనుసరిస్తున్నారు. ఇతరుల కంటే నీతివంతుల మనిపించుకునే అన్వేషణతో స్వార్థపరులవుతున్నారు. ఇది విద్యాలక్ష్యానికి బద్ధ విరుద్ధం. ●

# ఆసియాపై అమెరికా దృష్టి పెడుతుందా?

బి. లలితానంద ప్రసాద్

ఒక దేశ విదేశీ వాణిజ్య విధానానికి అనుగుణంగానే వారి వాణిజ్య ఆర్థిక సంబంధాలు ఇతర దేశాలతో నెలకొంటాయి. అది వారి విదేశీవాణిజ్య మిగులు లేక తగులుకు కారకాలు అవుతాయి. అవి జిడిపిపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. ఆయా దేశాల పౌరుల వినిమయంపైన అంశాలతో ముడిపడి ఉంటున్నాయి. సైద్ధాంతిక విబేధాలు ఎప్పటి నుంచో ఉన్నప్పటికీ ఈ రీత్యా సంపన్న రాజ్యాలైన అమెరికా, చైనాలు రెండు ఎప్పటికప్పుడు వ్యూహాలకు పదును పెడుతుంటాయి. భాగస్వాముల పేరు చెప్పి పబ్బం గడుపుతూనే ఉంటాయి.వీటి వలయాల్లో బందీలుకాకుండా బడుగు దేశాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి తమను తాము రక్షించుకోవడానికి తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలి.అమెరికా దేశపు చైనాలో పెట్టుబడుల నిషేధంపై కొత్తగా ఇచ్చిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్పై కొందరి సునిశిత వ్యాఖ్యఇది. సాధారణంగా అమెరికాలో ప్రభుత్వాలు వ్యాపారస్తులు ఏమి చేయాలో, ఏమి చేయకూడదు నిర్దేశించరు. దీనికి కొన్ని మినహాయింపులు ఉంటాయి. అవి గ్రీన్ ఎనర్జీకి ఇచ్చే రాయితీలు. కొన్నింటికి ఆంక్షలు లాంటివి. ఈ చర్య తప్పనిసరిగా ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలకు కారణమవుతుంది. అయినా బిడెన్ అన్నీ తెలిసి ఈమార్గాన్ని ఎంచుకున్నారు. ఈ ఆర్డర్స్ ద్వారా అమెరికా చైనాలో పెట్టుబడులపై అడ్వాన్స్, సెమికండక్టర్స్, క్వాంటం కంప్యూటర్స్ లాంటి వాటికి కావలసిన పెట్టుబడుల మీద ఆంక్షలతోపాటు కృత్రిమ మేధ, ఇతర సెమీ కండక్టర్లను చేర్చింది. బైడెన్‌ప్రభుత్వ లక్ష్యం ఉభయ దేశాల ఆర్థికసంబంధాలు విచ్ఛిన్నంకాదు. వారి దేశ భద్రతకు సంబంధించిన కీలకరంగాలని రక్షించుకోవడం అసలు లక్ష్యం. అయితే శ్వేత సౌధం విధానప్రక్రియలో ముఖ్యులు దీన్ని, వాస్తవాలను ప్రతిబింబించడం లేదు.పైగా ఉపయోగకరం కాదనిభావించడం గమనార్హం. కాలచక్రాన్ని వెనక్కి తిప్పలేం. అక్కడ చైనాలో వాటిని తమ దేశంలో ఉత్పత్తి చేయలేం అంటున్నారు. ఈ తాజా ప్రభుత్వ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్‌లో ఏముంది అనే దానికన్నా ఏమీ లేదన్నదే ప్రధానం. అసలు సమస్య బైడెన్ను వైట్‌హౌస్ ధోరణి పరస్పర సంబంధం బీజింగ్‌పై కేంద్రీకృతమైంది. అంతకన్నా ఎక్కువ కాకుండా కనీసం సమానమైంది మరొకటి. అదే చైనా మినహా ఇతర ఆసియా దేశాలతో సంబంధాలు మెరుగుదల మౌలికమైనదిగా కొందరు భావిస్తున్నారు. అమెరికా సెక్యూరిటీ, ఆర్థికం కూడా దీనిపై ఆధారపడి ఉన్నాయి. దీని అర్థం ఇప్పటికే దీర్ఘకాల బలమైన సంబంధాలు గల జపాన్,దక్షిణకొరియాలతో బంధం పెంచుకోవడం ఒక్కటే కాదు. అదే విధంగా ఆగ్నేయాసియాలో కూడా ఉండాలి. ఇందుకు స్పష్టమైన రీతిలో చేయాల్సింది ఒక ఆసియా వాణిజ్య ఒప్పందం. గతంలో బైడెన్ ప్రభుత్వం ఇండోపసిఫిక్ ఎకనామిక్ ఫ్రేమ్ వర్క్ ఫర్ ప్రాస్పరిటి పేరుతో 13 దేశాలతో అట్టహాసంగా ప్రారంభమైన ఒప్పందంపై చేసిన సంతకం, ప్రకటనలు అనంతరం ఇంతవరకు ఎలాంటి ముందడుగు లేదు. పైగా ఇది పలువిధాల అందునా సుంకాల తగ్గింపులలో, మార్కెట్ విస్తరణ అవకాశాలను అందిపుచ్చుకోవడంలో బహురూపాల విమర్శల పాలయింది. ఇదేరీతిలో బైడెన్ వైఖరి కొనసాగితే అది చైనా ప్రభావం ఈ ప్రాంతంలో పెరుగుదలకు ఉపకరిస్తుంది. అవును చరిత్ర అదే తెలుపుతుంది. గతంలో ఒబామా 12 దేశాల ట్రాన్స్‌పసిఫిక్ పార్టనర్‌షిప్, అతిపెద్ద స్వేచ్ఛ వాణిజ్య భాగస్వామ్యం సత్ఫలితాలు సాధించడంలో అంతిమంగా విఫలమయ్యారు. ఇక ట్రంప్ అయితే తన అధికార ఆసనంలో మూడో రోజే దీని నుండి వైదొలిగారు. అంతమాత్రాన ఇది అసాధ్యమేమీకాదు. పైగా మరింత తక్కువ స్థాయిలో అన్వేషణ అన్నివిధాల శ్రేయస్కరం. దీనిలో అత్యంత నిశితంగా గమనించాల్సింది, ఎదుర్కోవల్సినది కార్మిక ప్రయోజనాలు,వాతావరణ రక్షణ నియంత్రణలకు సంబంధించినవి. అమెరికా వాణిజ్య ప్రతినిధి కత్రినాతాయ్ వీటిలో నిపుణులు. సుంకాల తగ్గింపు రక్షితమార్గాల పటిష్టత కొరకు, వీటికి సంబంధించిన చక్కటి నమూనా అమెరికా, మెక్సికో, కెనడాలతో ఒప్పందం. మూడు సంవత్సరాలుగా అమలులో ఉంది. సాంకేతికంగా మెరుగుపరుచుకుంటూనే శ్రామికశక్తితో స్నేహంగా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవచ్చని నిరూపించింది. మెక్సికో ఇప్పుడు అమెరికాకి అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. ఈ దిశగా థాయిలాండ్ వియత్నాం లాంటివి త్వరితంగా అడుగులు వేస్తున్నాయి. కానీ ఈ దేశాలకు చైనాతోనూ బలమైన సంబంధాలున్నాయి. ఇప్పటికే కొన్ని చైనా ఉత్పత్తులు సోలార్ ప్యానల్స్ లాంటివి ఈ దేశాల ద్వారా అమెరికాకి చేరుతున్నాయి.దీనిని నిరోధించాలన్నా,ఆయా దేశాల్లో చైనా ఆధిక్యత తగ్గించాలన్నా అమెరికా విస్తృత వాణిజ్య ఒప్పందాలు ఆగ్నేయాసియా దేశాలతో ఏర్పర్చుకోవాలి. తద్వారా ఆయా దేశాలలో తయారీ రంగం అన్నివిధాల వృద్ధిచెంది వారి దేశీయ అవసరాలతోపాటు ప్రపంచ అవసరాలు తీరుస్తుంది.పెద్దపెద్ద వాణిజ్య ఒప్పందాలన్నీ దీర్ఘకాల పరస్పర అనుసంధానానికి, అనుబంధానికి సూచికలు. అవి ఏదో ఒక అధ్యక్షుని లేక ప్రధాని కాలానికి పరిమితం కాదు. బిడెన్ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని అన్ని విధాల ఆసియాను అభివృద్ధిపరచడంలోనే దేశీయంగాను అభివృద్ధిని, భద్రతను తనదేశానికి అందివ్వగలరు. చరిత్రలో సుస్థిరస్థానం పొందగలరు. అందుకు వ్యవధి తక్కువ అనేది మరువరాదు. ఈ దిశగా ఎంతవేగంగా అడుగులు వేయగలిగితే అంత మంచిది. అది రాబోవు ఎన్నికల భవితకు ప్రాతిపదిక అవుతుంది.సంపన్న దేశాలతోపాటు ఏ రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలైనా లేక ప్రాంతీయ,భౌగోళిక,రాజకీయ ఒప్పందాలైనా ఆయాపరస్పర దేశాల ప్రజల మధ్య సుహృద్భావసంబంధాల నెలకొల్పేలా ఉండాలి. ●

# చిలకపూడి రహదారి అధ్వానం పట్టించుకోని అధికారులు

మచిలీపట్నం, ఆగస్టు 25, ప్రభాతవార్త : పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ సెంటర్ నుండి చిలకలపూడి వెళ్లే మార్గం మధ్యలో రోడ్లు మరియు భవనాల శాఖ రోడ్డు అధ్వానంగా తయారైంది. దాదాపుగా 20 రోజులు అవుతున్నా సంబంధిత అధికారులు కనీస మరమ్మతులు చేయకపోగా..



నామమాత్రపు చర్యగా స్టాపర్ బోర్డు ఏర్పాటుచేసి చేతులు దులిపేసుకున్నారని ప్రజలు విమర్శిస్తుననఆనరు.. ఆ దారిలో వెళ్లం కదా అనే నిర్లక్ష్యమా.. లేక మనల్ని ఎవరు ప్రశ్నిస్తారులే అనే ధైర్యమా.. అని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ డ్యామేజీకు మరమ్మతులు చేపిస్తారో.. లేక ఏదైనా అనుకోని సంఘటన జరిగిన తర్వాత స్పందిస్తారో వేచి చూడాలని వారు వాపోతున్నారు.

# శ్రావణ వరలక్ష్మిగా అమ్మవారి దర్శనం



కంచికచర్ల, ఆగస్టు 25, ప్రభాతవార్త : శ్రావణ మాసం వచ్చిందంటే తెలుగువారి లక్ష్మీకళ ఉట్టిపడే లోగిళ్లు, మహాలక్ష్మి స్వరూపంతో పూజలు వ్రతాలు ఉపవాసాలతో భక్తిలోకంలో మునిగిన మహిళలు, శ్రావణమాస పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతం భక్తిశ్రద్దలతో ఆచరిస్తారు. ఈ వ్రత ఆచరణ వలన వరలక్ష్మిదేవి సకల శుభాలను చేకూర్చి ఆయురారోగ్య అష్ట ఐశ్వర్యాలను భోగభాగ్యాలను చేకూర్చి తమ కుటుంబాలను చల్లగా చూస్తుందని భక్తుల నమ్మకంతో రెండో శుక్రవారం వరలక్ష్మి వ్రతం పురస్కరించుకొని స్థానిక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు అష్టలక్ష్మిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు ప్రత్యేక



కుంకుమార్చనలు సహస్ర నామాలతో వరలక్ష్మి వ్రత పూజాధికాలు గావించుకున్నారు. ఆ క్రమంలో ఆలయార్చకులు కాకాని బాబి మాట్లాడుతూ శ్రావణమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు భక్తిగా నోచుకుంటే సకాలంలో పంటపొలాలు పండుతాయి. సంతానంలేని వారికి సంతానం, వ్యాపారులకు వ్యాపారాలు కలిగి పిల్లాపాపలతో సుఖ సౌఖ్యాలతో వర్ధిలుతారన్నారు. ఆ క్రమంలో రైతన్నల ఆధ్వర్యంలో అమ్మవారు ఎడ్లబండిపై ఊరేగింపుగా పట్టణ పురవీధులను వీక్షించారు. అలాగే శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయం, నాగలక్ష్మి అమ్మవారి ఆలయం, మండలపరిధిలోని అన్ని గ్రామాల్లోని దేవస్థానాల్లో మహిళలు ప్రత్యేక వ్రత పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సూదుల మురారి, శ్రీనివాసరావు, లగడపాటి నాగేశ్వరరావు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

ఎ కొండూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్దలతో సాంప్రదాయ బద్దంగా ఘనంగా భక్తులు జరుపుకున్నారు. మండలంలోని ఎ కొండూరు, కంభంపాడు, చీమలపాడు, పోలిశెట్టిపాడు, కోడూరు, వల్లంపట్ల, జీళ్లకుంట, మారేపల్లి, రామచంద్రాపురం, కృష్ణారావుపాలెం, రేపూడి, మాధవరం, గొల్లమందల గోపాలపురం గ్రామాల్లో భక్తులు ముఖ్యంగా మహిళలు తెల్లవారుఝామునే స్నానాలు ఆచరించి వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, పిల్లలు అందరూ ఈ వరలక్ష్మి వ్రతంలో పాల్గొని తమ దైవభక్తి పూజలు జరిపారు.

## 'ప్రత్యేక అవసరాలు తీర్చేలా దోహదం'

విజయవాడ, ఆగస్టు 25, ప్రభాతవార్త : భారతదేశంలోని ప్రముఖ జీవిత బీమా కంపెనీల్లో టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతిఒక్కరి ప్రత్యేక అవసరాలను తీర్చే వినూత్నమైన వ్యక్తీకరించిన ఆరోగ్య పరిష్కారమైన టాటా ఎఐఎ ప్రో-ఫిట్ హెల్త్ ప్లాన్‌ను ప్రారంభించింది. ఈ అసాధారణ ప్లాన్ పొందిన ప్రతిఒక్కరికి వైద్య ఖర్చులు, ఆరోగ్యం, వెల్‌నెస్ ప్రయోజనాల కోసం సమగ్ర కవరేజ్‌ని మీరు ఎంచుకున్న వ్యవధి వరకు లేదా మీ జీవితాంతం వరకు అందిస్తుందని సంస్థ ప్రెసిడెంట్ అండ్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ సమిత్ ఉపాధ్యాయ్ అన్నారు.

## పోలీసు స్టేషన్‌కు నూతన సిబ్బంది

ఎ కొండూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త :ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల పోలీస్‌స్టేషన్‌కు కొత్త హెడ్ కానిస్టేబుళ్లు, కొత్త కానిస్టేబుళ్లు రావడంతో పోలీస్‌స్టేషన్‌లో కొత్త సిబ్బందితో కళకళలాడుతుంది. ఈ పోలీస్ స్టేషన్‌కు కొత్తగా ఎస్సై రాజులపాటి అంకరావు గత ఏడాది క్రితం విజయవాడ క్రైమ్ నుండి ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్, కమీషనర్ బదిలీ చేయడంతో ఈస్టేషన్‌కు ఎస్సైగా బాధ్యతలు చేపట్టడం, ఇద్దరు ఎస్సైలు బదిలీ కావడంతో ఒక మహిళ ఎఎస్సైని మాత్రమే నియమించారు. ఈ పోలీస్‌స్టేషన్ గతంలో కృష్ణాజిల్లా ఎసీ ్ప, నూజివీడు డిఎస్పీ మైలవరం సిఐ పరిధిలో ఉండేది. ఇపుడు అనేక మార్పులతో ఈ స్టేషన్ విజయవాడ ఎన్‌టిఆర్ జిల్లా సిపి, మైలవరం ఎసిపి తిరువూరు సిఐ పరిధిలోకి వచ్చింది.

## 'వినియోగదారుల అవసరాలపై విశ్వసనీయ గుర్తింపు'

విజయవాడ, ఆగస్టు 25, ప్రభాతవార్త : ఎల్లప్పుడు వినియోగదారుల అవసరాలను గుర్తెరిగి వాటిని తీర్చడానికే గోల్డ్‌డ్రాప్ విశ్వసిస్తుందని మార్కెటింగ్ డైరెక్టర్ మితేష్ లోహియా తెలిపారు. ఆ విశ్వసనీయతలో కొనసాగింపుగా సౌకర్యవంతంగా వినియోగదారుల భద్రత కోసం ప్రపంచస్థాయిలో వినియోగదారుల పట్ల నిబద్దతను పునరుద్ఘాటిస్తూ పరిశుభ్రతా ప్రమాణాలను కలిగి ఉన్నాయన్నారు.

# విజయవాడ వార్త

## రూ.30లక్షలతో సిసిరోడ్ల నిర్మాణం



ఎ కొండూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కె.రక్షణనిధి సహకారంతో ఎ కొండూరు మంలం చీమలపాడు, వెంకట తండా, హరిజనవాడ, పెద్ద తండా గ్రామాల్లో జడ్పీ ఎంపిటిసి సచివాలయ గ్రాంటు రూ.30లక్షల వ్యయంతో 6సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేసినట్లు సర్పంచ్ మోర్ల లక్ష్మి సాంబశివరావు, జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా శుక్రవారం చీమలపాడు పాలకేంద్రం వద్ద మీడియా సమావేశంలో తెలిపారు. చీమలపాడు గ్రామంలో 4 సిసి రోడ్లు, వెంకటతండాలో 2 సిసి రోడ్లు, హరిజనవాడలో 2సిసి రోడ్లు, పెద్ద తండాలో 2సిసి రోడ్లు మొత్తం 630 మీటర్ల సిసిరోడ్లు నిర్మించి ప్రజలకు అంతర్గత రహదారుల మట్టిరోడ్లకు స్వస్తి చెప్పి ఎమ్మెల్యే రక్షణనిధి సహకారంతో గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతంగా నిర్మించినట్లు లక్ష్మి సాంబశివరావు, గనియా తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే రక్షణనిధి, సర్పంచ్ జడ్పీటిసి, ఎంపిటిసి'లను అభినందించారు.

# వాలంటీర్లు, గృహసారధులు, కన్వీనర్లు ప్రజాప్రయోజనాలే లక్ష్యంగా పనిచేయాలి



గుంటూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజా ప్రయోజనాలు, సంక్షేమమే లక్ష్యంగా వాలంటీర్లు, గృహసారధులు, జగనన్న సచివాలయ కన్వీనర్లు సమన్వయంతో పనిచేయాలని, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి, దక్షిణ కోస్తా జిల్లా పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు.. వేమూరు నియోజకవర్గం చుండూరు మండల గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో శుక్రవారం వలివేరు గ్రామంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాఆడరు. మంత్రి మేరుగనాగార్జున, రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో వాలంటీర్లు, గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు నుంచి సలహాలు సూచనలు ఆయన స్వీకరించారు.. గృహసారధులకు బీమాతోపాటు గా ఏవిధంగా న్యాయం చేయాలని అనేది పార్టీ దృష్టికి తీసుకెళ్తానన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా ప్రభుత్వమని, బడుగు బలహీనవర్గాలతోపాటు అగ్రవర్ణాల అభివృద్ధిపై ఈ ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తుందని తెలిపారు.. రాష్ట్రంలో 87శాతం పైగా గహాలు ప్రభుత్వం నుంచి ఏదో ఒక రూపంలో లబ్దిపొందుతున్నాయన్నారు.. అభివృద్ధి పథకాల విషయంలో ఈ ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయకుండా అమలు చేస్తోందన్నారు.



మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని వైఎస్సార్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిందని, మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ప్రైవేటు మెంబర్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిందన్నారు. గృహసారధులు, వాలంటీర్లు ప్రజాప్రయోజనాలు, సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని ఈ మూడు వ్యవస్థలు సమన్వయంతో కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మీ నియోజక వర్గంలో ఏదైనా సమస్యలుంటే స్థానిక ఎమ్మెల్యేచ మంత్రి మేరుగ నాగార్జున దృష్టికి లేదంటే జిల్లా అధ్యక్షుడు ఎంపి మోపిదేవి వెంకటరమణ దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. లేనిపక్షంలో నా దృష్టికి తీసుకురావాలన్నారు.. మా స్థాయిలో పరిష్కారం కాకపోతే సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపుతామని హామీనిచ్చారు.

**ఎంపి విజయసాయిరెడ్డి**

**దుండుపాలెం గ్రామాభివృద్ధికి రూ.25లక్షల గ్రాంటు: విజయసాయిరెడ్డి**

చుండూరు మండలం దుండుపాలెం గ్రామంలో డ్రైనేజీ పనుల నిమిత్తం తన ఎంపి లాండ్స్ నుంచి రూ.25లక్షల గ్రాంట్‌ను మంజూరు చేస్తున్నట్టు ఎంపి విజయసాయిరెడ్డి ప్రకటించారు. అంతకు ముందు ఆ గ్రామ సర్పంచ్ భగవద్గీత, స్థానిక మంత్రి మేరుగ నాగార్జున, ఈ గ్రామానికి నిధులు మంజూరుచేయాలని సభాముఖంగా విజయసాయిరెడ్డికి విజ్ఞప్తి చేయగా, అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.

# విధులు బహిష్కరించి న్యాయవాదుల నిరసన

నందిగామ, ఆగస్టు 25, ప్రభాతవార్త : విజయవాడ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది ఆవుల ప్రవీణ్ కుమార్‌పై దాడిని నిరసిస్తూ శుక్రవారం నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండి



మల్లిఖార్జునరావు మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన కొందరు అగంతకులు పామర్రు గ్రామంలో ఆవుల ప్రవీణ్ కుమార్‌పై మూకుమ్మడి దాడికి పాల్పడ్డారని ఆ దాడిలో న్యాయవాదికి బలమైన గాయంతో చేయి విరిగిందని అన్నారు. ఆ దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన చేపట్టినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి పి.ప్రకాష్, ఉపాధ్యక్షులు బొబ్బిళ్లపాటి, న్యాయవాదులు కాట్ర సత్యనారాయణ, దాదా హుస్సేన్ జి.శివరామకృష్ణ, పి.రామచంద్రారెడ్డి, కొనకంచి శ్రీనివాసరావు, వై.ఏడుకొండులు, నూతన ప్రసాద్, స్టాలిన్, విజయ్, కోటేశ్వరరావు, కరీముల్లా, సుమన్, సైతా, మల్లేశ్వరరావు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## 27న అవగాహన...లో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్, ఆగస్టు 25, ప్రభాతవార్త : అవగాహన సంస్థ ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభలో ్ల భాగంగా జీవనశైలి మారు ్పలతో మంచి ఆరోగ్యం సాధ్యమా? అన్న అంశంపై సభ ఏర్పాటుచేయబడిందని సంస్థ కార ్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో ఆగస్టు 27 ఆదివారం ఉదయం 11గంటలకు జరిగే సభలో ప్రముఖ డైటీషియన్ ఆర్.భిక్షపతి, ప్రభుత్వ ప్రకృతి వైద్యురాలు డాక్టర్ వాసు చంద్రిక వక్తలుగా వ్యవహరిస్తారన్నారు.

## హైజీన్ ఒలింపియాడ్2కు సన్నాహాలు

విజయవాడ, ఆగస్టు 25, ప్రభాతవార్త: ఒలింపియాడ్ డెట్టాల్ హైజీన్ ఒలింపియాడ్ రెండో ఎడిషన్‌ను రెకిట్ ప్రకటించింది. పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించే లక్ష్యంగా ఒక పరస్పర చర్చావేదికను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. గత ఏడాదిలో నిర్వహించిన కార్యక్రమం విజయవంతమై ఇపుడు దేశవ్యాప్తంగా 30 మిలియన్ పిల్లలకు చేరుకోనుందని అన్నారు. సెప్టెంబర్ 4 నుంచి 15వరకు అప్లైన్ పరీక్ష ప్రణాళిక చేయబడిందన్నారు.

# ప్రజల సౌలభ్యమే ముఖ్యం: ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్

వీరులపాడు, ఆగస్టు 25, ప్రభాతవార్త : రాజకీయ లబ్దికన్నా ప్రజల సౌలభ్యమే తమకు ముఖ్యమని శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ అన్నారు. శుక్రవారం వీరులపాడు నుండి మండల కేంద్రం తరలింపు ప్రక్రియలో భాగంగా తహసీల్దార్, ఎంపిడివో కార్యాలయాలను, స్థానిక జల్లి ఏసోబు కమ్యూనిటి హాలు నందు వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కార్యకలాపాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కార్యాలయాలన్నీ త్వరలోనే జుజ్జూరుకు మార్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మండల కేంద్రం తరలింపు ప్రక్రియలో ఎటువంటి



రాజకీయ దురుద్దేశం కాని స్వార్ధంగాని స్వప్రయోజనాలు గాని లేవని ఆయన స్పష్టం చేశారు. మండల ప్రజలు అధికారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అంతేగాక 1984 సంవత్సరంలోనే ప్రభుత్వం జుజ్జూరును మండల కేంద్రంగా ప్రకటించి, జుజ్జూరులోనే మండల కేంద్రం ఏర్పాటు చేయాలని గెజిట్ నోటు విడుదల చేసిందని ఆయన గుర్తు చేశారు. అయితే అప్పటి కొన్ని రాజకీయ కారణాల వలన మండల కేంద్రం జుజ్జూరు నుండి వీరులపాడుకు తరలిపోయిందన్నారు. జుజ్జూరుకు వసతి సదుపాయాలు, మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని, ప్రజల అభీష్టం మేరకు ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. అయితే ఈ విషయంపై కొంతమంది ప్రజా సంక్షేమం వారికి పట్టనట్లుగా వ్యవహరిస్తూ గోడమీద పిల్లిలాగా ప్రవర్తిస్తూ రాజకీయం చేస్తున్నారన్నారు. మండల కేంద్రం ఏర్పాటు పూర్తయిందనే విషయాన్ని ప్రతిపక్షాలు రాజకీయ కోణంలో కాకుండా ప్రజా సంక్షేమ కోణంలో చూడాలని హితవు పలికారు. రాజకీయాలు కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే చేయాలని, ఎన్నికల అనంతరం ఎవరైనా ప్రజా సంక్షేమం కోసమే ఆలోచించాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా గ్రామాభివృద్ధికి పార్టీలకతీతంగా ముందుకు వచ్చి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. మిగిలిన కార్యాలయాలు కూడా అతి త్వరలోనే ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వము నుండి నిధులు మంజూరుకు కృషి చేయిస్తానని హామీ ఇచ్చారు.

**- నూతన మండల కేంద్రానికి ఎమ్మెల్సీ వరాలజల్లు :**

నూతనంగా ఏర్పడిన మండల కేంద్రం జుజ్జూరుకు త్వరలోనే పాలిటెక్నిక్ కాలేజీ, 20 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే వెల్లంకి నుంచి జుజ్జూరు వచ్చేందుకు నాలుగు కిలోమీటర్ల రోడ్డుకు కోటి 80లక్షల రూపాయలు మంజూరయ్యాయని, పనులు కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు అమరపుడి కీర్తి సౌజన్య, ఎంపిపి కోటేరు శ్రీలక్ష్మి, సర్పంచ్ రమావత్ కోటి, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఆవుల రమేష్, మాజీ జడ్పీటిసి సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు పూల రాంబాబు, జుజ్జూరు జడ్పీ హైస్కూలు పూర్వ విద్యార్థుల ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సాయిబాబు, మేడికొండూరు రవికుమార్, నందకుమార్, ఇల్లేపల్లి స్వామి, అప్పికట్ల వెంకటేష్, బొమ్మిశెట్టి భాస్కరరావు, పూల పుల్లారావు, సోమయాజులు పాల్గొన్నారు.

## 'రూ.50వేల కోట్ల మైలురాయి దాటిన ఫిక్సడ్ డిపాజిట్లు'

విజయవాడ, ఆగస్టు 25, ప్రభాతవార్త : భారతదేశంలో అగ్రశ్రేణి వైవిధభరితమైన నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల్లో ఒకటైన బజాజ్ ఫిన్‌సర్వ్‌లో భాగమైన బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ల ఖాతా రూ.50వేల కోట్ల మైలురాయిని దాటినట్లు బజాజ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఫిక్స్‌డ్ డిపాజిట్స్, ఎంఎంపి, ఇన్వెస్ట్‌మెంట్స్ సచిన్ సిక్కా తెలిపారు. బజాజ్ ఫైనాన్స్‌కు అయిదు లక్షల మందికి పైగా వినియోగదారులున్నారన్నారు. క్రిసిల్, ఐసిఆర్ఎ, కేర్, ఇండియన్ రేటింగ్స్‌ద్వారా తమ దీర్ఘకాలిక రుణ కార్యక్రమం నిమిత్తం అత్యున్నతమైన ఎఎఎ/స్టేబుల్ క్రెడిట్ రేటింగ్‌ను కలిగిన బజాజ్ ఫైనాన్స్ 44 నెలల కాలవ్యవధితో కూడిన ఎఫ్‌డిలపై అత్యధిక వడ్డీ రేట్లతో సీనియర్ సిటీజన్లకు 8.60శాతం కాగా, ఇతరులకు 8.35శాతంగా ఉందన్నారు. సంస్థకు 7కోట్ల 30లక్షల మంది కస్టమర్లు ఉన్నారని, తమ యాప్‌లో 4 కోట్ల 2 లక్షల మంది కస్టమర్లు ఉన్నారన్నారు. డిజిటల్ మార్గాల ద్వారా కంపెనీ ఎఫ్‌డిలను ఎంచుకుంటున్న వినియోగదారుల్లో అన్ని వయస్సులకు చెందినవారు గణనీయంగా ఉన్నారని పేర్కొన్నారు.

# సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

గుంటూరు కల్చరల్, ఆగస్టు 25, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్ ్సలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం శ్రీ పద్మావతి కళావేదికగా విశేషంగా పాల్గొన్న భక్తులతో ఆలయ ప్రధానార్చకులు మాధవస్వామి,కృష్ణ బృందం వారు మంత్రారా ్ధలను వివరిస్తూ శ్రావణమాసం రెండవ శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు.విశేష హారతి అనంతరం తీర్థప్రసాద వితరణ, అన్నప్రసాద వితరణ జరిగింది.-అరండల్‌పేటలోని శ్రీ అష్టలక్ష్మి సమేత శ్రీ లక్ష్మినారాయణ స్వామి వార్ల దేవస్థానం ప్రధాన పూజారి వ్యవస్థాపకులు మర్రిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఉదయం అభిషేకం,బంగారు కలువపూల పూజ,విశేష హారతి నిర్వహించారు.పది గంటలకు విశేషంగా పాల్గొన్న సువాసినులతో వరలక్ష్మి వ్రతం,శ్రీ లలితా సహస్రనామ పారాయణ జరిగాయి.కార్యక్రమంలో పాల్గొన్న సువాసినులకు,భక్తులకు తీర్థప్రసాదాలను,అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ సందర్భంగా మర్రిపాటి మాట్లాడుతూ రెండవ మంగళవారం 108కిలోల పసుపుతో అమ్మవార్లకు విశేషాభిషేకం జరుగుతుందని తెలిపారు. స్థానిక మల్లారెడ్డి నగర్‌లోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఎం.కే.ఆర్ ఫౌండేషన్స్ చైర్మన్ మెట్టుకృష్ణారెడ్డి పర్యవేక్షణలో,పూజారులు చంద్రశేఖర్ శర్మ,శివకుమార శర్మ ల ఆధ్వర్యంలో శ్రావణ శుక్రవారం పూజలు విశేషంగా జరిగాయి.శ్రీ పర్వతవర్థిని అమ్మవారి పాదాలకు పదిలక్షలకు నగదు ఉంచి విశేష పూజలు నిర్వహించారు.

## ఈవీ ద్విచక్ర వాహన విభాగంలో నూతన ఆవిష్కరణ

విజయవాడ, ఆగస్టు 25, ప్రభాతవార్త: ఈవీ ద్విచక్ర వాహన విభాగంలోకి గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ ప్రవేశించింది. ఈమేరకు తొలిసారిగా ఇస్కూటర్ ఎబ్లూ ఫియోను విడుదల చేసినట్టు సిఇఒ హైదర్‌ఖాన్ తెలిపారు. రాయ్‌పూర్ ఫెసిలిటీలో డిజైన్‌చేశారని పేర్కొన్నారు. సింగిల్‌వేరియంట్‌లో అందుబాటులో ఉన్నట్టు తెలిపారు.

## నారా లోకేష్ సహకారంతో తాగునీరు సరఫరా



**మంగళగిరి, ఆగస్టు 25, ప్రభాతవార్త** : పట్టణంలోని 17,19,20,26 వార్డులకు నారా లోకేష్ సహకారంతో వాటర్ ట్యాంకర్ల ద్వారా శుక్రవారం తాగునీటిని సరఫరా చేయించారు. తాగునీటిని సరఫరా చేసే పైపు లైన్లు మరమ్మత్తులకు గురికావడంతో గత మూడు రోజులుగా తాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంటనే స్పందించారు. జలధార పేరుతో రెండు మంచినీటి ట్యాంకర్లను పంపించి 5ట్రిప్పుల తాగునీటిని సరఫరా చేయించారు. వాటర్ ట్యాంకర్‌ను పంపించి తాగునీటిని సరఫరా చేయించిన నారా లోకేష్‌కు ఆయా వార్డుల నివాసితులు ధన్యవాదాలు తెలిపారు.

## నాయిబ్రాహ్మణ సోదరునికి సెలూన్ చైర్ అందజేత



**మంగళగిరి, ఆగస్టు 25, ప్రభాతవార్త** : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని పెద్దవడ్లపూడి గ్రామంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్‌చంద్ సహకారంతో నాయిబ్రాహ్మణ సోదరునికి నారా లోకేష్ స్ఫూర్తితో సెలూన్ చైర్‌ను అందజేశారు. నారా లోకేష్ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల స్ఫూర్తితో ఈ సెలూన్ చైర్‌ను అందజేయడం జరిగిందని రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్‌చంద్ తెలియజేశారు. కార్యక్రమం మాదల రమేష్ బాబు, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, యోమినేని సుధాకర్, షేక్ జాన్‌బాబు, వెంకట్రావు, షేక్ షమీరుల్లా, షేక్ ఈసావలి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## బిపి మండల్ 105వ జయంతి కార్యక్రమం

**మంగళగిరి, ఆగస్టు 25, ప్రభాతవార్త** : బీసీల పితామహుడు బీసీల రిజర్వేషన్ల హక్కుల సాధనకై తన జీవితాంతం పోరాడిన అభ్యుదయ వాది బిపి మండల్ 105వ జయంతి కార్యక్రమం మంగళగిరి నియోజకవర్గ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గుంటూరు జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్ పాల్గొని మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం కృషిచేసిన బిపి మండల్ బీసీలందరూ జీవితాంతం రుణపడి ఉండాలన్నారు. బీసీల కోసం ఆయన ప్రతిపాదించిన 42అంశాల్లో కేవలం 2మాత్రమే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం అగ్రకుల జాతీయ పార్టీలు బీసీలపై చిన్నచూపుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఉడతా శ్రీనివాస్, నియోజకవర్గ జాయింట్ సెక్రటరీ తిరువీధుల కిరణ్, పట్టణ అధ్యక్షులు మంద్రు సత్యనారాయణ, పట్టణ టిడ్కో గృహాల నాయకులు అవ్వారు సుబ్బారావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు బిట్రా ఈశ్వరీ సహాయ కార్యదర్శి కనగాల వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## సిఎం ఆడే అబద్ధాలకు కొలమానం లేదా?

### మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

**తెనాలి, ఆగస్టు 25, ప్రభాత వార్త** : నాడు ప్రతిపక్ష నేతగా ఓదార్పు యాత్ర చేసి ప్రజలను నమ్మించి నేను ఉన్నా, నేను విన్నా అంటూ హామీలిచ్చి ఏ ఒక్క హామీని కూడా చిత్తశుద్ధితో నెరవేర్చకపోగా అన్ని హామీలు నెరవేర్చామంటూ ఇష్టానుసారం మాట్లాడే ముఖ్యమంత్రి అబద్దాలకు అంతు పంతు లేదని నాలుగు సంవత్సరాల మూడు నెలల పాలనలో ప్రజలు నలిగిపోతున్నారని చంద్రబాబు పాలనతోనే సరైన సంక్షేమం అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 12,13,15వార్డుల పరిధిలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొని ఆ ప్రాంత ప్రజల నుద్దేశించి మాట్లాడారు. ముఖ్యంగా ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న అవినీతి అరాచక పాలనపై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నేతగా చంద్రబాబునాయుడు, మరోవైపు జనసేన నాయకులు పవన్ కళ్యాణ్, ఇంకో వైపు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి భవిష్యత్ తరాలకు మార్గదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు ప్రజల నుండి లభిస్తున్న స్పందనను వివరించారు. నియోజకవర్గంలో కొనసాగుతున్న అరాచక పాలనపై తమదైన శైలిలో విమర్శించారు. రానున్న రోజుల్లో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే దిశగా వార్డుల వారీగా భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తీరును లభిస్తున్న ఆదరణ విశ్లేషించారు. జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా కొనసా గుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఘటిస్తూ ప్రతిపక్షంగా ప్రజల పక్షాన తెలుగుదేశం పార్టీ పోరాటాలకు సిద్ధమై చేపడుతున్న కార్యచరణను వివరించారు. రానున్న రోజుల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవడం ద్వారా వనగూరే ప్రయోజనాలను కూలంకక్షంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అద్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, ఆయా వార్డుల సమన్వయ కర్తలు, గిరిణేష్, బడుగు మోహన్‌రావు, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## జలగం ప్రసాదరావుకు సాదర స్వాగతం



**తెనాలి, ఆగస్టు 25, ప్రభాత వార్త** : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జలగం వెళంగరావు పెద్ద కుమారుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ పంచాయితీరాజ్‌శాఖ మంత్రి జలగం ప్రసాదరావుకు శుక్రవారం తెనాలిలో స్వాదర స్వాగతం లభించింది. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కార్యాలయానికి వేంచేసిన ప్రసాదరావును ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సుధీర్‌కుమార్, మేకల రవి, కిరణ్‌కుమార్, తదితరులున్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు వినియోగించుకోవడం ప్రతి పౌరుడి హక్కు

### జిల్లా బిజెపి అద్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ

**తెనాలి, ఆగస్టు 23, ప్రభాత వార్త** : రాజ్యాంగం ద్వారా రూపొందించిన ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి పౌరుడు హక్కు అని 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా బిజెపి అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కల్పించే



కార్యచరణలో భాగంగా స్దానిక శివాజీచౌక్‌లో శుక్రవారం బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఓట్ల వెరిఫికేషన్ శిబిరాన్ని నిర్వహించారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటర్ల జాబితాలో నమోదు చేయించుకోవాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా నాయకులు వివరించారు. పట్టణంలో కొత్తగా ఓటర్ల నమోదు ప్రక్రియ ఇంటి పేర్లు మార్పు చేసుకునే విధానం, రెండు ఓట్లు ఉంటే వాటిని తొలగించడం అక్రమ ఓట్లు లేకుండా చూసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అనంతాచార్యులు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నవరపు వేణు, యువమోర్చా అద్యక్షులు మైలా హరికృష్ణ, లీగల్ సెల్ కన్వీనర్ బొల్లిముంత విజయ్‌కుమార్, ఐటిసెల్ కన్వీనర్ వినయ్‌కుమార్, బోయపాటి ఆదిత్య, శిఖా రవీంద్ర, శ్రీనివాసులు, దానబోయిన నరసింహా, కుశల్‌రాజ్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.


# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## నేరాలను ప్రోత్సహిస్తున్న తెదేపా

**రేపల్లె, ఆగస్టు 25, ప్రభాతవార్త** : నేరాలను ప్రోత్సహించేందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రజలను రెచ్చగొడుతున్నారని రాజ్యసభ సభ్యులు, బాపట్ల జిల్లా వైయస్ఆర్‌సిపి అధ్యక్షులు మోపిదేవి వెంకటరమణరావు అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని పెద్దమట్లపూడి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అనుబంధ నాయకులు ఇటీవల కాలంలో దొంగ ఓట్లపై రాదాంతం చేస్తూ ప్రజలను ప్రక్కదారి పట్టించేందుకు నానా యాగి చేస్తున్నారన్నారు. గతంలో కుప్పం నియోజకవర్గంలో 40వేల ఓట్లు దొంగ ఓట్లు చేర్చి వాటి ద్వారా చంద్రబాబునాయుడు గెలుపొందిన విషయం ప్రజలకు తెలియంది కాదన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు దొంగ ఓట్లను తొలగిస్తుంటే ఇదేదో వైసిపి నాయకులు చేస్తున్నట్లు ప్రచారం చేసుకోవటం సిగ్గుమాలిన పనన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి దేనన్నారు. కులాల కుంపట్లు పెడుతూ నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఎవరిపై ఎన్ని కేసులుంటే టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి పదవులు ఇవ్వటం జరుగుతుందని లోకేష్ ప్రకటించటం సిగ్గుమాలిన చర్య అన్నారు. ఎస్సీలకు వైసిపి ప్రభుత్వం ఏమి చేయలేదని టిడిపి అధికారంలో ఉన్నప్పుడే అభివృద్ధి చెందారని మాట్లాడటం సరి కాదన్నారు. టిడిపి అధికారంలో ఉండగా కొద్దిమందికి మాత్రమే ఎస్సీలకు పెన్షన్లు మంజూరు చేశారని ప్రజలకు ఈ విషయం బాహాటంగానే తెలుసన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఏ ఇంటికెళ్ళినా ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలు ప్రతి ఒక్కరికి అందినట్లు చెబుతున్నారని రానున్న రోజుల్లో జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉంటామని వాగ్ధానాలు చేస్తున్నారని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య, మాజీ జెడ్పిటిసి ప్రసాదం వాసుదేవ, జెడ్పిటిసి నర్రా సుబ్బయ్య, మోపిదేవి వెంకట హరినాద్‌బాబు, నాయకులు పాల్గొన్నారు.



## పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలి



**రేపల్లె, ఆగస్టు 25, ప్రభాతవార్త** : స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని రేపల్లె డిఎస్పీ పి.మురళీకృష్ణ అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని నిజాపట్నం పోలీస్‌స్టేషన్‌ను వార్షిక తనిఖీలలో భాగంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఎన్ని కేసులున్నాయి... వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ శంకర్‌రావు, ఎస్సై రమేష్ పాల్గొన్నారు.

## పేద కుటుంబాల్లో వివాహాలకు పెళ్ళి కానుక అందించడం సంతృప్తిగా ఉంది

### మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

**తెనాలి, ఆగస్టు 25, ప్రభాత వార్త** : రాజకీయాలకు అతీతంగా సమాజం పట్ల బాధ్యతగా చేపట్టే సేవా కార్యక్రమాల్లో ఓ సంతృప్తి ఉంటుందని ఆ దిశగా నియోజకవర్గంలో పేద కుటుంబాల్లో వివాహాలకు పెళ్ళి కానుక అందించడం తనకెందో సంతృప్తినిస్తుందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం తెనాలి మండలం కొలకలూరు గ్రామంలోని గుమ్మడి రాజేశ్వరరావు పద్మ దంపతుల కుమార్తె గుమ్మడిదళ నాగలక్ష్మీ వివాహంకు ఆలపాటి రాజేంద్రప్రసాద్ స్వయంగా పెళ్ళి కానుక తాళిబొట్టును, చీర సారెతో అందజేశారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ నియోజవర్గంలో పార్టీలకు అతీతంగా పెళ్ళి కానుక కార్యక్రమం ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమం తనకెందో సంతృప్తినిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొలకలూరు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా 31వ వార్డులో కందుల జీవనాదం పద్మ దంపతుల కుమార్తె తేజశ్వి వివాహానికి ఆలపాటి రాజా అందించే పెళ్ళి కానుక బంగారు ఉంగరాన్ని స్ధానిక పార్టీ నాయకులు వివాహ సమయానికి ముందుగా పెళ్ళి కుమార్తెకు చీరుసారెతో అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెలినేని నగేష్, సుధా, రజనీకాంత్, అశోక్, కొమ్మూరి వెంకటేశ్వర్లు, రాంబాబు, శ్రీనివాస్, ఏసురాజు తదితరులు పాల్గొన్నారు.



## గడప గడపకు కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యల పరిష్కారంపై ఆరా

### ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**తెనాలి, ఆగస్టు 25, ప్రభాత వార్త** : పట్టణ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా 37వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు ఎంత వరకు పరిష్కారమయ్యాయి అనే అంశంపై శుక్రవారం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ 37వ వార్డులోని సచివాయలంలో రీవ్యూ కార్యక్రమాన్ని చేపట్టారు. వార్డులో పర్యటిస్తున్న సమయంలో తన దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరించే విషయంలో అధికారులు తీసుకున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. 37వ వార్డులో వచ్చిన అర్జీలను, వార్డులోని అభివృద్ధి పనులను ఏ మేరకు పూర్తి చేశారో ఆరాతీశారో, పెండింగ్‌లో ఉన్న పనుల త్వరిత గతిన పూర్తి ప్రజలకు ప్రభుత్వం పట్ల నమ్మకాన్ని కలిగించాలని ఎమ్మెల్యే శివకుమార్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్, మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు, సచివాలయ సిబ్బంది, వార్డు కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.



## కొల్లిపరలో భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు



**కొల్లివర, అగస్టు 25 ప్రభాతవార్త:** శ్రావణ శుక్రవారం వరలక్ష్మీవ్రతం పురస్కరించుకుని అమ్మవారి ఆలయాలు మహిళా భక్తులతో కిటకిటలాడాయి. శ్రావణ శుక్రవారం కావటంతో ఇళ్ళల్లో వరలక్ష్మీ వ్రతాలకు సంబంధించి కలశాలను అలంకరించి అమ్మవారికి ఇష్టమైన కలువ పువ్వులు, చామంతులతో ప్రత్యేకంగా అలంకరించి వ్రతాలను ఆచరించారు. అమ్మవారికి ఇష్టమైన 9 రకాల వంటకాలను తయారు చేసి నైవేద్యంగా నివేదించారు. కొందరు ఆలయ ప్రాంగణంలో వరలక్ష్మ వ్రతాలను కొనసాగించారు. అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు గ్రామాల్లోని ఆలయాలను సందర్శించి దర్శనం చేసుకున్నారు. దీనిలో భాగంగా మండల కేంద్రం కొల్లిపర శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధన స్వామి ఆలయం అమ్మవారి దర్శనం కోసం భక్తులతో నిండిపోయింది. ఆలయ ప్రధాన అర్చకులు పరాశరం జగన్నాధాచార్యులు పర్యవేక్షణలో లక్ష్మీదేవి అమ్మవారికి విశేష అలంకరణ చేసారు. సామూహిక అష్టలక్ష్మీ కుంకుమ పూజలు నిర్వహించి, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు చేసారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని సకాలంలో వర్షాలు పడి గ్రామం సుభిక్షంగా ఉండాలని భక్తులు పూజలు చేసారు. అనంతరం భక్తులకు పులిహోర, ప్రసాదం వితరణ గావించారు.

## అంకిత భావంతో పనిచేస్తేనే గుర్తింపు

### తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**కొల్లిపర, అగష్టు 25 ప్రభాతవార్త:** నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అడుగుజాడల్లో నడిచిన శివారెడ్డి వైఎస్సార్ తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అడుగు జాడల్లో కూడా నడుస్తూ పార్టీకి విధేయుడుగా ఉండటంతో శివారెడ్డి సేవలను మెచ్చిన జగన్మోహన్‌రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం హర్షనీయమని శివకుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం కొల్లిపరకు చెందిన జొన్నల శివారెడ్డి వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులు కావటంతో ఆయన స్థానిక నేతలైన కళ్ళం వీరారెడ్డి, కూరపాటి రవిశేఖర్‌రెడ్డి, గుడ్‌విల్ కృష్ణారెడ్డి, మణికంఠరెడ్డి, బ్రహ్మణపల్లి కోటిరెడ్డి లతో కలసి ఎమ్మెల్యే శివకుమార్‌ను కలసి కృతజ్ఞతలు తెలిపారు. శివారెడ్డిని ఎమ్మెల్యే శివకుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ పార్టీల అభివృద్ధికి కార్యకర్తల సంక్షేమానికి కృషి చేసిన నాయకులకు పార్టీలో గుర్తింపు ఉంటుందని అందుకు శివారెడ్డే నిదర్శనమన్నారు. ఈ నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళటంలో శివారెడ్డి అధినేత మన్ననలు పొందారన్నారు. పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న ప్రతి వ్యక్తికి వైకాపాలో సముచిత స్ధానం దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికలలో ప్రతి కార్యకర్త సైనికునిగా పనిచేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీను మంచి మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే శివకుమార్ పేర్కొన్నారు.



## బడుగు,బలహీన వర్గాల అభివృద్ధే తెదేపా లక్ష్యం

### రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి

**కొల్లిపర, అగష్టు 25 ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే టీడీపీ లక్ష్యమని రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి అన్నారు. తెనాలి నియోజకవర్గంలో మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ రేషన్ కార్డు కలిగి 18 సంవత్సరాలు నిండి పెండ్లి చేసుకుంటున్న ఆడబిడ్డకు పెండ్లి కానుకగా బంగారు ఉంగరము లేదా మంగళసూత్రం ఇస్తానని ప్రకటించటంతో శుక్రవారం వల్లభాపురంలో వల్లభాపురం ఆషా అనే పెండ్లి కుమార్తెకు పెండ్లి కానుకగా బంగారు ఉంగరాన్ని టీడీపీ నాయకులు అందజేసారు. ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ పేదలను ఆదుకోవటం కోసమే ప్రధానంగా నియోజకవర్గంలో ఈ కార్యక్రమానికి ఆలపాటి రాజేంద్రప్రసాద్ శ్రీకారం చుట్టారన్నారు. వైకాపా అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు యువగళం పేరుతో లోకేష్ పాదయాత్ర చేపట్టారన్నారు. యువగళం పాదయాత్రకు వచ్చే ప్రజలను చూసి వైకాపా నేతలు గుండెల్లో రైళ్ళు పరుగెత్తుతున్నాయన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఆడబిడ్డలకు జిల్లా పరిధిలో ఉచితంగా బస్సు ప్రయాణం ఉంటుందన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. టీడీపీ పాలనలోనే పేదలకు అన్ని విధాలుగా మౌళిక వసతులు కల్పించటం జరిగిందని దీపం పథకం క్రింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం అన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, టీడీపీ నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి, వి. రమేష్‌రెడ్డి, మున్నంగి చిన సుబ్బారెడ్డి, బొట్టా శ్రీరాములురెడ్డి, లంకిరెడ్డి శేషిరెడ్డి, అవుతు సత్యన్నారాయణరెడ్డి, గుదిబండి బసివిరెడ్డి, వల్లభాపురం కిషోర్, డి. అరుణారావు, వల్లభాపురం మరియమ్మ, పందిపాటి జోషఫ్, వల్లభాపురం పాములు, వల్లభాపురం నాగరాజు, మంచికలపూడి అబ్రహం, బొద్దునాల సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## యడవల్లిలో జనసేన ఆధ్వర్యంలో వైద్యశిబిరం



**చిలకలూరిపేట, ఆగస్టు25, ప్రభాతవార్త:** మండలంలోని యడవల్లి గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్నిఉమ్మడి గుంటూరుజిల్లా జనసేన కార్యదర్శి తోట రాజారమేష్ ముఖ్య అతిధిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జనసేన పార్టీ పనిచేస్తుందని తెలిపారు. పవన్‌కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా యడవల్లి గ్రామ జనసేన పార్టీ నాయకులు రామిశెట్టి రంగా, వేల్పుల పవన్ ఆధ్వర్యంలో ఈ వైద్యశిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. శిబిరంలో 400మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ సుభాని, పఠాన్ ఖదర్‌భాష, షేక్ మునీర్‌హసన్, సాంబ, లీలాకిషోర్, గంగయ్య, స్టీల్ అంజి, పసుపులేటి సాయి, వెంకటేష్, పార్టీ వీరమహిళలు కోటేశ్వరమ్మ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## గార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో తెలుగుభాష దినోత్సవం



**నాదెండ్ల, ఆగస్టు25, ప్రభాతవార్త:** నాదెండ్ల సోషల్‌వెల్ఫేర్ బాలుర హస్టల్‌లో శుక్రవారం జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ( గార్డ్స్) ఆధ్వర్యంలో తెలుగుభాష దినోత్సవం వారోత్సవాలలో భాగంగా 3వరోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. సొసైటీ ఉపాధ్యక్షులు గేరా యాకోబ్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో తెలుగుభాష విశిష్టత గురించి దార్ల బుచ్చిబాబు విద్యార్ధులకు వివరించారు. మధురరమైన తెలుగుభాషను పరిరక్షించుకోవడం ప్రతిఒక్కరి భాధ్యత అన్నారు. ప్రతిరోజు పాఠశాల లేదా హస్టల్ గ్రంధాలయంలో ప్రతిఒక్క విద్యార్ధి ఒక గంట సమయం తెలుగులో ఉన్న కథల పుస్తకాలు చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా 50మంది విద్యార్ధులకు కథల పుస్తకాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది దాసరి చిట్టిబాబు, సభ్యులు షేక్ బాజీ, హస్టల్ వార్డెన్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## సకల సౌభాగ్యాలు అందజేయాలంటూ అమ్మవారిని పూజించిన మహిళలు



**యడ్లపాడు, అగస్టు 25, ప్రభాతవార్త** : మహిళలు తన కుటుంబానికి సకల సౌభాగ్యాలు అందజేయాలంటూ శ్రావణమాసంలో శుక్లపక్ష పూర్ణిమకు ముందుగా వచ్చే శుక్రవారం శ్రీ వరలక్ష్మీ అమ్మవారి వ్రతాన్ని భక్తిశ్రద్దలతో నిర్వహిస్తారు. అమ్మవారికి వివిధరకాల ప్రసాదములు, వస్త్రాలను సమర్పించి అనంతరం ప్రత్యేకపూజలను నిర్వహించారు. పూజ అనంతరం చుట్టు ప్రక్కల మహిళలకు అమ్మవారి ప్రసాదంతోపాటు తోరణాల పంపిణీ చేయటం జరిగింది. అనంతరం పరిసర ప్రాంతాలలోని అమ్మవార్ల దేవాలయాలను దర్శించి పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని అమ్మవార్ల దేవాలయాలకు ఉదయం నుండే మహిళలు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. దేవాలయాలలో మహిళా భక్తుల సంఖ్య బాగా పెరిగింది. మహిళలు ఎవరికి వారు గృహాలలోనే అమ్మవారిని భక్తిశ్రద్దలతో పూజించుకున్నారు. ప్రత్యేకాలంకారాలలో అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు.

## ఘనంగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి తిరునాళ్ల



**యడ్లపాడు, అగస్టు25, ప్రభాతవార్త** : శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయంలో శుక్రవారం స్వామి వారి 31వ తిరుణాల మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలో జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న శ్రీప్రసన్నాంజనేయ స్వామి వారి 31 తిరుణాల సందర్భంగా హోమాలు, ప్రత్యేక పూజలు దంపతుల చేతనిర్వహింపజేశారు. ఉదయం నుండే ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. తిరుణాల సందర్భంగా ప్రత్యేక పూజలతోపాటు విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. రాత్రి పూట వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటుచేయటం జరిగిందని అలయ అర్చకులు పరాంకుశం హనుమాచార్యులు, నిర్వాహకులు డి మల్లిఖార్జునరావు తెలిపారు. కార్యక్రమాలను బోయపాలెం, పార్వతీ పురం గ్రామాలకు చెందిన వారు పర్యవేక్షించారు.

# గణపవరంలో గడప గడపకు మన ప్రభుత్వం



**నాదెండ్ల, ఆగస్టు25, ప్రభాతవార్త:** గణపవరం గ్రామంలో 5వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వ కార ్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రా ష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. ఈ సందర్బంగా మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ నాయకులు కెల్లంపల్లి సుందరరావు, గ్రామానికి చెందిన పార్టీ నాయకులు విడదల రజినికి స్వాగతం పలికారు. అనంతరం 5వ వార్డులో మంత్రి పర్యటిస్తూ గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. అదేవిధంగా ఆ వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుంచి వారికి వచ్చిన లబ్దిని ముద్రించిన బుక్‌లెట్స్‌ను వారికి అందచేశారు. అన్నివిధాల సహాయసహకారాలు అందిస్తున్న జగనన్నకు అండగా ఉండాలని మంత్రి వారిని కోరారు.

# గోపాళంవారిపాలెంలో మహాశక్తిపై ప్రచారం



**చిలకలూరిపేట, ఆగస్టు25, ప్రభాతవార్త:** మండలంలోని గోపాళంవారిపాలెం గ్రామంలో శుక్రవారం మహాశక్తిపై మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలమేరకు తెలుగు మహిళ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా టిడిపి మేనిఫెస్టోలో పొందుపరచిన మహాశక్తి పథకాల గురించి ప్రజలకు ఇంటింటికి తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జరీనాసుల్తానా , నియోజకవర్గ టిడిపి మహిళ అధ్యక్ష, కార్యదర్శులు అమరా రమాదేవి, పోపూరి లక్ష్మి, పట్టణ కార్యదర్శి రాయి పద్మ, నియోజకవర్గ మహిళ కమిటి నాయకులు ఉదయలక్ష్మి, అన్నపురెడ్డి శ్రీలక్ష్మి, బషిరున్, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్విరామంగా కొనసాగుతున్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నక్యాంటిన్ల సేవలు



**చిలకలూరిపేట, ఆగస్టు25, ప్రభాతవార్త:** పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు అన్నక్యాంటిన్లకు పేదలనుంచి, కార్మికులనుంచి విశేష స్పందన లభిస్తుంది. పేదలకోసం , కార్మికులకోసం మాజీమంత్రి ప్రత్తిపాటి తన స్వంత ఖర్చుతో గత 2నెలలుగా పట్టణంలోని గడియారస్థంభం సెంటర్, నరస రావుపేట సెంటర్ వద్ద మొబైల్ అన్నక్యాంటిన్ల ద్వారా నిరుపేదలకు, యాచకులకు, కార్మికులకు ఆకలి తీరుస్తున్నారు. ఎక్కడా రాజీపడకుండా అన్న క్యాంటిన్లలో నాణ్యమైన, రుచికరమైన భోజనాలు సరఫరా చేస్తున్నారు. కాగా శుక్రవారం ఈ రెండు అన్నక్యాంటిన్ల ద్వారా 965మందికి భోజన సదుపాయం కల్పించారు. ఈ క్యాంటిన్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తమ సేవలు అందిస్తున్నారు.

# కావూరులో అమ్మవారి ఆలయంలో మహిళలు ప్రత్యేక పూజలు



**చిలకలూరిపేట, ఆగస్టు25, ప్రభాతవార్త:** మండలంలోని కావూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారికి శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని ఆలయ అర్చకులు ప్రత్యేక అలంకరణ అమ్మవారికి చేసి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ముఖ్య నిర్వాహకులు నాయుడు ఆదినారాయణ ఆధ్వర్యంలో ఈ పూజ కార్యక్రమాలు జరిగాయి. అనంతరం గ్రామానికి చెందిన 100మంది మహిళలు అమ్మవారి ఆలయంలో అమ్మవారి ముందు శుక్రవారం పూజలు వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయకమిటి వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయకమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా పట్టణంలో బిపి మండల్ జయంతి వేడుకలు





**చిలకలూరిపేటటౌన్, ఆగస్టు25, ప్రభాతవార్త:** పట్టణంలో ఓబిసి రిజర్వేషన్ల పితామహుడు బిందేశ్వరి ప్రసాద్‌మండల్ జయంతి వేడుకలను శు క్రవారం పలు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ మహాత్మాజ్యోతిరావుపూలే చైతన్య సేవాసంఘం ఆధ్వర్యంలో బిపి మండల్ 105వ జయంతి సందర్బంగా ఆయన చిత్రపటానికి సంఘసభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఉప్పాల భాస్కరరావు, ఉపాధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ఎపి బిసి సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షులు మద్దుల వెంకటకోటయ్య, సంక్షేమ సంఘ నాయకులు వంకధారి పుల్లయ్య, తెప్పలి కాసులు, గుంజి పద్మ, అవ్వారు అన్నప్ప, ఉండవల్లి కోటేశ్వరరావు పాల్గొని నివాళులు అర్పించారు. అదే విధంగా శ్రీ కృష్ణయాదవ్ అఫిషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (స్కైవోపా)ఆధ ్వర్యంలో బిపి మండల్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్బంగా బిపి మండల్ చిత్రపటాని కి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవాధ్యక్షులు గోరంట్ల నారాయణ, అధ్యక్షులు గోలి భానుప్రకాష్, కార్యదర్శి నర్రా నాగరాజు, సంఘనాయకులు ఉప్పాల భాస్కరరావు, పోటు శ్రీనివాసరావు, ఆరాధ్యుల రామకృష్ణ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. ఎపిబిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్దానిక సంక్షేమ కార్యాలయంలో బిపి మండల్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్బంగా బిపి మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కాకుమాను రమేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి జి శ్రీనివాసరావు, సంఘనాయకులు దామర్ల మనోహర్, సింగరయ్య, డి వెంక ట్రావు, రూపేష్‌గౌడ్, టి కాసులు, కె ఆంజనేయులు, ఎ శ్రీనివాసరావులు పాల్గొన్నారు. జాతీయ బీసి సంక్షేమసంఘం ఆధ్వర్యంలో బిపి మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి సంఘనాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసు పృధ్విసాయి, సంఘసభ్యులు యం వెంకటకోటయ్య, రాచపూడి వెంకట్, కొండ్రముట్ల నాగేశ్వరరావు, ఎపి గిరిజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు బి శ్రీనునాయక్, రాంబాబు నాయక్, తేజ, బిసి నాయకులు చొప్ప వీరు, డి నాగరాజు, బాలు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ సీతారామస్వామి వారి కళ్యాణం

**యడ్లపాడు, అగస్టు 25, ప్రభాతవార్త :** శ్రీ సీతారామస్వామి వారి కళ్యాణ మహోత్సవం శుక్రవారం ఉదయం కన్నుల పండుగగా నిర్వహించారు. మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి 31వ తిరుణాల సందర్భంగా అలయ ప్రాంగణంలో స్వామివారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే స్వామివారికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు హోమాలు, పూర్ణాహుతి గావించారు. కళ్యాణ మహోత్సవంలో దంపతులు పాల్గొని స్వామివారి కళ్యాణం నిర్వహించారు. మహిళలు భారీగా తరలివచ్చి కళ్యాణం తిలకించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణగావించారు. భక్తులకు అన్న సంతర్పణగావించారు. కార్యక్రమాలను అలయ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు స్వయంగా పరిశీలించారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## ఆర్మీ అభ్యర్ధులకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు



**నరసరావుపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త :** ఆర్మీ అభ్యర్ధులకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం వివరాలను రెడ్‌క్రాస్ ప్రతినిధి బత్తుల మురళి తెలిపారు. గడిచిన నాలుగు రోజుల నుండి స్ధానిక సత్తెనపల్లి రోడ్డులోని జిల్లా క్రీడా స్టేడియంలో అగ్నిపథ్‌లో భాగంగా అభ్యర్ధులకు పరీక్షలను ఆర్మీ అధికారులు నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్ ఆదేశాల మేరకు సేవ కార్యక్రమాలను తమ సంస్ద అందిస్తుందని పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాడిన పల్నాడు జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా ఆర్మీ ఉద్యోగాల ఎంపికలు జరుగుతున్నాయని తెలిపారు. వివిధ జిల్లాల నుండి హాజరైన వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అభ్యర్ధులకు భోజన వసతి ఏర్పాటు చేసేందుకు సహాకారం అందిస్తున్న పట్టణంలోని ప్రముఖులకు ఈ సందర్భంగా నిర్వహకులు బత్తుల మురళి తెలిపారు.

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే డా. గోపిరెడ్డి



**రొంపిచర్ల, ఆగస్టు 25 ప్రభాతవార్త :** మండలంలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. బుచ్చిపాపన్నపాలెం గ్రామంలో వివిధ కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన మాట్లాడారు. అదే విధంగా మండల కేంద్రమైన రొంపిచర్లలోని సెంటర్‌లో సరదాగా గ్రామస్తులతో కలిసి మాట్లాడారు. అందరితో కలిసి రోడ్డుపై టీ త్రాగారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ అంశాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధితో పాటు అమలులో ఉన్న పనుల గురించి వివరాలు తీసుకున్నారు. స్దానికుల వ్యక్తిగత సమస్యల పై ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్పందించారు. ఆయన వెంట మండల, గ్రామ వైకాపా నాయకులు ఉన్నారు.

## ఎంపీ విజయసాయి రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన జివి ఆంజనేయులు



**నరసరావుపేట, ఆగస్టు 25 ప్రభాతవార్త :** ఎంపీ విజయసాయి రెడ్డి తెలుగుదేశం పార్టీతో పాటు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు నారా లోకేష్ పై నరసరావుపేట విలేకరుల సమావేశంలో చేసిన వ్యాఖ్యలను శుక్రవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులుతీవ్రంగా ఖండించారు. స్దానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. వైకాపా ఎంపీ విజయసాయి మతి భ్రమించి మాట్లాడుతున్నారని తెలిపారు. ఆయన వాడుతున్న బాష ఆ పార్టీ నీచ సంస్కృతికి నిదర్శనంగా పేర్కొన్నారు. ఆయనకు తమ నాయకులను విమర్శించే స్ధాయి లేదని అన్నారు. విశాఖపట్నంలో వందల ఎకరాల ప్రభుత్వ భూమిని దోచుకున్నారని ఆరోపించారు. పల్నాడు జిల్లా పార్టీ సమీక్ష సమావేశంలో జిల్లాకి గతంలో ఇచ్చిన హామీలు గురించి నాలుగున్నర ఏళ్లు గడిచిన మాట్లాడక పోవటం శోచనీయమని తెలిపారు. జిల్లాలో వైకాపా ఎమ్మెల్యేలు వారి మధ్య ఉన్న అంతర్గత విభేదాల కారణంగా రోడ్డుపై బహిరంగంగా తన్నుకుంటున్నారని ఎంపీ విజయసాయి రెడ్డి ముందు ఆ సంగతి చూసుకోవాలని టిడిపి జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు అన్నారు.

## బస్సు యాత్రను విజయవంతం చేయాలి

### సీపీఐ ఏరియా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి



**కారంపూడి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన బస్సు యాత్రను విజయవంతం చేయాలని సీపీఐ ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం కారంపూడిలోని సీపీఐ ఆదినారాయణ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల కోసం ఎన్నో యేళ్లుగా పోరాటాలు చేస్తున్న పార్టీ సీపీఐ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద, మధ్య తరగతి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. నిత్యావసర సరుకులు, కరెంట్ తదితర చార్జీల పెంచి సామాన్యుడు బతకలేని స్థితికి తీసుకొచ్చారన్నారు. ప్రజలకు అండగా ఉండేందుకే సీపీఐ ఆధ్వర్యాన బస్సు యాత్ర చేపట్టినట్లు చెప్పారు. సెప్టెంబరు 8వ తేదీ వరకు బస్సు యాత్ర జరుగుతుందన్నారు. తిరుపతిలో భహిరంగ సభ ఉంటుందని, నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి షేక్ సైదా, సూరె హనుమంతురావు, ఏకే నాగమణి, లెనిన్‌బాబు, కూరాకుల వెంకటశివయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతోనే పల్లెల్లో ప్రశాంతం

### వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రామిరెడ్డి



**మాచర్ల, ఆగస్టు 25 ప్రభాతవార్త:** ఆధ్యాత్మికతోనే పల్లెల్లో ప్రశాంతత సాధ్యమవుతుందని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దుర్తి మండలంలోని కుండ్లకుంటలో నిర్వహించిన గంగమ్మ తల్లి దేవాలయ రెండో వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో దేవాలయాల నిర్మాణానికి, అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందన్నారు. నియోజకవర్గ పరిధిలో ఎన్నో ఆలయాలను అభివృద్ధి చేసినట్లు గుర్తు చేశారు. కుల, మతాలకు అతీతంగా అన్ని మతాలను గౌరవిస్తూ ప్రార్థనా మందిరాలు, మసీదులు, దేవాలయాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారు. గ్రామస్తులు ప్రతి చిన్న దానికి ఘర్షణలకు పోయి జీవితాలను అంధకారం చేసుకోవద్దని హితవు చెప్పారు. తమ బిడ్డలకు ఉన్నత విద్యను అందించాలన్నారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## 27న అవగాహన...లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా జీవనశైలి మారు ్పలతో మంచి ఆరోగ్యం సాధ్యమా? అన్న అంశంపై సభ ఏర్పాటుచేయబడిందని సంస్థ కార ్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో ఆగస్టు 27 ఆదివారం ఉదయం 11గంటలకు జరిగే సభలో ప్రముఖ డైటీషియన్ ఆర్. భిక్షపతి, ప్రభుత్వ ప్రకృతి వైద్యురాలు డాక్టర్ వాసు చంద్రిక వక్తలుగా వ్యవహరిస్తారన్నారు. ఆరోగ్యాభిలాషులందరూ ఈ ఆరోగ్యసభకు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని అవగాహన సంస్థ విజ ్ఞప్తి చేస్తుంది.

# సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం



**నూజెండ్ల, ఆగస్టు25, ప్రభాతవార్త:** మండలంలోని మృత్యుంజయపురం సచివాలయాన్ని నర్స రావుపేట డిఎల్‌డివో వెంకటరెడ్డి సందర్శించారు. సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలకు అందుబాటులో ఉండి పౌర సేవలను సకాలంలో అందించేందుకు కృషి చేయాలన్నారు. సమయ పాలన పాటించి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి చిట్టిబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయ పున: నిర్మాణంకు రూ. 5లక్షలు విరాళం



**వినుకొండ, ఆగస్టు25, ప్రభాతవార్త:** శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వ రస్వామి ఆలయ పునర్నిర్మాణంకు గుంటూరుకు చెందిన ట్రిబుల్ ఎక్స్ బట్టల సోపుల కంపెనీ అధినేత ప్రముఖ వ్యాపారవేత్త మాణిక్యవేల్ కుటుంబసభ్యులు అందరూ కలిసి రూ. 5లక్షలు విరాళం వినుకొండ పట్టణ అభివృద్ధి సేవా సంఘం సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పెండ్యాల పుల్లారావు, అధ్యక్షులు పులిపాటి రామారావు, సెక్రటరీ జాజుల మాల్యాద్రి, ట్రెజరర్ రెడ్డి నగేష్, వైస్ ఛైర్మన్ గంధం బాలిరెడ్డి, మల్లిఖార్జునరావు, దండు చెన్నయ్య, ములకా రామతులసిరెడ్డి, గజవల్లి నాగపవన్, బాబు, గోవిందునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ భీమా కింద రూ. 10వేలు అందజేత



**నూజెండ్ల, ఆగస్టు25, ప్రభాతవార్త:** మండలంలోని మారెళ్ళవారిపాలెం గ్రామానికి చెందిన బత్తుల అంజమ్మ ఇటీవల మృతి చెందింది. కాగా వైఎస్సార్ భీమా పథకం కింద మట్టి ఖర్చులకు రూ. 10వేలు మృతురాలి తల్లి బత్తుల మంగమ్మకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ మారెళ్ళ కోటేశ్వరమ్మ నాగిరెడ్డి, నూజెండ్ల సొసైటీ ఛైర్‌పర్సన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, పంచాయితీ కార్యదర్శి జానీబాష, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రభాకర్, వైకాపా నాయకులు నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వరలక్ష్మి వత్రం



**వినుకొండ, ఆగస్టు25, ప్రభాతవార్త:** స్థానిక గీతాంజలి సూ ్కల్ నందు వరలక్ష్మి వత్ర పూజ ఘనంగా నిర్వహించారు. అందరికి మంచి జరగాలని పంటలు చక్కగా పండాలని విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని అమ్మవారిని వేడుకున్నారు. ప్రిన్సిపల్ టి. కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులకు భారతీయ సంస్కృతి సాంప్రదాయల పట్ల అవగాహన కల్పించేందుకు స్కూల్ ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులతో సందడిగా కార్యక్రమంలో పాల్గొన్నారు. డైరెక్టర్ వై. లక్ష్మణ కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా పరిశీలన

**గురజాల, ఆగస్టు 25 ప్రభాతవార్త:** బీజేపీ, జనసేన నేతలు కలిసి శుక్రవారం గురజాల మండలంలో ఓటర్ల జాబితాను పరిశీలించారు. ఎటువంటి అవకతవకలు లేకుండా వార్డులను పరిశీలించి చర్చించుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఎక్కలూరి రామకృష్ణ, జనసేన కార్యదర్శి బడిదెల శ్రీనివాసరావు, ఉమ్మడి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీర్ల అంకాళమ్మకు బోనాలు



**కారంపూడి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** పల్నాటి ప్రజల ఆరాధ్యదైవం, కోరిన కోర్కెలు తీర్చే తల్లి పల్నాటి వీర్ల అంకాళమ్మకు శ్రావణమాస బోనాలు శుక్రవారం సమర్పించారు. ప్రతి యేటా శ్రావణమాసంలో వీర్ల అంకాళమ్మకు బోనాలు సమర్పించడం ఆనవాయితి. పట్టణంలోని ఆర్యవైశ్య, కాపు తదితర సామాజిక వర్గాలు వీర్ల అంకాళమ్మకు డప్పు వాయిద్యాలతో బోనాలు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. శ్రావణమాసంలో వర్షాలు సానుకూలంగా పడి పంటలు సమృద్ధిగా పండి వ్యాపారాలు అభివృద్ధి చెందాలని అమ్మవారిని కోరుకున్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

**ప్రతి ఇంటా వరలక్ష్మి వ్రతాలు**

శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా అమ్మవారికి పవిత్రమైన రోజు కావడంతో మహిళలు ప్రతి ఇంటా వరలక్ష్మి దేవి వ్రతాలు జరుపుకున్నారు. భక్తి శ్రద్ధలతో అమ్మవారి ప్రతిమలను అలంకరించి పూజలు నిర్వహించారు.

# ఘనంగా ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు



**కారంపూడి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** కారంపూడి ఎంపీడీవో ఘంటా శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవ వేడుకలు శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా జరిగాయి. కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది కేక్‌ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సత్య ప్రసాద్, పంచాయతీ ఈవో కసిన్యానాయక్, కార్యదర్శులు కాశీవిశ్వనాథం, హైమావతి, రామరాజు, రవీంద్ర పాల్గొన్నారు.

# ఏకపక్షంగా ఓటర్ల పరిశీలన



**కారంపూడి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** ఓటర్ల పరిశీలన బీఎల్‌వోలు ఏకపక్షంగా నిర్వహించారని టీడీపీ మండల నేతలు ఆరోపించారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గత నెల రోజుల నుంచి మండలంలో ఓటర్ల పరిశీలన జరిగిందన్నారు. గత మూడుసార్లు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి టీడీపీ కార్యకర్తలను కూడా బీఎల్‌వోలతో కలుపుకొని ఓటర్ల పరిశీలన చేయాలని కోరామని, అధికారులు అర్హులైన ఓటర్లను తొలగించారని తెలిపారు. బీఎల్‌వోలు వస్తారని చెబుతూ కాలయాపన చేసి అంగన్‌వాడీ కార్యకర్తలను బీఎల్‌వోలుగా నియమించి ఇంట్లో కూర్చొని ఓటర్ల పరిశీలన చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు బాధ్యతని, ప్రజల హక్కులను తహసీల్దార్ కాలరాస్తున్నారని ఆరోపించారు. ఓటర్ల పరిశీలన టీడీపీ నేతలను కలుపుకొని వెళ్లి చేయాలని, లేకుంటే జిల్లా కలెక్టర్, ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్, తండా మస్తాన్‌జాని, కటికల బాలకృష్ణ, కాల్వ పేరయ్య, నాగవరపు రాముడు, కాటంరెడ్డి నాగలక్ష్మి, కాసుల శంకర్ పాల్గొన్నారు.


# తెలుగు సినిమా పతాకం రెపరెపలు: త్రివిక్రమ్ శ్రీనివాస్





అల్లు అర్జున్ సాధించిన ఈ అద్భుతమైన విజయం నాకు నిజంగా ఆశ్చర్యాన్ని కల్గించలేదని, ఆయన జాతీయ అవార్డును కైవసం చేసుకోవటంతోపాటు ఈ ఘనత సాధించిన మొదటి నటుడిగా నిలవటం గర్వంగా ఉందని ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ పేర్కొన్నారు.. అల్లు అర్జున్‌గారిని దగ్గర నుంచి చూసిన వ్యక్తిగా.. పాత్రలకు ప్రాణం పోయటం పట్ల ఆయన చూపే శ్రద్ధాసక్తులు, అసమానమైన అంకితభావం, అభిరుచి స్పష్టంగా తెలుసు అన్నారు. అతని అసాధారమైన ప్రతిభను, నిబద్ధతను గుర్తించే మరిన్ని పురస్కారాలతో అలంకరించబడిన భవిష్యత్తు దగ్గర్లోనే ఉందన్నారు. కమర్షియల్ సినిమా పాటలకు కొత్త అర్థం చెప్పిన దిగ్గజ స్వరకర్త ఎంఎం కీరవాణిగారు ఆర్‌ఆర్‌ఆర్ వంటి స్మారక చిత్రానికి గానూ ఒకే ఏడాది అటు ఆస్కార్, ఇటు జాతీయ పురస్కారం గెలుచుకోవటం అభినందించదగ్గ విషయం అన్నారు. వెండితెరపై ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచిన దృశ్యకావ్యం ఆర్‌ఆర్‌ఆర్‌కి పనిచేసిన ప్రతిసాంకేతిక నిపుణుడికి నా హృదయ పూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు. జాతీయ అవార్డు పొందిన కాలభైరువ, శ్రీనివాస్ మోహన్, ప్రేమ్‌రక్షిత్, కింగ్ సోలమన్‌లకు అభినందనలు అన్నారు. ముఖ్యంగా మన తెలుగు సినిమా కీర్తిని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లి ఎస్‌ఎస్ రాజమౌళి గారికి ధన్యవాదాలు అన్నారు. తమ తొలిచిత్రం ఉప్పెనతో జాతీయ అవార్డును గెలుచుకున్న బుచ్చిబాబు సానా, పంజా వైష్ణవ్‌తేజ్‌లకు నా శుభాకాంక్షలు అన్నారు. అలాగే, నేను ఎంతగానో అభిమానించే గౌరవించే గీత రచయిత చంద్రబోస్ గారు కొండపొలం సినిమాకు గానుజాతీయ అవార్డు అందుకున్నందుకు నా శుభాకాంక్షలు అని తెలిపారు. నా సోదారుడు ఉత్సాహవంతమైన స్వరకర్త దేవిశ్రీ ప్రసాద్ జాతీయ అవార్డు గెలుచుకోవటం నాకు హృదయం సంతోషంతో నిండిన క్షణం అన్నారు. తను మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నానని అన్నారు.

## 'స్కంద' ప్రీరిలీజ్ ఈవెంట్‌కు 'నటసింహ'




రామ్ పోతినేని, శ్రీలీల కాంబినేషన్‌లో బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ మూవీ స్కంద.. ప్రారంభం నుంచి అందరిలో భారీ అంచనాలు ఏర్పరచిన ఈ చిత్రం నుంచి ఇప్పటికే రిలీజైన పోస్టర్లు, రెండు సాంగ్స్ గ్లింప్స్ అందరినీ ఆకట్టుకుంటున్నాయి. సినిమాపై మరింత అంచనాలు పెంచేస్తున్నాయి.. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈమూవీని శ్రీనివాస సిల్వర్‌స్క్రీన్ సంస్థపై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. ఆగస్టు26న స్కంద ట్రైలర్‌ను ప్రీరిలీజ్ థండర్ ఈవెంట్‌లో రిలీజ్ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి నటసింహ నందమూరి బాలకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని మేకర్స్ తెలిపారు. ఈమేరకు ఒక పోస్టర్ ద్వారా ప్రకటించారు. ఈచిత్రం సెప్టెంబర్ 15న పలు భాషల్లో ప్రేక్షకులముందుకు రానుంది.

## 'టైగర్ నాగేశ్వరరావు' ఇంట్రెస్టింగ్ బజ్



మాస్ మహారాజ రవితేజ, నపూర్ సనన్ జంటగా నటిస్తున్న చిత్రం టైగర్ నాగేశ్వరరావు.. దర్శకుడు వంశీ తెరకెక్కిస్తున్నారు. భారీ పాన్‌ఇండియా మూవీగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.. రీసెంట్‌గా ట్రైలర్‌కు బ్లాస్టింగ్ స్పందన వచ్చింది.. ఈచిత్రం బిజినెస్‌పై లేటెస్ట్ బజ్ విన్పిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో రవితేజ కెరీర్‌లోనే హయ్యస్ట్ థియేట్రికల్ బిజినెస్‌ను జరుపుకుంటున్నట్టు తెలుస్తోంది.. ఇప్పటి వరకు రవితేజ చిత్రాలకు రాని భారీ ఫిగర్స్ ఈచిత్రానికి వస్తున్నాయని తెలిసింది. జీవి ప్రకాష్ సంగీతం అందిసున్నారు. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ భారీ బడ్జెట్‌తో ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.

## ఓటిటి ముచ్చట్లు

### స్ట్రీమింగ్‌కు వచ్చేసింది.



పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్, సుప్రీంహీరోసాయిధరమ్‌తేజ్ కాంబినేషన్‌లో దర్శకుడు సముద్రఖని తెరకెక్కించిన చిత్రం 'బ్రో'.. కాలం విలువ తెలియజేస్తూ చేసిన ఈచిత్రం డీసెంట్ హిట్‌గా నిలిచింది. ఇపుడు థియేటర్లలో రన్‌ను కంప్లీట్ చేసుకుంది.. ఫైనల్‌గా శుక్రవారం నుంచి ఓటిటిలో స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. ఈసినిమా స్ట్రీమింగ్ హక్కులు దిగ్గజ ఓటిటి ప్లాట్‌ఫామ్ నెట్‌ప్లిక్స్ సొంతం చేసుకోగా అందులో ఈచిత్రం ఇపుడు పాన్‌ఇండియా భాషల్లో వచ్చేసింది.. ఈచిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన సంగతి తెలిసిందే. కేతికశర్మ హీరోయిన్‌గా నటించింది. థమన్ సంగీతం అందించారు. ఈచిత్రానికి ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాటలు, స్క్రీన్‌ప్లే అందించిన సంగతి తెలిసిందే.

### ఓటిటి పార్టనర్‌ను లాక్‌చేసిన 'గాండీవధారి అర్జున'




మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ హీరోగా యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ సాక్షి వైద్య హీరోయిన్‌గా టాలెంటెడ్ ఫిల్మ్‌మేకర్ దర్శకుడు ప్రవీణ్ సత్తారు తెరకెక్కించిన చిత్రం 'గాండీవధారి అర్జున'.. మరి డీసెంట్ ప్రమోషన్స్ మధ్య రిలీజ్ అయిన ఈచిత్రం తాలూకా థియేట్రికల్ రిలీజ్‌పై క్లారిటీ వచ్చేసింది.. ఈచిత్రం హక్కులు కూడ ప్రముఖ దిగ్గజ ఓటిటి సంస్థ నెట్‌ప్లిక్స్ కొనుగోలు చేసినట్టు కన్ఫర్మ్ అయ్యింది.. థియేటర్లలో చూసిన తర్వాత ఈచిత్రాన్ని నెట్‌ప్లిక్స్ స్ట్రీమ్ చేయనుంది.. ఈ చిత్రంలో నాజర్, విమలారామన్, అలాగే నరైన్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటించారు..

# అందరి కళ్లు.. పుష్ప2 వైపే!



పాన్ ఇండియా ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటించిన రీసెంట్ బిగ్గెస్ట్ మూవీ 'పుష్ప'.. ఎంత పెద్ద హిట్ అయిందో తెలిసిందే.. మెయిన్‌గా పాన్‌ఇండియా వైడ్‌గా అల్లు అర్జున్‌కు ఉంది రియల్ పాన్ ఇండియా క్రేజ్ అని ఈ చిత్రం చాటింది.. ఇందులో అల్లు అర్జున్ ఇచ్చిన సాలిడ్ పెర్ఫామెన్స్‌కు కూడ ఇపుడు ఏకంగా జాతీయస్థాయి పురస్కారం దక్కటం అరుదైన ఘనతగా పేర్కొంటున్నారు. కాగా అల్లు అరుజన్ అభిమానులు మెగా అభిమానులు కూడా ఎంతో ఆనందం వ్యక్తంచేస్తున్నారు.. ఇక నెక్ట్స్ ఇపుడు పుష్ప2పై అందరి కళ్లు పడ్డాయి. ఈసారి పుష్ప2లో అల్లు అర్జున్ మరింత డేరింగ్ స్టెప్స్ తీసుకోగా, ఫస్ట్‌లుక్‌తోనే తాను సెన్సేషన్‌ను క్రియేట్ చేశారు. ఇపుడు పుష్ప బూస్టప్‌తో పుష్ప2పై అంచనాలు మరింతస్థాయిలోకి వెళ్లాయి.. దీంతో ఈసారి పుష్ప2 మోత మాత్రం పాన్‌ఇండియా స్థాయిలో మరోలెవల్‌లో ఉంటుందని అంటున్నారు.రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ భారీఎత్తున నిర్మిస్తోంది. అయితే ప్రసుత్తం వేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈమూవీని 2024 మార్చి 22న పలు భాషల ఆడియెన్స్ ముందుకు తీసుకొచ్చేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారని తెలుస్తోంది. వారు ఈ డేట్‌ను పరిశీలిస్తున్నారని, త్వరలోనే దీపిపై క్లారిటీ ఆఫీషియల్ అనౌన్స్‌మెంట్ కూడ రానుందని తాజాగా బాలీవుడ్ క్రేజ్ టాక్‌గా విన్పిస్తోంది. పుష్ప2: ది రూల్‌ను మొదటి పార్ట్‌కంటే మంచి మరింత అద్భుతంగా దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్నారని తెలిసింది. రిలీజ్ అనంతరం ఈ మూవీ భారీ సక్సెస్ అందుకోవటం ఖాయం అని యూనిట్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

## తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభినందన

జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో తెలుగు చలనచిత్ర పరిశ్రమ అత్యధికంగా అవార్డులు సాధించటం ఒక శుభపరిణామని అధ్యక్షుడు వి.వెంకట రమణారెడ్డి (దిల్‌రాజు), గౌరవ కార్యదర్శులు కెఎల్ దామోదర్‌ప్రసాద్, కె.శివప్రసాదరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహుళ ప్రజాదరణ పొందిన చిత్రం ఆర్‌ఆర్‌ఆర్( నిర్మాత డివివి దానయ్య, దర్శకుడు రాజమౌళి), ఉత్తమ ప్రాంతీయ తెలుగు చిత్రం ఉప్పెన (నిర్మాతలు యలమంచిలి రవిశంకర్, యెర్నేని నవీన్, దర్శకుడు సానా బుచ్చిబాబు), జాతీయ ఉత్తమ నటుడు అల్లు అర్జున్, ఉత్తమ సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్, ఉత్తమ నేపథ్య సంగీతం ఎంఎం కీరవాణి, ఉత్తమ సాహిత్యం చంద్రబోస్, ఉత్తమ గాయకుడు కాలభైరవ, ఉత్తమ స్టంట్ కొరియోగ్రఫీ కింగ్ సొలమన్, ఉత్తమ నృత్యదర్శకుడు ప్రేమ్‌రక్షిత్, ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ వి.శ్రీనివాస మోహన్, ఉత్తమ సినీ విమర్శకుడు పురుషోత్తమాచార్యులు ఈ జాతీయ అవార్డులు పొందిన వారందరికీ తెలుగు చిత్రపరిశ్రమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తోందన్నారు.



## ఆనాడే మెగాస్టార్ చెప్పారు: 'ఉప్పెన' ఆనందం

తాజాగా ఇండియన్ సినిమాలకు సంబంధించి 69వ జాతీయస్థాయి అవార్డుల జాబితాలో తెలుగు చిత్రాలు తమ సత్తాచాటిన సంగతి విదితమే. ఈచిత్రాల్లో విశేషంగా 2021లో వచ్చిన సెన్సేషనల్ హిట్ చిత్రం 'ఉప్పెన' ఉత్తమ చిత్రంగా జాతీయ పురస్కారానికి ఎంపిక కావటం తో యూనిట్‌తోపాటు నిర్మాతలు ఎంతో ఆనందం వ్యక్తంచేస్తున్నారు. ఈ తరుణంలో దర్శకుడు బుచ్చిబాబు సానా ఇంట్రెస్టింగ్ అంశం ఒకటి మెగాస్టార్ చిరంజీవి విషయంలో వెల్లడించారు.. ఈ చిత్రాన్ని మొదట్లో చిరంజీవిగారు చూసిన వెంటనే ఇది కచ్చితంగా జాతీయ అవార్డు అందుకుంటుంది అని చెప్పారని, మళ్లీ ఇపుడు అవార్డు గెలిచాక కాల్ చేసి నేను ఆ రోజు చెప్పాను కదా.. ఉప్పెన జాతీయ అవార్డు అందుకుంటుంది అని.. అలా ఆయన చెప్పినట్టే తమ చిత్రానికి జరగటం ఆనందంగా ఉందని బుచ్చిబాబు వెల్లడించారు.


## దిల్‌రాజుచే 'సిద్ధార్థ్ రాయ్' సాంగ్

టాలీవుడ్‌లోని దాదాపు అందరూ స్టార్‌హీరోలతో పనిచేసిన పాపుల్ చైల్డ్ ఆర్టిస్టు యంగ్ హీరో దీపక్ సరోజ్ 'సిద్ధార్థ రాయ్'తో హీరోగా అరంగేట్రం చేస్తున్నారు. హరీష్ శంకర్, వంశీ పైడిపల్లి వంటి పెద్ద దర్శకుల వద్ద పనిచేసిన యశస్వి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఈచిత్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. అలాగే ఈచిత్రంలోని చెలియా




చాలు ..పాట సూపర్‌హిట్ అయ్యింది.. తాజాగా సిద్ధార్థ్‌రాయ్ నుంచి లైఫ్ ఈజ్ దిస్ బ్యూటిఫుల్ పాటను ప్రముఖ నిర్మాత దిల్‌రాజు లాంచ్ చేశారు. రథన్ ఈపాటను కంపోజ్ చేశారు. శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్, విహాన్, విహిన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్‌నెం1గా జయ అడపాక, ప్రదీప్‌పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

## శివరాజ్‌కమార్ 'ఘోస్ట్' రిలీజ్ డేట్



డాక్టర్ శివరాజ్‌కుమార్ హీరోగా హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిలర్‌గా పాన్‌ఇండియా స్థాయిలో రూపొందుతున్న చిత్రం 'ఘోస్ట్'. కన్నడ బీర్బల్ వంటి బ్లాక్ బస్టర్ అచిత్రాలు రూపొందించి తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న దర్శకుడు శ్రీని ఈచిత్రానికి దర్శకుడు. ప్రముఖ రాజకీయ నాయకుడు, నిర్మాత సందేశ్ నాగరాజ్ తన సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 19న దసరా కానుగా విడుదల చేయనున్నారు. రిలీజ్ డేట్‌ను ఆకట్టుకునే పోస్టర్‌తో అనౌన్స్ చేశారు.శివరాజ్‌కుమార్ గన్‌తో సీరియస్ లుక్‌తో ఉన్న రిలీజ్ డేట్ పోస్టర్ ఘోస్ట్ ఆగమనాన్ని ప్రకటిస్తోంది.. కాగా అక్టోబర్ రెండో వారం నుంచి దేశవ్యాప్తంగా ప్రీమియర్స్ ప్లాన్ చేస్తున్నారు. సెప్టెంబర్ రెండో వారంలో ట్రైలర్ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. అనుపమ్‌ఖేర్, జయరామ్, ప్రశాంత్ నారాయణ్, అర్చన జాయిస్, సత్యప్రకాష్, దత్తన్న ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. అర్జున్ జన్య సంగీతం అందిస్తున్నారు. కన్నడ, తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో అక్టోబర్ 19న దసరా కానుగా ఈ చిత్రం విడుదల కానుంది.

## 'ది కశ్మీర్ ఫైల్స్'కు రెండు జాతీయ అవార్డులు ఆనందంగా ఉంది



69వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో మా 'ది కశ్మీర్ ఫైల్స్'కు రెండు అవార్డులు దక్కినందుకు చాలా ఆనందంగా ఉందని నిర్మాత అభిషేక్ అగర్వాల్ అన్నారు. ఇది ప్రజల సినిమా అన్నారు. ఇవాళ దేశ ప్రజలే ఈ అవార్డును గెలుచుకున్నారని అన్నారు. ఉత్తమ జాతీయ సమగ్రతా చిత్రంగా, ఉత్తమ సహాయనటిగా పల్లవిజోషి అవార్డులు కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి, పల్లవి జోషిగారికి ఈచిత్రం కోసం పనిచేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు అన్నారు. ది కశ్మీర్ ఫైల్స్ ఇది ప్రజల సినిమా అన్నారు. దేశప్రజలకు, కశ్మీర్ పండిట్లకు ఈ పురస్కారాలను అంకితం చేస్తున్నామన్నారు. జాతీయ ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్‌గారు ఎంపికవ్వటం ఆనందంగా ఉందన్నారు. ఆర్‌ఆర్‌ఆర్‌సినిమాకు జాతీయ అవార్డులు, ఉప్పెన, కొండపొలం పాటకి చంద్రబోస్ గారికి అవార్డులు రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్తికేయ2 తర్వాత ప్రస్తుతం మేం నిర్మిస్తున్న టైగర్ నాగేశ్వరరావు చిత్రాన్ని పాన్‌ఇండియస్థాయిలో విడుదల చేస్తున్నామని, పాన్ ఇండియా ఆడియెన్స్‌ను అలరించే కంటెంట్ ఈచిత్రంలో ఉందన్నారు.. అక్టోబర్ 20న విడుదల చేస్తున్నామని తెలిపారు. దీనికి కూడ జాతీయ అవార్డు రావాలని కోరుకుంటున్నామని అన్నారు.

## మోహన్‌లాల్ 'వృషభ' ఫస్ట్‌షెడ్యూల్

మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్, టాలీవుడ్ యంగ్ హీరో రోష్ మేకా ప్రధానపాత్రల్లో నటించిన పాన్‌ఇండియా మూవీ వృషభ. జహ్రాఖాన్, శనయకపూర్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు..కనక్ట్‌మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, ఏవీఎస్ స్టూడియోస్ సంయుక్తంగా ఈసినిమాను నిర్మిస్తున్నారు.. నంద కిశోర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు.. అభిషేక్ వ్యాస్, విశాల్



గుర్నానీ, జహిపరేఖ్ మెహతా, శ్యామ్‌సుందర్, ఏక్తాకపూర్, శోభాకపూర్, వరుణ్ మధూర్, సౌరభ్ మిశ్రాలు నిర్మిస్తున్నారు. ఏకకాలంలో తెలుగు, మలయాళీ భాషల్లో తెరకెక్కిస్తున్న ఈ మూవీని హిందీ, కన్నడ, తమిళ భాషల్లో రిలీజ్ చేయబోతున్నారు. జూన్ 22న రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ అయ్యింది.. ఈ తొలిషెడ్యూల్ చిత్రీకరణ పూర్తయింది.. ఇందులో మోహన్‌లాల్, రోషన్ మేకా, శనయకపూర్,శ్రీకాంత్ మేకా రాగిణి ద్వివేదిపై ప్రధాన సన్నివేశాలను చిత్రీకరించారు. దర్శకుడు నందకిశోర్ మాట్లాడుతూ, అనుకున్న ప్రకారం తొలిషెడ్యూల్ పూర్తయిందన్నారు. రీసెంట్‌గా మైసూర్‌లో చిత్రీకరించిన సన్నివేశ్యాలతో ఈ షెడ్యూల్ కంప్లీట్ అయ్యిందన్నారు. మా ఎంటైర్ ప్రొడక్షన్ టీం ఎంతో కష్టపడి భారీ షెడ్యూల్‌ను పూర్తిచేసిందన్నారు. యాక్షన్స్ సీక్వెన్సులు బెగ్గెస్ట్ యాక్షన్ సీక్వెన్సులుగా అందరినీ అలరిస్తాయన్నారు. తండ్రీ కొడుకల మధ్య వచ్చే హై ఆక్టేన్ ఎమోషనల్ డ్రామాగా వృషభ రాబోతోందని అన్నారు. వచ్చే ఏడాదిలో రిలీజ్ అవుతుందన్నారు. కనెక్ట్ మీడియా, బాలాజీ టెలీఫిల్మ్, ఏవీఎస్ స్టూడియోస్ సంయుక్తగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## శివానికి బర్త్‌డే విషెస్ తెలిపిన టీం



సుహాస్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా అంబాజీపేట మ్యారేజి బ్యాండు.. ఈచిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. ఈసినిమాకు దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తున్నారు. శుక్రవారం హీరోయిన్ శివాని నాగరం బర్త్‌డే సందర్భంగా స్పెషల్ పోస్టర్‌ను యూనిట్ రిలీజ్ చేసింది. ఈచిత్రంలో ఆమె నటిస్తున్న వరలక్ష్మి క్యారెక్టర్ లుక్‌ను ఈ బర్త్‌డే పోస్టర్‌లో రివీల్ చేశారు. వరలక్ష్మి లుక్ చూస్తుంటే ఆమె పాత్ర సినిమాలో పక్కింటి అమ్మాయి క్యారెక్టర్‌లా ఉంటుందని తెలుస్తోంది.. క్యాజువల్ డ్రెస్‌లో ఆమె కాలేజ్‌కు వెళ్తున్నట్టు పోస్టర్‌లో చూపించారు.. హీరో మల్లి లాగే వర లక్ష్మి క్యారెక్టర్ కూడ నాచురల్ ఫీలింగ్ కల్గిస్తోంది. కామెడీ డ్రామాతో ఈచిత్రం తెరకెక్కుతోంది. చిత్రీకరణ తుదిదశలో ఉంది..

# జి20 సదస్సు కోసం ఢిల్లీలో ట్రాఫిక్ ఆంక్షలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** భారత్‌లో వచ్చేనెలలో జరిగే జి20 శిఖరాగ్రసదస్సు కోసం ఇప్పటికే విస్తృత ఏర్పాట్లుజరుగుతున్నాయి. ఇందుకు సంబంధించి ఢిల్లీపోలీస్ యంత్రాంగం కూడా సమగ్ర ప్రణాళికను విడుదలచేసింది. వచ్చేనెల ఎనిమిదవ తేదీనుంచి పదోతేదీవరకూ జరిగే సదస్సు కోసం ప్రత్యేకట్రాఫిక్ మార్గాలు ఏర్పాటుచేసినట్లు ట్రాఫిక్ స్పెషల్ సిపి ఎస్ఎస్‌యాదవ్ వెల్లడించారు. న్యూఢిల్లీప్రాంతంలో పూర్తి ఆంక్షలతోనడుస్తుందని అన్నారు. సదస్సును కొత్తగా నిర్మించిన భారత్ మండపం కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తారు. ఢిల్లీలోని ప్రగతిమైదాన్‌లోనిర్మించిన ఈ కన్వెన్షన్ సెంటర్‌లోనే భారత్ అధ్యక్షతన జి20 సదస్సు జరుగుతుంది. వచ్చేనెల ఏడవ తేదీనుంచి పదవ తేదీ సదస్సు ముగిసేంతవరకూ ఈ ఆంక్షలు ఉంటాయని ఎస్ఎస్ యాదవ్ తెలిపారు. ఢిల్లీ ప్రాంతంలోనివసించేవారు మాత్రం స్వేచ్ఛగా తిరగవచ్చు. ఇతర జిల్లాలనుంచిఢిల్లీకి వచ్చే వారు, లేదా పర్యాటకులు ఆప్రాంతానికి వెళ్లాలంటే అధీకృత హోటల్ బుకింగ్స్‌ను చూపించాల్సి ఉంటుంది. వచ్చేనెల 8,9,10 తేదీల్లో మార్కెట్లకు వెళ్లవద్దని కూడి




పోలీసులు హెచ్చరికలుజారీచేసారు. కార్గోట్రక్కులను ఢిల్లీకి బయటనే మూడురోజులపాటు నిలిపివేస్తామని యాదవ్ చెప్పారు. తూర్పు,పశ్చిమ సరిహద్దు ఎక్స్‌ప్రెస్‌వేలపైకి మళ్లిస్తామని చెప్పారు. అత్యంత ముఖ్యమైనకార్గోను మాత్రం ప్రత్యేకఅనుమతులకింద వదిలిపెడతామన్నారు. అంతర్రాష్ట్ర బస్సు సర్వీసులు కూడా ఢిల్లీలోప్రయాణించవచ్చు. అయితే అత్యవసరసర్వీసులకు నియమించిన వాహనాలపై ఎలాంటి ఆంక్షలు ఉండవు. అంబులెన్స్‌లకు ఆంక్షలు లేవు. మథురారోడ్, భైరాన్ మార్గ్, పురానాలా రోడ్లు పూర్తిగాట్రాఫిక్ నిలిపివేస్తారు. కేవలం అంబులెన్స్‌లు మాత్రమే అనుమతిస్తారు. వాటితోపాటు డిటిసి బస్సులు కూడా రాకపోకలు సాగిస్తాయి. ఈమూడు రోజులపాటు ఢిల్లీలోమార్కెట్లు,మాల్స్ అన్నీ మూతపడతాయి. ఎయిర్ పోర్టు, రైల్వేస్టేషన్లకువెళ్లేవారు ముందుగానే బయలుదేరాల్సి ఉంటుందని, ఎనిమిది, పదితేదీల్లో సమస్యలు ఎదురవుతాయని సూచించారు.

ప్రయాణీకులు ఢిల్లీమెట్రోనే ఉపయోగించుకోడం మేలని, ఢిల్లీ మెట్రో పూర్తి స్థాయిలో పనిచేస్తుం దన్నారు. న్యూఢిల్లీ ఏరియా సుప్రీం కోర్టు, ఖాన్‌మార్కెట్, మండి హౌస్, సెంట్రల్ సెక్రటేరియట్ వంటివాటిలో మాత్రంమూడు రోజులపాటు నిలిపివేస్తారు. అమెరికా అధ్యక్షుడు జిన్‌పింగ్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, కెనడాప్రధాని జస్టిన్‌ట్రుడావు, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌లు కూడా జి20 సద స్సులో పాల్గొంటున్నారు. భారత్‌కు తొమ్మిదవ తేదీ వస్తారు. వారి గౌరవార్థం ఘనంగా విందు ఏర్పాట్లు చేసారు. సెప్టెంబరు పదవ తేదీ మొత్తం అతిథులందరూ కూడా రాజ్‌ఘాట్‌ను సందర్శిస్తారు.

## న్యూజిలాండ్ మాజీ ప్రధానికి సుప్రీం ఝలక్

### 3.9 మిలియన్ డాలర్లు వడ్డీతో చెల్లించాలని తీర్పు



**వెల్లింగ్టన్, ఆగస్టు 25:** న్యూజిలాండ్ మాజీ ప్రధానమంత్రి జెన్నీ షిప్లే తక్షణమే 3.9 మిలియన్ అమెరికా డాలర్ల పరిహారంతోపాటు వడ్డీని కూడా కలిపి చెల్లించాలని దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ఒక నిర్మాణ సంస్థ కూలిన సంఘటనలో మాజీ ప్రధాని షిప్లే పనిచేసిన దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ పరి హారం మొత్తం మాజీ ప్రధాని చెల్లించాలని శుక్రవారం తీర్పును వెలువరించారు. 1997నుంచి 1999వరకూ న్యూజిలాండ్ మొట్టమొదటి మహిళాప్రధానిగా షిప్లే పనిచేసారు. నిర్మాణసంస్థ మెయిన్‌జీల్ కంపెనీకి డైరెక్టర్‌గా ఉన్నారు. 2013లో కంపెనీ దివా లాప్రకటించింది. అంతకు ముందు కొన్నేళ్లనుంచికార్పొరేట్ సంక్షోభం ఎదుర్కొంటున్న కంపెనీ దివాలా ప్రక్రియను ప్రకటించింది. అయితే కంపెనీ లిక్విడేటర్లు షిప్లే ఇతర డైరెక్టర్లు రిచర్డ్ యాన్, క్లైవ్ టిల్బీ, పీటర్ గ్రామ్‌లపై అభియోగాలునమోదుచేసారు. కంపెనీ రుణదాతలకు భారీ నష్టం కలిగించింది,కంపెనీని నష్టదిశగా తీసుకెళ్లారని అభియోగాలు నమోదుచేసింది. అలాగే రుణాలు కూడా సక్రమంగా చెల్లిం చలేదని తేల్చారు. ఈ అభియోగాలపై సుప్రీంకోర్టుఏకీభవించింది. నలుగురు డైరెక్టర్లు మైన్‌జీల్ రుణదాతలకు 39.8 న్యూజిలాండ్ డాలర్లను వడ్డీతో సహా చెల్లించాలని ఆదేశించింది. డైరెక్టర్లలో ఒకరయిన యాన్ ఒక్కరే ఇందుకు బాధ్యులని మొత్తం పరిహారం ఆయనే మాజీ ప్రధానితోకలిసి చెల్లించాలని టిల్బీ, గ్రామ్స్ రుణాలు కేవలం 6.6 మిలియన్ న్యూజిలాండ్ డాలర్లు మాత్రమేనని అన్నారు. లిక్విడేటర్లలో ఒకరయిన ఆండ్రూ మెక్కేమాట్లాడుతూ సుప్రీంనిర్ణయాన్ని స్వాగతి స్తున్నట్లు చెప్పారు. డైరెక్టర్లు వారి బాధ్యతలను ఉల్లంఘించారని అందువల్లనే కోర్టు మందలించిందన్నారు.

## ఎన్‌సిపిలో చీలికే లేదు..పవార్ ఆసక్తికర వ్యాఖ్యలు



**ముంబై, ఆగస్టు 25:** ఎన్‌సిపిలో చీలిక వ్యవహారం ఇటీవల మహారాష్ట్ర రాజకీయాలను కుదిపేసింది. తన బాబాయ్, ఎన్‌సిపి అధినేత శరద్ పవార్‌పై అసమ్మతి వ్యక్తం చేసిన అజిత్ పవార్, తన వర్గం నేతలతో కలిసి బిజెపి ప్రభుత్వంలో చేరారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా శరద్ పవార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్‌సిపిలో చీలిక వార్తలను తోసిపుచ్చారు. 'మెజార్టీ సభ్యులేమీ బయటకు వెళ్లిపోలేదుగా. కొందరు వ్యక్తులు భిన్నమైన వైఖరి తీసుకున్నారు. ప్రజాస్వామ్యంలో అందుకు వీలుంది. ఇదేం చీలిక కాదు' అని శరద్ పవార్ వ్యాఖ్యా నించారు. పార్టీ మొత్తం కలిసే ఉందని, బిజెపితో ఎలాంటి పొత్తు ఉండదంటూ పవార్ కుమార్తె సుప్రియా సూలే స్పందించారు. 'మా అధ్యక్షుడు శరద్ పవార్. జయంత్ పాటిల్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు. దీనికే మేం కట్టుబడి ఉన్నాం. ఆయన భిన్నమైన వైఖరి తీసుకున్నారు. అది పార్టీ నిబంధనలకు వ్యతిరేకం. దీనిపై మేం అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేశాం. స్పీకర్ స్పందన కోసం ఎదురుచూస్తున్నాం' అని అన్నారు. అజిత్ బిజెపి ప్రభుత్వంలో చేరినప్పటికీ, ఆయన తన బాబాయ్‌తో వరుసగా సమావేశం అవుతున్నారు. దీంతో మహారాష్ట్ర రాజకీయాల్లో అనేక ఊహా గానాలు వ్యక్తం అవుతున్నాయి. శరద్‌పవార్ బిజెపితో జట్టు కడతారనే వార్తలు కూడా వినిపి స్తున్నాయి. వాటిని శరద్ పవార్ ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతున్నారు.

## తొమ్మిదేళ్ల సంస్కరణలతో శరవేగంగా భారత్ అభివృద్ధి


### ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** గతంలోప్రభుత్వాలు చేపట్టిన సంస్కరణలు తప్పుల తడకలతో ఉన్నాయని, గడచిన తొమ్మిదేళ్లకాలంలో సవ్యదిశలో సంస్కరణలు జరుగుతున్నందువల్లనే భారత్ శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశంగా ప్రపంచదేశాలను ఆకర్షిస్తోందన్నారు. కనీసం కొవిడ్ మహమ్మారి కాలంలో కూడా ప్రభుత్వం సంస్కరణలను నిలిపివేయలేదని బి20 సదస్సులో పాల్గొనిప్రసంగిస్తూ చెప్పారు. దేశీయంగా పెట్టుబడులు గరిష్టంగా ఉన్నాయని, తొలిత్రైమాసికంలో డిడిపి గణాంకాలు త్వరలోనే విడుదలవుతాయన్నారు. ఎవ్వరికీ లీక్ ఉండదని, అయితే తొలిత్రైమాసికగణాంకాలు మంచిస్థాయిలోనే ఉంటాయని సీతారామన్ చెప్పారు. గతంలోకూడా సంస్కరణలు వచ్చాయని, వాటి ఫలితాలు లోపభూయిష్టంగా ఉన్నాయని అన్నారు. సంస్కరణలను తెచ్చి అమలుచేయడం అవకాశంగా కాకుండా సవాల్‌గా స్వీకరించి అమలుచేసామని నిర్మలా సీతారామన్




చెప్పారు. కొవిడ్ మహమ్మారి మొత్తంప్రపంచాన్నే దెబ్బతీసిన అంశాన్ని గుర్తుచేసారు. భారత్‌మాత్రం పెట్టుబడులు, ఆరోగ్యం, విద్యారంగాలపైనే ప్రాధాన్యతనిచ్చి పనిచేసిందన్నారు. ఎప్పటికీ ఈ మూడురంగాలపైనే తమ ప్రభుత్వం కీలకంగాపనిచేస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య వ్యవస్థలు దెబ్బతింటున్నాయని, అగ్రరాజ్యాల్లో పెట్టిన పెట్టుబడులకు రిటర్నులు లేవని అన్నారు. ద్రవ్యోల్బణం కట్టడికి ప్రభుత్వ రాబడులు పెంచామని స్థిరమైన విధానాలవల్లనే పెట్టుబడులు మరింతపెరిగాయన్నారు. పన్నుల పెంపుద్వారా రాబడులు పెంచాలన్న ఆలోచన తమకు లేదన్నారు. రేట్లపెంపు అనేది ద్రవ్యోల్బణం కట్టడికి మాత్రమే ఉపకరిస్తుందని, సరఫరాచెయిన్‌ఉ విఘాతం కలుగుతుందన్నారు. అందువల్ల ద్రవ్యోల్బణం పరిష్కారానికి పూర్తి పరిష్కారం ఇవ్వలేమని అయితే కట్టడిచేయగలమన్నారు. భారతీయ రిజర్వుబ్యాంకు ఆరుపర్యాయాలు రేట్లను పెంచిందని, సుమారుగా 250 బేసిస్‌పాయింట్లు పెంచిందని అన్నారు. గత ఏడాది మేనెలనుంచి ఈఏడాది ఏప్రిల్‌వరకూ రేట్లుపెంచిందని, తుదివిడతగా యధాతథ స్థితిని ప్రకటించిందని గుర్తుచేసారు. మూడురోజుల బి20 సదస్సు శుక్రవారం ప్రారంభం అయింది. బిజినెస్ 20 లేదా బి20 అనేది జి20 దేశాల్లో ఒక వేదికగా పనిచేస్తోంది. 2010లోనే ఈబి20ని ఏర్పాటుచేసారు. వచ్చేనెలలోనే జి20 సదస్సు జరగబోతోంది.

## అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అరెస్టు, విడుదల



**వాషింగ్టన్, ఆగస్టు 25:** అగ్రరాజ్యం అమెరికాలో సంచలన ఘటన చోటు చేసు కుంది. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అరెస్టు అయ్యారు. 2020 నాటి అమెరికా అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి ఎన్నికల్లో రిగ్గింగ్, కుట్ర అభియోగాలపై ట్రంప్‌ను అరెస్టు చేశారు. భారీ భద్రత మధ్య ట్రంప్ అట్లాంటా ఫుల్‌టన్ కౌంటీ జైలు వద్ద లొంగిపోయారు. వివరాల్లో వెళితే, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2020లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో జోక్యం, కుట్ర తదితర కేసులు ఆయనపై నమోదయ్యాయి. దక్షిణాది రాష్ట్రంలో ప్రయత్నించారని ఆరోపణలు న్నాయి. కాగా ట్రంప్‌పై 13 రకాల అభియోగాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులకు లొంగిపోవాల్సి ఉంది. ఈ క్రమంలో గురువారం అంటే భారత కాలమా నం ప్రకారం శుక్రవారం జార్జియా జైల్ వద్ద పోలీసుల ఎదుట లొంగిపోయారు. అయితే ఇప్పటికే ఆయన స్వయంగా ఫుల్టన్ కౌంటీ జైలుకు వెళ్లి లొంగిపోయి రెండు లక్షల డాలర్ల విలువైన బాండ్‌ను సమర్పించి బెయిల్ తీసుకొనేందుకు అట్లాంటా ఫుల్టన్ కౌంటీ డిస్ట్రిక్‌ట అటార్నీ ఫాని విల్లీస్ అనుమతించారు. దీంతో ఆ ప్రక్రియను పూర్తి చేసేందుకు ట్రంప్ జైలుకు వెళ్లారు. కాగా ట్రంప్‌పై నమోదైన నాలుగు క్రిమినల్ కేసుల్లో ఇదొకటి. ట్రంప్ జైలులో 20 నిమిషాలు గడిపారు. అనంతరం బెయిల్‌పై బయటకొచ్చారు. ఇదిలాఉండగా, ఇలాంటి కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొం టున్న వ్యక్తులు తమంతట తాముగా పోలీసుల ఎదుట లొంగిపోయినా దాన్ని అరెస్టు కిందే పరిగణిస్తారు. కొన్ని రోజుల కిందట కూడా 2020 ఎన్నికలకు సంబం ధించిన కేసులోనే ట్రంప్ అరెస్టయ్యారు. అయితే ఈ ఆరోపణలన్నీ అవాస్తవాలని, తాను ఏ తప్పు చేయలేదని ట్రంప్ వెల్లడించారు. బెయిల్ పొందిన అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇది నిజంగా అమెరికాకు విచారకరమైన రోజు, ఇది ఎప్పటికీ జరగకూడదు అంటూ కామెంట్స్ చేశారు.

# బ్యాడ్మింటన్ ఆడుతుంటే బెయిల్ ఎందుకు?

### లాలూకు బెయిల్‌పై సుప్రీంలో సిబిఐ


**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** దాణా కుంభకోణం కేసులో ఆర్జేడీ అధ్యక్షుడు బీహార్‌మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్‌యాదవ్‌కు మంజూరయిన బెయిల్‌ను సవాల్‌చేస్తూ కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ దాఖలుచేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణచేపట్టింది. లాలూ తరపు న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఆయన ఇటీవలే కిడ్నీ మార్పిడి చేయించుకున్నారని అనారోగ్యంతో ఉన్న వ్యక్తిని తిరిగి జైల్లోకి పంపేందుకు సిబిఐ కుట్రచేస్తోందని వాదించారు. దీనిపై సిబిఐ తరపు న్యాయవాదిస్పందిస్తూ ఇటీవల లాలూ బ్యాడ్మింటన్ ఆడిన విడియోలు వైరల్ అయ్యాయని, ఒకవేళ ఆయన అనారోగ్యంతో ఉంటే బ్యాడ్మింటన్ ఎలా ఆడతారని ప్రశ్నించారు. అంతేకాకుండా పలు రాజకీయ కార్యక్రమాలకు కూడా ఆయన హాజరైన అంశాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. లాలూప్రసాద్‌యాదవ్ జైలుశిక్షనుంచి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన బెయిల్‌ను రద్దుచేయాలని సుప్రీంకోర్టుకు విన్నవించారు. వాదనలు విన్న ధర్మాసనం దీనిపై కౌంటర్ దాఖలుచేయాల్సిందిగా లాలూ తరపు న్యాయవాదినిఆదేశించింది. తదుపరి విచారణను అక్టోబరు 17కి వాయిదావేసింది. దాణా కుంభకోణానికి సంబంధించిన పలు కేసుల్లో జైలుశిక్షపడిన లాలూ ప్రస్తుతం బెయిల్‌పై బయటే ఉన్న అంశం తెలిసిందే. అనారోగ్యకారణాల రీత్యా జార్ఖండ్ హైకోర్టుఆయనకు బెయిల్‌మంజూరు చేసింది జైలునుంచి విడుదలయిన లాలూ గత ఏడాది డిసెంబరులో సింగపూర్‌లో కిడ్నీమార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆయన కుమార్తె రోహిణి తండ్రికి కిడ్నీ దానంచేసారు. ఆ ఆపరేషన్ తర్వాత లాలూ కోలుకున్నారు. ఇటీవల విపక్షాల ఉమ్మడి కూటమి సమావేశంలోకూడా పాల్గొన్నారు. ఈక్రమంలోనే ఆయనకు బెయిల్‌ను సవాల్‌చేస్తూ సిబిఐ సుప్రీంను ఆశ్రయించింది. 1996లో బీహార్‌లో దాణా కుంభకోణం వెలుగులోకి వచ్చింది. మొత్తం 950 కోట్లకు సంబంధించిన ఈ వ్యవహారంలో అప్పు డు ముఖ్యమంత్రిగా ఉన్న లాలూ ప్రసాద్‌యాదవ్ దుమ్కా, దేవ్‌గడ్, చాయ్ బాసా



ట్రెజరీలనుంచి అక్ర మంగా నగదు ఉపసంహరించారనే ఆరోపణలు వచ్చాయి. 1991 నుంచి 1996 వరకూ పలు దఫాల్లో విత్‌డ్రా చేసినట్లు అభియోగాలురావడంతో ఆయనపై మొత్తం ఐదు కేసులునమోదయ్యాయి. ఈ ఐదు కేసుల్లోను ఆయన దోషిగా తేలారు. తొలినాలుగు కేసుల్లో మొత్తంగా 14 ఏళ్ల జైలుశిక్షపడగా నకిలీబిల్లులు చూపించి దోరండా ట్రెజరీనుంచి 139.50కోట్లు విత్‌డ్రాచేసారన్న చివ రికేసులో సిబిఐ న్యాయస్థానం ఐదేళ్లజైలుశిక్ష వేసింది. ఈకేసుల్లో మూడేళ్లకుపైగా జైలుశిక్ష అనుభవించిన లాలూ అనారోగ్యకా రణాలతో బెయిల్‌పై విడుదలయ్యారు.

## మోడీ-జిన్‌పింగ్ సంభాషణపై చైనా రాజకీయం


**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ సమావేశాల సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోడీ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కొంతసేపు మాట్లాడుకున్నారు. వాస్తవానికి వీరిద్దరి మధ్య ద్వైపాక్షిక భేటీ జరిగే అవకాశాలున్నట్లు వార్తలు వచ్చినా అది జరగలేదు. ఈ క్రమంలోనే చర్చల విషయంలో భారత్‌పై చైనా నోరుపారేసు కుంది. ఢిల్లీ అభ్యర్థన మేరకే బ్రిక్స్ సదస్సులో మోడీ-జిన్‌పింగ్ సంభాషించు కున్నట్లు ఆరోపించింది. అయితే చైనా వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. మోడీ-జిన్‌పింగ్ సంభాషణపై చైనా విదేశాంగ శాఖ శుక్రవారం మాట్లాడుతూ, 'భారత్ అభ్యర్థన మేరకే బ్రిక్స్ సమా వేశాల సందర్భంగా అధ్యక్షుడు జిన్‌పింగ్ మోడీతో ద్వైపాక్షిక అంశాలపై మాట్లాడారు' అని తెలిపారు. కాగా చైనా ఆరోపణలపై భారత్ ఆగ్రహం వ్యక్తంచేసింది. 'భారత్‌తో ద్వైపాక్షిక సమావేశం కోసం చైనానే కోరింది. ఆ అభ్యర్థన పెండింగ్‌లో ఉంది. అయితే బ్రిక్స్ దేశాల అధినేతల సంయుక్త మీడియా సమావేశం అనంతరం మోడీ, జిన్‌పింగ్ అనధికారికంగా మాట్లాడుకున్నారు' అని కేంద్ర ప్రభుత్వవర్గాలు శుక్రవారం వెల్లడించాయి. గురు వారం బ్రిక్స్ సదస్సు వేదిక వద్దకు వెళ్లేటప్పుడూ మోడీ, జిన్‌పింగ్ మాట్లాడుకున్నారరు. మీడి యా సమావేశం పూర్తయిన తర్వాత కూడా వీరిద్దరూ కొంతసేపు క్లుప్తంగా సంభాషించుకున్నారు. సరిహద్దుల్లో శాంతిని నెలకొల్పుదామని, తూర్పు లఢఖ్‌లో వాస్తవాధీన రేఖ వెంట ఉన్న సమస్యలను పరిష్కరించుకుందామని, అప్పుడే రెండు దేశాల మధ్య సాధారణ పరిస్థితులు నెలకొంటాయని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు ప్రధాని నరేంద్రమోడీ స్పష్టం చేశారు. గతేడాది నవంబరులో జీ-20 సదస్సు తర్వాత వారిద్దరు మాట్లాడుకోవడం మళ్లీ ఇప్పుడే. ఇదిలా ఉండగా, గల్వాన్ లోయలో ఘర్షణలు, తూర్పు లఢఖ్‌లో ప్రతిష్టంభనతో ఇరు దేశాల సంబం ధాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలోనే సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకునేందుకు ఇటీవల రెండు దేశాల మధ్య 19వ సారి కార్ప్స్ కమాండ్ స్థాయి చర్చలు జరిగాయి. ఈ భేటీలో అనేక అంశాలపై ఇరు దేశాల అధి కారులు సుదీర్ఘంగా చర్చించారని, ఇరు వైపుల సానుకూలవాతావరణం కనిపిం చిందని భారత విదేశాంగశాఖ వెల్లడించింది.



## ర్యాగింగ్ నియంత్రణకు సాయం చేయండి

### ఇస్రోకు పశ్చిమ బెంగాల్ గవర్నర్ విజ్ఞప్తి


**కోల్‌కతా, ఆగస్టు 25:** విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌పై నిషేధం ఉన్నప్పటికీ కొన్ని చోట్ల ఇది కొనసాగుతూనే ఉంది. యేటా ఎంతో మంది విద్యార్థులు ర్యాగింగ్ రక్కసికి బలైపోతున్నారు. దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నప్పటికీ పెద్దగా ప్రయోజనం ఉండడం లేదు. ఈ క్రమంలోనే ర్యాగింగ్‌కు అడ్డుకట్ట వేసేందుకు అవసరమైన సాంకేతికతను గుర్తించేందుకు సాయం చేయాలని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు పశ్చిమ బెంగాల్ గవర్నర్ సివి ఆనంద్ బోస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఇస్రోకు ఆయన లేఖ రాసినట్లు రాజ్‌భవన్ ఒక ప్రకటనలో తెలిపింది. కొద్దిరోజుల క్రితం పశ్చిమబెంగాల్‌లోని జాదవ్‌పుర్ విశ్వవిద్యాలయంలో స్వప్నదీప్ అనే డిగ్రీ విద్యార్థి అనుమానాస్పద రీతిలో మృతి చెందాడు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు స్వప్నదీప్ మృతికి సీనియర్ల వేధింపులే కారణమని తేల్చారు. ఈ మృతిపై యూనివ ర్సిటీ ఛాన్స్ లర్ ఆనంద్ బోస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ



క్రమంలోనే ర్యాగింగ్‌ను అడ్డుకునేందుకు సాం కేతిక సాయం అందించాలని ఇస్రోను కోరారు. మరోవైపు ర్యాగింగ్‌ను అడ్డుకునేందుకు హైదరాబాద్‌కు చెందిన సంస్థతో గవర్నర్ సంప్రదింపులు జరుపుతున్నట్లు రాజ్‌భవన్ తెలిపింది. ఈ సంస్థ సాయంతో విడియో అనలిటిక్స్, ఇమేజ్ మ్యాచింగ్, ఆటోమేటిక్ టార్గెట్ రికగ్నిషన్, రిమోట్ సెన్సింగ్ క్యాపబిలిటీ ఫీచర్లతో సాంకేతికతను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపింది. ఇవి ర్యాగింగ్ నియంత్రణకు దోహదపడతాయని భావిస్తున్నారు.


## క్రిమియాలోకి అడుగుపెట్టిన ఉక్రెయిన్ దళాలు!

**కివ్, ఆగస్టు 25:** రష్యాతో జరుగుతున్న యుద్ధంలో ఉక్రెయిన్ దళాలు ఇటీవల క్రిమియా తీరంలోకి అడుగుపెట్టాయి. అక్కడ ఉన్న ముఖ్యమైన రష్యా స్థావరాలపై దాడులుచేశాయి. ఈ విషయాన్ని ఓ పత్రిక వద్ద ఉక్రెయిన్ అధికారులు అంగీకరించారు. క్రిమియా పశ్చిమ తీరంలోని ఒలెన్విక, మయాక్ ప్రాంతాల్లో తమ దేశ నౌకాదళంతో కలిసి ప్రత్యేక దళాలు దాడులు చేశాయని చెప్పారు. 'ఆపరేషన్ పూర్తి చేసే క్రమంలో మా ఉక్రెయిన్ దళాలు ఆక్రమణదారులతో పోరాడాయి. ఈ క్రమంలో ప్రత్యర్థులు భారీగా పరికరాలు, దళాలను కోల్పోయారు' అని ఉక్రెయిన్ డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ పేర్కొంది. అంతేకాకుండా తమ దళాలు అక్కడ ఉక్రెయిన్ పతాకాన్ని ఎగురవేశాయని వివరించింది. రష్యాపై ఎదురుదాడులు మొదలుపెట్టిన నాటి నుంచి తాజాగా చేపట్టిన ఆపరేషనే అత్యంత కఠినమైందని నిపుణులు చెబుతున్నారు. క్రిమియా పశ్చిమ ప్రాంతంలోని కేప్ తర్ఖాన్‌కుట్ వద్ద గగనతలం ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో అత్యంత కఠినంగా ఉంటుంది. ఇటీవల అక్కడే ఉక్రెయిన్ ఒక ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థను ధ్వంసం చేసింది. అంతేకాకుండా మయాక్ ప్రాంతంలో రష్యాకు చెందిన రేడియో ఇంజినీరింగ్ రెజిమెంట్ వద్ద కూడా దాడి జరిగినట్లు తెలుస్తోంది. ఇక్కడ అత్యంత శక్తిమంతమైన రాడార్



కేంద్రం ఉంది. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం రబ్బర్ బోట్లలో వచ్చిన 10 మంది వ్యక్తులు, క్యాంప్ సైట్‌పై భారీగా కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. తాజాగా రష్యా మిలటరీ బ్లాగ్ కూడా కేప్ తర్ఖాన్‌కుట్ తీరంలోకి ఉక్రెయిన్‌కు చెందిన సాబోటాజ్ అండ్ రికానసెన్స్ బృందం వచ్చిందని పేర్కొంది. ఇక్కడ ఆపరేషన్ తర్వాత ఆ బృందం ఒడెస్సా దిశగా వెళ్లిపోయిందని తెలిపింది. మరోవైపు దొనెట్స్క్ పీపుల్స్ రిపబ్లిక్‌కు చెందిన మిలిషియా బృందం కూడా ఈ దాడిని ధ్రువీకరించింది. రష్యా దళాలు వీటిని తిప్పికొట్టాయని, దాదాపు 20 మంది వరకు మరణించారని పేర్కొంది. ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ ఈ దాడులకు సంబంధించిన చాలా విడియోలను ఇప్పటికే విడుదల చేసింది. వీటిల్లో కొందరు ఉక్రెయిన్ సైనికులు బోట్లలో వెళుతూ రష్యా జెట్‌పై యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ క్షిపణిని ప్రయోగిస్తున్నట్లు ఇందులో కనిపిస్తోంది.

## జి 20 సదస్సుకు పుతిన్ దూరం : భారత్‌కు రావడం లేదన్న రష్యా



**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** వచ్చే నెలలో జరగబోయే జి20 దేశాధినేత సదస్సుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వ్యక్తిగతంగా హాజరుకావడంలేదు. ఈ విషయాన్ని ఆ దేశ అధ్యక్ష భవనం క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ శుక్రవారం ధృవీకరించారు. జి20 సదస్సు కోసం అధ్యక్షుడు భారత్‌లో పర్యటించేందుకు ఎలాంటి ప్రణాళికలు లేవు. ప్రస్తుతం మా దృష్టంతా ప్రత్యేక సైనిక చర్య పైనే అని దిమిత్రి వెల్లడించారు. ఈ యేడాది జి20 బృందానికి భారత్ అధ్యక్షత వహిస్తున్న విషయం తెలిసిందే. సెప్టెంబరు 9,10 తేదీల్లో ఢిల్లీ వేదికగా జి 20 దేశాధినేతల సదస్సు జరగనుంది. ఈ సమావేశానికి పుతిన్ వ్యక్తిగతంగా హాజరయ్యే అవకాశాలున్నాయని గతంలో వార్తలు వచ్చాయి. తాజాగా దీనిపై రష్యా స్పష్టతనిచ్చింది. అయితే ఈ సదస్సులో ఆయన వర్చువల్‌గా పాల్గొంటారా? లేదా? అన్నదానిపై తర్వాత నిర్ణయం తీసుకుంటామని పెస్కోవ్ తెలిపారు. ఇటీవల దక్షిణాఫ్రికాలోని జొహెన్నెస్‌బర్గ్‌లో బ్రిక్స్ సదస్సుకు కూడా పుతిన్ హాజరు కాలేదు. ఆయన తరఫున రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్‌బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొన్నారు. గత యేడా దికి పైగా ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యను సాగిస్తున్న నేపథ్యంలో పుతిన్‌పై అనేక కేసులు నమోదయ్యాయి. ఉక్రెయిన్‌లోని పిల్లలను రష్యా అపహరించుకుపోయిందన్న ఆరోపణలపై ఈ యేడాది మార్చిలో అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు పుతిన్‌పై అరెస్టు వారెంట్ జారీ చేసింది. దీంతో ఆయన విదేశాలకు వెళితే అరెస్టయ్యే ముప్పు ఉంది. ఐసిసి సభ్యదేశంగా ఉన్న దక్షిణాఫ్రికా ఒకవేళ పుతిన్ తమ దేశానికి వస్తే ఆయనను అరెస్టు చేయాల్సి ఉంటుంది. ఈ కారణం వల్లనే ఆయన బ్రిక్స్ సదస్సుకు హాజరు కాలేదు. కాగా గతేడాది ఇండోనేషియాలో జరిగిన జి20 సదస్సుకు కూడా పుతిన్ గైర్హాజరయ్యారు.


## మెహబూబాముఫ్తీ తనయ ఇల్తిజా ముఫ్తీకి పదేళ్ల రెగ్యులర్ పాస్‌పోర్టు

**శ్రీనగర్, ఆగస్టు 25:** జమ్మూకాశ్మీర్ పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పిడిపి) అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ కూతురు ఇల్తిజాముఫ్తీకి పదేళ్లపాటు చెల్లుబాటయ్యేలా రెగ్యులర్ పాస్‌పోర్టు మంజూరయ్యింది. ఈ మేరకు సంబంధిత అధికారులు శుక్రవారం శ్రీనగర్‌లో తెలిపారు. అయితే జమ్మూకాశ్మీర్ హైకోర్టును తాజా పిటిషన్‌తో ఇల్తిజాముఫ్తీ ఆశ్రయించిన నెల రోజులకుపైగా గడిచిన తర్వాతనే ఆమెకు రెగ్యులర్ పాస్‌పోర్టు జారీ అయ్యింది. తాను ఏ దేశంలోనైనా పర్యటించేందుకు వీలుగా ఎలాంటి అడ్డంకులు లేకుండా తన పాస్‌పోర్టు వ్యవధిని పొడిగించడంలో జోక్యం చేసుకోవాల్సిందిగా కోరుతూ ఇల్తిజాముఫ్తీ జమ్మూకాశ్మీర్ హైకోర్టులో తాజాగా పిటిషన్ దాఖలు చేశారు. దాంతో ఇల్తిజా ముఫ్తీని తమ కార్యాలయానికి ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి పిలిపించి ఆమెకు పదేళ్లపాటు చెల్లుబాటయ్యేలా రెగ్యులర్ పాస్ పోర్టును అందజేశారని సదరు కార్యాలయ అధికారి తెలిపారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్ (యుఎఇ)లో ఉన్నత చదువుల నిమిత్తం



ఇల్తిజాముఫ్తీ(35)కి ఇంతకుముందు మూడేళ్ల కాలవ్య వధితో కూడిన పాస్ పోర్టు జారీ అయింది. అదికూడా తాను ఉన్నత చదువుల నిమిత్తం వెళ్తున్న యుఎఇకి మాత్రమే చెల్లు బాటు అయ్యే 2023 ఏప్రిల్ 5నుంచి 2025 ఏప్రిల్ 4వరకు పాస్‌పోర్టు జారీ అయ్యింది. తొలుత తాను ప్రయాణ పత్రాల కోసం దాఖలుచేసిన దరఖా స్తును తొలుత ఆమోదించకపోవడంతో పాస్‌పోర్టు కోసం ఇల్తిజాముఫ్తీ గత ఫిబ్రవరి నెలలోనే హైకోర్టును ఆశ్రయించారు. తన పాస్‌పోర్టు గడువు జనవరి 2కు మాత్రమే వుండడంతో తాజా పాస్‌పోర్టు కోసం గత యేడాది జూన్ 8న చాలా ముందుగానే ఆమె దరఖాస్తు చేసుకున్నారు. ఇల్తిజాముఫ్తీ తల్లి పిడిపి అధ్యక్షురాలు మెహబూబాముఫ్తీ జమ్మూకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రిగా సేవలందించిన విషయం విదితమే.

## తొలి చర్చతోనే మార్మోగిన వివేక్ పేరు..




**వాషింగ్టన్, ఆగస్టు 25:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం కోసం పోటీ పడుతున్న నేతల మధ్య తొలి బహిరంగ చర్చ వాడీవేడీగా జరిగిన విషయం విదితమే. రిపబ్లికన్ పార్టీ తరపున మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా మొత్తం 8మంది అభ్యర్థులు పోటీ పడుతుండగా, ఆరుగురు బుధవారం జరగిన ప్రాథమిక బహిరంగ చర్చలో పాల్గొన్నారు. ఆ ఆరుగురిలో ఇద్దరు భారత సంతతి నేతలు ఉన్నారు. ఒకరు నిక్కీ హేలీ కాగా, మరొకరు వివేక్ రామస్వామి. ఈ చర్చ అనంతరం వివేక్ పేరు మారుమోగింది. అలాగే ఆయనకు అందే విరాళాల మొత్తంలోనూ పెరుగుదల నమోదైందని కూడా కథనాలు వెల్లడించాయి. తొలి బహిరంగ చర్చ తర్వాత వివేక్‌కు పెరిగిన ప్రజాదరణ విరాళాల రూపంలో కనిపించింది. వివేక్ రామస్వామి ప్రచార బృందం వెల్లడించిన వివరాల ప్రకారం, చర్చ ముగిసిన గంటలోనే ఆయన 4.5 లక్షల డాలర్ల అంటే భారత్ రూపాయల్లో 3.7 కోట్లను విరాళాలుగా అందుకున్నారని చెప్పారు. అమెరికా మాజీ అధ్యక్షుడు, మరో అభ్యర్థి ట్రంప్ గైర్హాజరీలో రిపబ్లిక్ చర్చలో వివేక్ కీలకంగా నిలిచారని కూడా వెల్లడించింది. చర్చ అనంతరం జరిగిన సర్వేలో 28శాతం మంది ఆయన ప్రదర్శన బెస్ట్ అన్నారు. 27శాతం మంది ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిసాంటిస్‌కు మద్దతుగా నిలవగా, మాజీ ఉపాధ్యక్షుడు మైక్‌పెన్స్‌కు 13శాతం మంది, నిక్కీ హేలీకి 7శాతం మంది అనుకూలంగా ఓటేశారు. అలాగే గూగుల్‌లో ఎక్కువగా వెతికిన నేతల్లో వివేక్ ముందు వరుసలో ఉండగా, ఆయన తర్వాతి స్థానంలో హేలీ ఉన్నారు. ఆయన అందరి దృష్టిని ఆకర్షించారని కూడా ఒక నివేదిక వెల్లడించింది. అలాగే చర్చ అనంతరం మీడియాతో మాట్లాడుతూ వివేక్ ఎంత ధీమాగా కనిపించారు. అభ్యర్థిత్వ రేసులో ట్రంప్, తాను మాత్రమే మిగులుతామని జోస్యం చెప్పారు. అలాగే చర్చావేదికపై ట్రంప్‌ను కొనియాడారు.

## మణిపూర్ సిబిఐ కేసులు ఇక అసోంలో విచారణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** మణిపూర్ హింసాత్మక ఘటనలకు సంబంధించి సిబిఐ దర్యాప్తు చేస్తోన్న కేసులను భారత సర్వోన్నత న్యాయస్థానం అసోంకు బదిలీ చేసింది. ఇక నుంచి ఈ కేసుల విచారణ అసోంలోనే కొనసాగనుందని తెలిపింది. ఇందుకోసం ఒకరు లేదా అంతకంటే ఎక్కువ న్యాయమూర్తులను ఎంపిక చేయాలని గువాహటి హైకోర్టుకు సూచించింది. మణిపూర్ హింసపై నమోదైన కేసులను స్థానికంగా కాకుండా పొరుగురాష్ట్రంలో విచారించాలని కేంద్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు సుప్రీంకోర్టు ఈ నిర్ణం తీసుకుంది. మణిపూర్‌కు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివైచంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తాజాగా మరోసారి విచారణ చేపట్టింది. సిబిఐ దర్యాప్తు క్రమంలో నిందితులను కోర్టుముందు హాజరు పరచడం, రిమాండు, జ్యుడీషియల్ కస్టడీ వంటివి ఇక నుంచి గువాహటిలో కేటాయించిన కోర్టు నుంచి ఆన్‌లైన్‌లోనే జరుగుతాయని పేర్కొంది. ఒకవేళ జ్యుడీషియల్ కస్టడీ విధిస్తే మాత్రం రవాణా ఇబ్బందుల దృష్ట్యా దాన్ని మణిపుర్‌లోనే జరిగేలా చేస్తామని తెలిపింది. ఈ కేసులతో సంబంధమున్న బాధి తులు, సాక్షులతోపాటు ఇతరులు ఎవరైనా ఆన్‌లైన్‌లో ఇష్టం లేకుంటే నేరుగా గువాహటిలోని కోర్టు ముందు హాజరు కావచ్చని తెలిపింది. సిబిఐ కేసుల విచారణ సజావుగా సాగేందుకు వీలుగా ఇంటర్నెట్ సేవలను సమ కూర్చాలని మణిపూర్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది.

## దేశంలోనే తొలిసారి అల్పాహార పథకం: వడ్డించిన సిఎం స్టాలిన్

**నాగపట్టణం, ఆగస్టు 25:** తమిళనాడులోని ప్రభుత్వ పాఠశాలల్లో 'ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని' సిఎం స్టాలిన్ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న బాలబాలికలకు మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం అల్పాహారం కూడా అందించే విధంగా ఈ పథకాన్ని తీసుకొచ్చారు. దేశంలోనే విద్యార్థులకు పాఠశాలల్లో అల్పాహారం అందిస్తున్న తొలి రాష్ట్రం తమిళనాడే కావడం విశేషం. నాగపట్టణం జిల్లాలోని తిరుక్కువళై ప్రాథమిక పాఠశాలలో ఈ స్కీం రెండో విడతను ప్రారంభించినన సిఎం స్టాలిన్, చిన్నారులకు అందించే అల్పాహారాన్ని దగ్గరుండి పరిశీలించారు. అనంతరం పిల్లలకు స్వయంగా బ్రేక్‌ఫాస్ట్ వడ్డించిన ముఖ్యమంత్రి తాను కూడా చిన్నారులతో కలిసి అల్పాహారం తిన్నారు. చెన్నైలో స్టాలిన్ కుమారుడు, రాష్ట్రమంత్రి ఉదయనిధి ఈ పథకాన్ని ప్రారంభించారు. వాస్తవానికి ఈ పథకాన్ని గతేడాది సెప్టెంబరులోనే



ప్రకటించిన స్టాలిన్ సర్కారు, ప్రయోగాత్మకంగా 1545 పాఠశాలల్లో ఇప్పటికే అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆకలి బాధలు లేకుండా పిల్లలు పాఠశా లలకు హాజరయ్యేలా చూడడంతో పాటు, వారిలో తీవ్ర ప్రభావం చూపుతున్న రక్తహీనతను బాగా తగ్గించడం, పోషకాహార స్థితిని మెరుగుపర్చడం, పాఠశాలల్లో విద్యా ర్థుల హాజరు పెంచడం వంటి లక్ష్యాలతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ పథకం విజయవం తమవడంతో ఇప్పుడు శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా 31,008 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు దీన్ని విస్తరించారు. ఈ స్కూళ్లలో మొత్తం 15,75,900 మంది పిల్లలు విద్యనభ్య సిస్తున్నారు. వీరందరికీ ఇప్పుడు ఈ అల్పాహార పథకం అందు బాటులోకి వచ్చింది.

# సత్ఫలితాలను ఇస్తున్న కోర్టు ట్రయల్ మానిటరింగ్ విధానం

## - అద్దంకి స్టేషన్ పరిధిలో హత్య కేసులో నిరూపితమైన వాస్తవం

## - నిందితులలో నలుగురికి యాజ్జీవం, 6గురికి కఠిన కారగార శిక్ష

### - ఎస్‌పి వకుల్‌జిందాల్ వెల్లడి

**అద్దంకి, ఆగష్టు 25, ప్రభాతవార్త :** బాపట్ల జిల్లాలో ఎస్.పి. వకుల్‌జిందాల్ నేతృత్వంలో కోర్టులో ట్రైయిల్‌లో వున్న కేసుల విషయంలో మానటరింగ్ విధానం సత్ఫలితాలు ఇస్తుంది. ఈ విషయమై జిల్లా ఎస్.పి. వకుల్ జిందాల్ పత్రికలకు విడదల చేసిన ప్రకటనలో ప్రత్యేకంగా వెల్లడించారు. అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య సంఘటనలో విచారణ అనంతరం 10మంది నిందితులలో నలుగురికి యాజ్జీవం, 6గురికి కఠిన కారగార శిక్షలు పడటమే కోర్టు ట్రైయిల్ మానటరింగ్ విధానానికి నిదర్శమని ఎస్.పి. వెల్లడించారు.



అప్పటలో సంచనం రేకిత్తించిన పేరాయపాలెం హత్య కేసులో ఒంగోలు 8వ ఎడిజె కోర్టు న్యాయమూర్తి ఈ సంచనం తీర్పును ఇచ్చినట్లు ఎస్‌పి వెల్లడించారు. ఈ కేసులో శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకున్న, కోర్టు మానటరింగ్ సిబ్బందికి ఎస్.పి. వకుల్‌జిందాల్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. 2009 ఎఫ్రియల్ 23, అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల సందర్బంగా పేరాయపాలెం గ్రామంలో చోటు చేసుకున్న గొడవలో చెన్నుపాటి రమేష్‌పై అదే గ్రామానికి చెందిన ప్రత్యర్ధి పార్టీకి చెందిన వారు జె.సత్యనారాయణ, జె. శ్రీను, జె. నాగేశ్వరరావు, ఎం. రామాంజనేయులు, కె. వెంకటేశ్వర్లు, సిహెచ్ చిన్న శ్రీనివాసరావు, ఎ. నెల్సన్‌రావు, పి. శ్రీనివాసరావు, వి. శ్రీనివాసరావు, వి. సుబ్బారావులు ముకుమ్మడిగా చేసిన దాడిలో బలమైన గాయాలు అయ్యి, మృతిచెందగా, ఈ సంఘటనపై అప్పటి దర్శి డిఎస్‌పి నజీర్ అహ్మద్, దర్యాప్తు అధికారిగా వ్యవహరించి, ఎఫ్రియల్ 28న నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించినట్లు ఆయన వెల్లడించారు. అయితే చీరాల డిఎస్‌పి పర్యవేక్షణలో అద్దంకి సి.ఐ. రమేష్‌బాబు, కోర్టు మానటరింగ్ టీమ్ ఎల్‌వి సుధీర్‌లు సాక్షులను సరైయన పద్దతిలో సాక్ష్య చెప్పేవిధంగా సిద్దం చేసి, వాదోప వాదాలలో సాక్షులు స్దిరంగా వుండేలా వ్యవహరించినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి అదేశాల మేరకు కోర్టు ట్రైయిల్ మానటరింగ్ విధానం సత్ఫలితాలను ఇస్తున్నట్లు కూడ ఎస్.పి. పెర్కొన్నారు. ఈకేసులో 10మంది నిందితులలో 4గురికి యాజ్జీవం, 6గురికి మూడేళ్ళపాటు కఠిన కారగార శిక్ష విధించినట్లు ఎస్.పి. వెల్లడించారు. ఆనాడు కేసు దర్యాప్తు చేసిన ప్రస్తుతం మానటరింగ్‌లో పనిచేసిన సిబ్బందిని ఎస్.పి. అభినందించారు.



# జగన్‌కు ఓటమి భయం పట్టుకుంది

## టిడిపి సానుభూతి ఓట్ల తొలగింపు

## ఓట్ల అక్రమాలపై సమగ్ర విచారణ చేయాలి

## గొట్టిపాటి డిమాండ్

**అద్దంకి, ఆగష్టు 25, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుల ఓట్లను తొలగించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. శుక్రవారం అద్దంకిమండలంలోని మైలవరం గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్బంగా ఓటర్ల సవరణలో చోటు చేసుకున్న సంఘటనలను, గ్రామస్థులు, టిడిపి సానుభూతిపరులు, నాయకులు ఎమ్మెల్యే రవికుమార్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఓట్ల దొంగలు పడ్డారని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఉల్లంగిస్తూ అధికారం వైసిపి పార్టీ పలు అక్రమాలకు పాల్పడుతుందని, ఎమ్మెల్యే అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అన్‌లైన్‌లో చేసిన దరఖాస్తుల విచారణను తక్షణమే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేసారు. టిడిపి సానుభూతి పరుల ఓట్లను తొలగించేందుకు అధికారపార్టీ అడ్డదారులు తొక్కుతుందన్నారు. ఓట్ల ఆక్రమాలపై సమగ్ర విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఓట్ల తొలగింపు విషయం తన దృష్టికి వచ్చిందని, ఈ పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా వుందని, ఎపిలో ఓట్ల దొంగలు వున్నారని ఆ దొంగలు ఎప్పుడైనా మీ ఓట్లను తొలగించేందుకు కుట్రలు చేస్తున్న నేపద్యంలో ప్రజలు అప్రమత్తంగా వుండి ఎప్పటికప్పుడు ఓటర్ల జాబితాను సరిచూసు కోవాలని ఎమ్మెల్యే సూచించారు. జగన్‌రెడ్డికి వ్యవస్థలను దుర్విని యోగం చేయడం ఆలవాటుగా మారిందని, ఈ నేపద్యంలో ఆయనకు రానున్న ఎన్నికలలో ఓటమి భయం పట్టుకుని, ఆనేక అక్రమాలకు పాల్పడుతున్నారని గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా సున్న డోర్‌నెంబర్‌తో దొంగ ఓట్లను చెర్పిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. 2024లో ఈ దొంగ ఓట్లతో అధికారంలోకి రావాలని, ప్రజల నెత్తిన కూర్చోవాలని కుట్రలు చేస్తుందన్నారు. సెప్టెంబర్ 7వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింట ఓటర్ల వెరిఫికేషన్ జరుగుతుందని అయితే బిఎల్‌ఓలు ఇంటింటికి వెళ్ళి పూర్తిస్థాయిలో పరిశీలన చేయలేదని, అధికార పార్టీ నేతల ఇళ్ళలో కూర్చుని, ఇష్టారాజ్యంగా అన్‌లైన్‌లో ఓటర్ల నమోదు చేసారన్నారు. చనిపోయిన వారి ఓట్లు తొలగించక పోగా, దొంగ ఓట్లును నమోదు చేసారని దీనితోపాటు ఒక బూత్‌నుండి మరొక బూత్‌కు ఓట్లను బదలాయిస్తున్నారని తద్వారా యదేచ్ఛకగా అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. దొంగ ఓట్ల వ్యవహారంపై న్యాయపోరాటం చేస్తామని, ఏ గెజిటెడ్ అధికారి సంతకంతో ఓట్లు చేర్చిరో ఎవరి ప్రలోభంతో అధికారి దొంగ ఓట్లు నమోదు సహకించారో తదితర విషయాలను సేకరించడం జరిగిందన్నారు. అర్హుల ఓట్ల తొలగింపు అనర్హులకు ఓటు హక్కు కల్పించడం లాంటి విషయంలో వుద్దేశ్యపూర్వకంగా తప్పులు చేసే ఏ అధికారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేసారు.



# బెర్కాడియా సంస్థతో గీతం ఎంఒయు

**విశాఖపట్నం, ఆగస్టు 25, ప్రభాతవార్త** అమెరికా మెక్సికో, కెనడా, యూరప్ ఆషియా దేశాలలో అతిపెద్ద రియల్‌ఎస్టేట్ ఫైనాన్స్ కంపెనీలలో ఒకటైన బెర్కాడియా సంస్థతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శుక్రవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈమేరకు గీతం అకడమిక్ ప్రొవైస్ ఛాన్సలర్ జయశంకర్ వారియర్ సమక్షంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ మరియు బెర్కాడియా సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సుదీప్తో ముఖర్జి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు ఎంఒయులో భాగంగా గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ మరియు గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యార్ధులకు ఇంటర్న్‌షిప్‌లు, ప్రాంగన నియామకాలలో సహకారంతో పాటు నిపుణులతో ప్రసంగాలను ఏర్పాటు చేయనున్నారు. అధ్యాపకులకు ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా గీతం అకడమిక్ ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్ మాట్లాడుతూ విద్యాలయాలకు పరిశ్రమలకు మధ్య మెరుగైన సంబంధాల ద్వారా యువతో నైపుణ్యం పెరుగుతుందన్నారు. గీతం విశ్వవిద్యాలయం ఇప్పటికే పలు పరిశ్రమలతో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యార్ధులతో బెర్కాడియా సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సుదీప్తో ముఖర్జి కార్యక్రమాన్ని నిర్వహించారు గీతం కెరార్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ వంశీ కిరణ్ సోమయాజుల పాల్గొన్నారు.

# రాష్ట్రం జగన్ కంచుకోట

## దీపికను భారీ మెజార్టీతో గెలిపించండి

## వైఎస్సార్సీ కార్యాలయం ప్రారంభోత్సవంలో మంత్రి పెద్దిరెడ్డి

**హిందూపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త :** హిందూపురం వైసిపి అసెంబ్లీ అభ్యర్థి దీపికమ్మను రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాయలసీమ రీజనల్ కో ఆర్డినేటర్, విద్యుత్‌శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. రెండు నెలల క్రితం హిందూపురం పార్టీ ఇన్‌చార్జ్‌గా దీపికావేణును అధిష్టానం నియమించిన క్రమంలో ఆధునిక హంగులతో భారీ వ్యయంతో ఏర్పాటు చేసిన పార్టీ నియోజకవర్గం కార్యాలయాన్ని మంత్రి శుక్రవారం రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించి దీపిక, ఆమె భర్త గుడ్డంపల్లి వేణురెడ్డికి మంత్రి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగసభలో జ్యోతిప్రజ్వలన చేశారు. వైసిపి నేతలు చల్లాపల్లి బాబురెడ్డి, గుడ్డంపల్లి వేణురెడ్డి సారథ్యంలో జరిగిన సభలో పార్టీ ఇన్‌చార్జ్ దీపిక ప్రారంభోత్సవ ఉపన్యాసం చేశారు. పెద్దాయన మంత్రి పెద్దిరెడ్డి ఆశీస్సులతో హిందూపురంలో రానున్న ఎన్నికల్లో వైనాట్ 175 అని పిలుపునిచ్చిన మన అన్న జగనన్న నినాదాన్ని నెరవేర్చేందుకు హిందూపురాన్ని గెలుచుకుని జగనన్న అడ్డా అని నిరూపిస్తామన్నారు. టిడిపికి ఇదే మా సవాల్ అంటూ ఆమె హెచ్చరించారు. చలివెందుల పంచాయతీ ఎన్నికల్లో గెలిచి లాంచనంగా వైసిపి జైత్రయాత్రను ప్రారంభించిందిన అభివర్ణించారు. సభావేదిక నిర్వహణ సీనియర్ కౌన్సిలర్ శివకుమార్ నిర్వహించారు. భారీ ఎత్తున వచ్చిన నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ హిందూపురం ఎవరి కంచుకోట కాదని ఆంధ్రప్రదేశ్ అంతా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కంచుకోట అని మంత్రి స్పష్టం చేశారు. రానున్న ఆరు ఏడు నెలల్లో ఎన్నికలు రానున్నాయని హిందూపురంలో వేర్వేరుగా వున్న వైసిపి నాయకులు ఐక్యమై ఒకవేదికపై రావడం సిఎం ఉద్దేశ్యాన్ని నెరవేర్చేందుకు వైసిపిని గెలిపించుకుంటామని చెప్పడం చాలా సంతోషంగా వుందన్నారు. కుప్పంపై సిఎం దృష్టి పెట్టాక 90 శాతం స్థానిక సంస్థల ఎన్నికల స్థానాలను వైసిపి గెలుచుకుందని గుర్తు చేశారు. అక్కడ ఎమ్మెల్యే స్థానాన్ని కూడా గెలుస్తామన్నారు. హిందూపురం స్థానాన్ని గెలిచి తీరాలని క్యాడర్‌కు పిలుపునిచ్చారు. కరోనా సమయంలో హైదరాబాద్‌లో చంద్రబాబు, బాలకృష్ణ పరిమితమయ్యారని అయితే వాలంటీర్లు ప్రాణాలు పనంగా పెట్టి సేవలు చేస్తే సంస్కారహీనంగా బాబు మాట్లాడుతున్నారని విమర్శించారు. హిందూపురంలో ఈ రోజు నాయకులు వైసిపిని గెలిపించుకుంటామని చెప్పిన విధంగా మాటపై నిలబడి ఐక్యతతో దానికి నెరవేర్చాలని హితవు పలికారు. ఈ ప్రాంతం, కుటుంబాల అభివృద్ధికి నా సహకారం ఎల్లప్పుడు వుంటుందని హామి ఇచ్చారు. అంతకుముందు ఏపి ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్, సీనియర్ నేత కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మధుమతిరెడ్డి, చైర్‌పర్సన్ ఇంద్రజలు మాట్లాడారు. ఇన్‌చార్జ్ దీపికను గెలిపించి అసెంబ్లీకి పంపుతామని నాయకులు హామి ఇవ్వడం విశేషం. అనంతరం చలివెందుల పంచాయతీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీచేసిన రవీంద్రారెడ్డి తన మద్దతుదారులతో వైసిపిలో చేరగా మంత్రి సాదరంగా ఆహ్వానించారు. అదేవిధంగా పలు గ్రామాలు, వార్డుల నుండి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శంకర్‌నారాయణ, ఎంపి మాధవ్, జెడ్‌పిచైర్‌పర్సన్ గిరిజమ్మ, ఎంఎల్‌సి మంగమ్మ, కదిరి, మడకశిర ఎమ్మెల్యేలు సిద్ధారెడ్డి, తిప్పేస్వామి, కురుబ, వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్లు కోటిబాబు, పొగాకు రామచంద్ర, మున్సిపల్‌వైస్‌చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, కొల్లకుంట ఆనంద్‌రెడ్డి, కొటిపి హనుమంతరెడ్డి, చిలమత్తూరు ఎంపిపి పురుషోత్తంరెడ్డి, శ్రీరామిరెడ్డి, సిపిసి సాదిక్, ఆర్‌కె ఖలీల్, ప్రశాంత్‌గౌడ్, ఎల్‌ఐసి రవీంద్రుడు, కౌన్సిలర్లు ఆసిఫుల్లా, నాగరాజు, మద్దన జయప్ప, ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, స్పంచులు, మండలాల కన్వీనర్లు, కార్యకర్తలు,పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



దీపికావేణుకు స్వీట్ తినిపిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

# వరలక్ష్మిగా వరాలిచ్చే కనకదుర్గమ్మ

**ఇంద్రకీలాద్రి, ఆగష్టు 25, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం శ్రీ వరలక్ష్మిదేవి అలంకారములో శ్రీ కనకదుర్గమ్మ దర్శనమిచ్చింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక కుంకుమ పూజలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. అలాగే సెప్టెంబరు 8న నాలుగవ శుక్రవారం సందర్భంగా నిర్వహించబోయే వరలక్ష్మి వ్రతాలు ఆర్జిత మరియు ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతములు మహారాజ మండపం, 6వ అంతస్థులో రూ.1500/లు రుసుముతో ఆర్జిత సేవగా ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు, ఆర్జిత సేవానంతరం ఉదయం 9.30 నుండి 11.30 వరకు నిర్వహించబబడతాయి. ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొనువారు సెప్టెంబరు 3 నుండి 5 వరకు దేవస్థానంలో టోల్ ఫ్రీ కేంద్రంలో ఆధార్ కార్డుతో వచ్చి రిజిష్టేషన్ చేయించుకొనవలసినదిగా ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.



అలంకరించిన ఆలయ అంతర్భాగం



# వరలక్ష్మి వ్రతం ఏర్పాట్లపై అసంతృప్తి

**తిరుచానూరు, ఆగష్టు 25, ప్రభాతవార్త :** శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో శుక్రవారం జరిగిన వరలక్ష్మి వ్రతానికి వచ్చిన భక్తులు అసహనం వ్యక్తం చేశారు. వ్రతానికి ఎక్కువగా, టిటిడి ఉద్యోగులతో పాటు, పలు విభాగాల, ఉద్యోగులు సిబ్బంది కుటుంబ సభ్యులతో కలిసి ఎక్కువగా వచ్చారు. అయితే వివిఐపిల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గేటు వద్ద విజిలెన్స్ సిబ్బందితో ఎక్కువగా వాగ్వాదం చోటుచేసుకుంది. జేఈవో సైతం వెళ్ళడానికి వీలులేదంటు హుకుం జారీ చేసి మాట్లాడడం అందరినీ నివ్వెర పర్చింది. నువ్వు ఉద్యోగి కాబట్టి నిన్ను మాత్రమే పంపిస్తాం, ఇష్టమైతే వెళ్ళు లేకపోతే లేదు అని అవమానకరంగా, కరాకండీగా చెప్పడంతో కుటుంబ సభ్యుల ముందు అవమానకరంగా వ్యవహరించారంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. వివిఐపిలు, ఉన్నతాధికారులు మాత్రం కుటుంబ సభ్యులతో, వారికి కావాల్సిన వారికి రాచ మర్యాదలు చేస్తున్నారు. ఏమిటని ప్రశ్నిచడం గమనార్హం. అంతా మా ఇష్టం అన్నట్లు అధికారుల సేవలో తరిస్తూ అమ్మవారి భక్తులకు మాత్రం గతంలో ఎప్పుడు లేని విధంగా, అడుగడుగనా ఆంక్షలు విధించి, చుక్కలు చూపించారని, మహిళా భక్తులు, స్థానికులు, ఆలయ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతోపవిత్రమైన వరలక్ష్మి వ్రతం రోజు బంగారు చీరలో అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన పలువురు టిటిడి అధికారుల తీరుతో దర్శనం కాకుండానే వెనుతిరిగి వెళ్తూ ఇక సామాన్య భక్తుల పరిస్థితి ఏమిటి అని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ మధ్య కొత్తగా వచ్చిన డిప్యూటీ ఈవో తాను చెప్పిందే వేదం చేసిందే శాసనం అంటూ అధికారులను సైతం లెక్క చేయకుండా, ఇష్టారాజ్యంగా, సరైన అవగాహన లేకపోవడంతో ఏర్పాట్లు చేయడంలో టిటిడి విఫలం అయ్యింది అనడంలో అతిశయోక్తి లేదు. గతంలో ఎప్పుడు లేని విధంగా, అడుగడుగనా ఆంక్షలు విధించారని, మహిళ భక్తులు, స్థానికులు, ఆలయ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# యువకునిపై గ్రామ వలంటీర్ దాడి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,కోరుకొండ, ఆగష్టు 22, ప్రభాతవార్త:** కోరుకొండ మండలం కనుపూరు గ్రామంలో గ్రామ వాలంటీర్‌గా పనిచేసున్న కళ్యాణం సతీష్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన 11 సంవత్సరాలు వయస్సు కల్గిన తల్లోజు శశిధర్ అనే యువకుడిని సిగరెట్లు తీసుకుని రమ్మని కోరాడు. అయితే ఆ యువకుడు శశిధర్ తీసుకుని రానని నిరాకరించాడు. దీంతో ఆ వాలంటీర్ సతీష్ అది మనస్సులో పెట్టుకుని యువకునిపై దాడి చేశాడని కోరుకొండ సబ్ ఇన్‌స్పెక్టర్ శారద సతీష్ తెలిపారు. ఈ ఘటన ఆగష్టు 11వ తేదీన వాలంటీర్‌గా పనిచేస్తున్న కళ్యాణం సతీష్, యువకుడు శశిధర్‌ను తీసుకుని గ్రామ శివారు కర్రలమిల్లు పక్కన బిల్డింగ్ వద్దకు తీసుకుని వెళ్లి అతనిని కొట్టి, నడుం మీద కాలితో తన్ని డాబాపై నుండి కిందకు తోసివేసినట్లు తెలిపారు. శశిధర్‌కు తీవ్ర గాయాలవ్వడంతో బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వాలంటీర్‌పై కేసు నమోదు చేశామన్నారు. వాలంటీర్‌గా పనిచేసున్న కళ్యాణం సతీష్‌ను ఆగష్టు 25వ తేదీన అరెస్టు చేసి కోర్టుకు పంపిస్తున్నట్లు తెలిపారు.

# బంగారు నాణాల కేసు ఛేదించిన పోలీసులు

## 770 బంగారపు నాణాలు స్వాధీనం - నాలుగు లక్షల నగదు, ఒక జైలోకారు, ఆటో స్వాధీనం - ముగ్గురు పై కేసు నమోదు

**పొదలకూరు(నెల్లూరు) ఆగష్టు 25 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని పొదలకూరు మండలం చిట్టేపల్లి గ్రామంలో ఎస్‌సి కాలనీకి సమీపమున ఒక పురాతన దేవాలయం వద్ద ఇత్తడి చెంబులో బంగారపు నాణాలు కాలనీకి చెందిన యువకులకు దొరకడం వాటిని వారు విక్రయించడం,ఆ భరణాలుతయారు చేయించుకోవడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి.ఈ విషయం ఆనోటా ఈనోట వెలుగులోకి రావడం ఆయువకులలో ఒక యువకుడు వారి కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు దర్యాప్తు చేపట్టి చెంబులో నాణాలు దొరికన వ్యక్తులను అదుపులోకి తీసుకొని పురాతనపు బంగారు నాణాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసుకు సంబందించిన వివరాలను స్దానిక సర్కిల్ కార్యాలయంలో నెల్లూరు రూరల్ డిఎస్‌పి పి.వీరాంజనేయరెడ్డి విలేఖర్ల సమావేశంలో వెల్లడించారు.ఆయన మాట్లాడుతు మేనెల 7 వ తేదిన ఎస్‌సి కాలనీకి చెందిన వరుణ్,అజిత్ స్దానిక గిరిజనులైన సుబ్రమణ్యం కుందేళ్ళ వేట సాగిస్తుండగా ఆప్రాంతానికి వెళ్లారు.వరుణ్ అజిత్ ఒ రాయి మీద కూర్చుని ఉన్నారు. ఆరాయి సందులో ఇత్తడి చెంబు కనిపించిందని దానిని అజిత్ సోదరుడైన అమరాన్‌ను పిలిచి పగలగొట్టించారని అందులో 7 వందల 70 బంగారు నాణాలు లభయమైయ్యాయని వీటిని ఒక ప్లాస్టిక్ కవర్‌లో వుంచుకొని చెంబును చెర్లో పడి వేశారు. ఇందులో వరుణ్‌కి ఎటువంటి వాటా ఇవ్వకపోవడంతో వరుణ్ వాళ్ళ అక్క సాయంతో పోలీసులకు పిర్యాదు చేశారు.పోలీసులు లోతుగా విచారించగా అజిత్,అమరన్, బంగారంలో నాణ్యత విక్రయం కోసం చెన్నైకి తీసుకొని వెళ్లారు. బేరం కుదరకపోవడంతో వారికి తెలిసిన వారిద్వారా నెల్లూరు చిన్నబజార్‌లో ఒ వ్యాపారి వద్ద ఇది తమ పూర్తికుల నుండి వచ్చిన నాణ్యాలను చెప్పి మూడు విడతలుగా 490 గ్రాములు నాణ్యాలు కరిగించారు.వీటితో 21 సవర్ల బంగారు 9 లక్షల నగదు పొందారు.4 లక్షల రూపాయాల నగదు వారి బార్య అకౌంట్‌లో వేశారు.మిగిలిని 5 లక్షల రూపాయాలతో జైలో కారు ఆటోను కొనుగోలు చేశారు. లక్షరూపాయాలు నగదుతో అప్పులు తీర్చుకున్నారు.మిగిలిన 280 గ్రాముల నాణ్యాలు అలాగే దాచి వుంచారు.నిందితుల వద్ద నుండి 21 సవర్ల బంగారు ఆభరణాలు,నాలుగు లక్షల నగదు,ఒక జైలో వాహనం మరియు ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అన్నదమ్ములైన అజిత్,అమరన్, మేనత్త కొడుకైన వెంకటేష్ ట్రెజర్‌ట్రోన్ యాక్టి కింద కేసు నమోదు చేసినట్లు డిఎస్‌పి విలేఖర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. అలాగే ప్రాచిన దేవాలయాలు కట్టడాలు ఉన్న గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.దీనిని ఆశ చేసుకొని కొంతమంది నిధినిక్షేపాలకోసం తవ్వకాలు చేసే అవకాశం ఉందన్నారు.అటువంటి సంఘటనలు జరిగితే వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు.కొంతమంది పూజారులు వాస్తు సిద్దాంతులు అమాయకులను ప్రలోభపెట్టే అవకాశం ఉందని అటువంటి వారి మాయలో పడవద్దని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో సిఐ సంఘమేశ్వరరావు,ఎస్ఐ ఖరిముల్లా,స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పి

# నిరుద్యోగ యువతకు వెలుగు దివ్వె జాబ్‌మేళా

## - మెగా జాబ్ మేళా ప్రారంభోత్సవ సభలో ఎంపి భరత్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,రాజమహేంద్రవరం సిటీ, ఆగష్టు 22, ప్రభాతవార్త:** జాబ్‌మేళాలో ఒక్క నిరుద్యోగ యువతకే కాకుండా అన్ని రంగాల్లోని వారికి ఆశా దీపమై వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలనే ఆకాంక్షతో ఈ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ విప్, రాజమహేంద్రవరం ఎంపి మార్గాని భరత్‌రామ్ పేర్కొన్నారు. నగరంలోని విఎల్‌పురం మార్గాని ఎస్టేట్ ప్రాంగణంలో ఎంపి కార్యాలయం సమీపంలో శుక్రవారం ఎంపి ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించారు. తొలుత మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎంపి భరత్, అర్బన్ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, తదితరులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపి భరత్ ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు సరైన ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సదుద్దేశ్యంతో తరచూ జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీఎం జగన్ దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ కె.దినేష్‌కుమార్, జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, మున్సిపల్ అడిషనల్ కమీషనర్ సత్యవేణి, ఇండస్ట్రీస్ జిఎం ప్రదీప్‌కుమార్, వికాస్ పిడి కె.లచ్చారావు, ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కొండలరావు, డిఆర్డిఏ పిడి సుభాషిణి, లీడ్ అసిస్టెంట్ మేనేజర్ డివి ప్రసాద్‌రావు, ఎస్‌బిఐ ఏజీఎం బి.సత్యనారాయణ, పిఎంఎఫ్‌ఎంఈ పిడి స్వాతి, ఎమ్మెస్‌ఎంఈ స్పెషల్ అడ్వైజర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇసుకదందా, మద్యం మాఫియా ఇదేనా పాలన?

## జగన్‌ను ప్రశ్నించిన లోకేష్ - వైఎస్సార్సీ , టిడిపి మధ్య ఘర్షణ

## స్టేషన్ వద్ద బైఠాయించిన టిడిపి శ్రేణులు

**నూజివీడు - ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర నూజివీడు మండలంలో జరుగుతోంది. గతరాత్రి 9 గంటల ప్రాంతంలో మీర్జాపురం వద్ద యువగళం పాదయాత్ర నూజివీడు ప్రాంతానికి చేరింది. పాదయాత్ర శుక్రవారం ఉదయం నుండి పెద్ద ఎత్తున దేశం శ్రేణులతో మొదలైంది. నూజివీడు నియోజకవర్గంలో 194వ రోజు పాదయాత్ర సందర్భంగా దేశం అభిమానులు లోకేష్‌కు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఈ ప్రాంతం జనతీర్థంగా మారింది. దారిపొడవునా సమస్యలను స్వీకరిస్తూ వినతిపత్రాలపై స్పందించారు. తుక్కులూరు చెక్‌పోస్టు వద్ద లోకేష్ మాట్లాడుతూ మరో ఎనిమిది నెలల్లో సైకో పాలన ముగుస్తుందని రాష్ట్రంలో దోపిడీ రాజ్యానికి ప్రజలు చరమగీతం పాడబోతున్నారన్నారు. దౌర్జన్యమే పాలనగా సాగుతుందనడానికి మద్యం మాఫియా ఇసుకదందా కారణమన్నారు. ప్రభుత్వం పరిపాలనా అంటే అదేనాని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య వాదులను అన్యాయంగా కేసుల్లో ఇరికిస్తూ రాష్ట్రంలో రాక్షస పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు. తుక్కులూరి వద్ద వైసిపి కార్యకర్త పార్టీజెండా పట్టుకుని దేశం కార్యకర్తల్లోకి వెళ్లడంతో తీవ్ర తోపులాట జరిగింది. అదే సందర్భంలో వైసిపి కార్యకర్తను టిడిపి శ్రేణులు చితకబాది వైసిపి నాయకుడు పాలడుగు విజయకుమార్ ఇంటిపై రాళ్లువేసారు. అతని ప్రోద్బలంతోనే పాదయాత్ర చెదర గొట్టేందుకు కార్యకర్త అడ్డు తగిలినట్లు ఆగ్రహించారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరగడంతో పోలీసులు రంగప్రవేశం జరిపారు. వైసిపి నాయకుని భవనం అద్దాలు పాక్షికంగా ధ్వంసం అయ్యాయి. ఈ సందర్భంలో మీడియా ఫోన్లు కెమెరాలను యువ గళం సిబ్బంది లాక్కున్నారు. తిరిగి నూజి వీడు సి.ఐ. అంకబాబు జోక్యం చేసుకుని ఫోన్లు కెమా రాలు ఇప్పించారు. రెండు మోటార్ సైకిళ్ల కూడా ధ్వంసం అయ్యాయి. ఘర్షణకు సంబంధించి ఇరువర్గాలవారు పోలీస్‌స్టేషన్‌కు పిర్యాదుచేయడానికి వెళ్లారు. అయితే పోలీసులు వైసిపి పిర్యాదు మాత్రమే తీసుకోవడంతో తెలుగుదేశంవారు ఆగ్ర హించి స్టేషన్‌వద్ద బైఠాయించారు. ముద్ర బోయిన వెంకటేశ్వరరావు, గన్ని వీరాంజ నేయులు నాయకత్వంలో స్టేషన్‌వద్ద బైఠాయించారు. పోలీసులు వారిని నివారించేందుకు ప్రయత్నించారు. పాదయాత్ర గొల్లపల్లి, మోర్స పూడి, తుక్కులూరు గ్రామాలమీదుగా సాగింది.



# పాదయాత్ర పేరుతో జనంలోకి ఎమ్మెల్యే పెద్దారెడ్డి

## యాడికి మండలంలో సుడిగాలి పర్యటన - 28న పాదయాత్ర ముగింపు



**అనంతపురం, ఆగస్టు 25 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర రాజకీయాల్లో జెసి సోదరుల అడ్డాగా గుర్తింపు ఉన్న తాడిపత్రి శాసనసభ నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో కూడా సత్తా చాటాలని వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నాడు. ఎన్నికల్లో జేసి సోదరులను ఓడించాలని లక్ష్యంతో పాదయాత్ర నిర్వహిస్తూ గ్రామీణ ప్రజలను కలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. ప్రస్తుతం తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికి మండలంలో ఎమ్మెల్యే పాదయాత్ర నిర్వహిస్తున్నారు. మండల స్థాయి, గ్రామస్థాయి నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహిస్తున్నారు. ఎండను సైతం లెక్క చేయకుండా గ్రామాల్లో ప్రజలు కలుసుకుంటూ వారి వినతులు స్వీకరిస్తూ ఒక గ్రామం నుంచి మరో గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించడం విశేషం. శుక్రవారం రోజు యాడికి మండలంలోని వి.కొట్టాలపల్లి, మేములపాడు, నగరూరు గ్రామాల్లో ఎమ్మెల్యే పెద్దారెడ్డి సుడిగాలి పర్యటన నిర్వహించారు. రోజు రెండు మూడు గ్రామాలు చొప్పున పర్యటిస్తూ ప్రజలను కలుసుకుంటున్నారు. వచ్చే సోమవారం యాడికి మండల కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించి ఎమ్మెల్యే పెద్దారెడ్డి పాదయాత్రను ముగించనున్నారు. యాడికి సభను విజయవంతం చేయాలని వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే తాడిపత్రి నియోజకవర్గంలో పెద్దపప్పూరు, పెద్దవడుగూరు, తాడిపత్రిరూరల్ మండలాల్లో ఎమ్మెల్యే పెద్దారెడ్డి పాదయాత్రల పేరుతో విడుదల వారీగా సుడిగాలి పర్యటన నిర్వహించారు. యాడికి మండలంలో కూడా పాదయాత్ర పూర్తయితే నియోజకవర్గంలో పర్యటన నిర్వహించారు. యాడికి మండలంలో కూడా పాదయాత్ర పూర్తయితే నియోజకవర్గంలో పాదయాత్ర పూర్తి అయినట్లు అవుతుంది. వచ్చే ఎన్నికల్లో వైసీపీ తరపున కేతిరెడ్డి పెద్దారెడ్డి బరిలో దిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. టిడిపి తరపున తాడిపత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి, పోటీ చేసే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. వచ్చే ఎ న్నికల్లో తన కుమారుని గెలిపించుకోవాలని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి సర్వశక్తుల ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాడిపత్రి రాజకీయం రాష్ట్రంలోనే టాపిక్‌గా మారే అవకాశం ఉంది.

# ఆస్తికోసం మేనమామ వేధింపులు, చిత్రహింసలు

**జగ్గయ్యపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త** :కరోనాతో తండ్రి మరణించగా రియల్ ఎస్టేట్‌లో ఆయన సంపాదించిన ఆస్తి కుమార్తెకు సంక్రమించిన నేపథ్యంలో మేనమామే బెదిరింపులకు పాల్పడుతూ, ఆస్తికోసం తనను రెండో పెళ్ళి చేసుకోవాలని చిత్రహింసలు పెడుతూ వేధింపులకు గురిచేస్తున్నాడని ఒక యువతి స్పందన కార్యక్రమంలో విజయవాడ సిటి పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదుచేసింది. దీంతో సిపి ఆదేశాలతో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ పోలీసులు యువతి ఫిర్యాదుపై కేసు నమోదుచేశారు. సేకరించిన సమాచారం ప్రకారం కేసు పూర్వపరాలిలా ఉన్నాయి. బాధిత యువతి ఎన్ భావన సాయి తన మేనమామ మురళీకృష్ణ తమ ఆస్తిని కాజేసేందుకు కుట్రపన్నాడని ఫిర్యాదులో పేర్కొంది. 2021లో కరోనా కారణంగా తన తండ్రి రవి మరణించారని, మేనమామ మురళీకృష్ణ తనను బెదిరించి కోట్ల రూపాయల విలువైన ఆస్తులు, నగదు, నగలను కూడా స్వాహా చేశాడని, మిగిలిన ఆస్తులు కూడా తనకు దక్కాలనే ఆశతో కొన్ని నెలలుగా తనను వేధిస్తూ చిత్రహింసలకు గురిచేస్తున్నాడని ఆమె ఆరోపించింది. ఇప్పటికే వివాహమై ఇరువురు సంతానం కలిగివున్నప్పటికీ తన ఆస్తికోసం రెండో పెళ్ళి చేసుకోవాలని బెదిరిస్తున్నాడని ఇందుకు తాత శివయ్య, అమ్మమ్మ పద్మావతి రాజేశ్వరి, తోట రామారావు, ఉమామహేశ్వరరావులు సహకారం అందిస్తూ తనను తీవ్ర మానసిక క్షోభకు గురిచేస్తున్నారని వివరించారు. వరంగల్ విశ్వవిద్యాలయంలో చదువుతున్న తనను జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి తీసుకువచ్చి గృహ నిర్బంధంచేసి చిత్రహింసలు పెట్టారని, తాను అక్కడి నుండి పారిపోయి తన బాబాయి మధు ఇంటికి చేరుకుని ప్రాణాలను కాపాడుకున్నానని ఫిర్యాదులో పేర్కొంది. తనకు న్యాయం చెయ్యాలని, రక్షణ కల్పించాలని ఆమె పోలీసులను కోరింది. జగ్గయ్యపేట పట్టణ ఎస్ఐ బి వెంకటరామారావు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# నల్లగొండలో 12 స్థానాలు కాంగ్రెస్‌కే

## నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ! శాండ్, లాండ్, మైన్, వైన్ దోపిడీదొంగలు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు - తలసరి రుణంలో తెలంగాణ నం. 1

### మాజీ టిపిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికల పోలింగ్ బహుశా నవంబర్ 30న జరగే అవకాశం ఉందని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 12 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని టిపిసిసి మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జోస్యం చెప్పారు. గాంధీభవన్‌లో శుక్రవారం ఉత్తమ్ హుజూర్‌నగర్‌కు పద్మావతి కోదాడకు అభ్యర్థిత్వం కోరుతూ దరఖాస్తు చేసుకొని అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ డిసెంబర్ మొదటి వారం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతఉందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ దేశంలోనే పర్‌క్యాపిటా లోన్ విషయంలో నెంబర్ 1 అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపై 20వేల పై చిలుకు అప్పువుందని ఆయన చెప్పారు. అంతే కాదు మద్యం రోజువారి వినియోగంలో అవనీతిలో కూడా నెంబర్ వన్‌గా తెలంగాణ నిలిచింది అని ఉత్తమ్ అన్నారు. బిఆర్ఎస్ మాదిగ, ముదిరాజ్ సామాజిక వర్గంను విస్మరించిందని మంత్రిమండలిలో మంత్రులు లేరని ఇపుడు టికెట్టు కేటాయింపులో కూడా ముదిరాజ్‌లకు మొండి చెయ్యిచూపారని అన్నారు. కెసిఆర్ అన్ని రంగాల్లో వైఫల్యం చెందారు. తెలంగాణలోని 119 నియోజకవర్గాల ఎమ్మెల్యేలను సామంతులుగా చేసుకొని కెసిఆర్ అవినీతి సామ్రాజ్యం పాలిస్తున్నారని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాండ్, లాండ్, వైన్, మైన్ దోచుకొనే దోపిడీ దొంగలుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దళితబంధు, బిసిబంధు నామమాత్రం పథకాలు హుజురనగర్‌లో అర్హుల నుంచి 50 శాతం కమీషన్‌లు తీసుకొంటున్నారని ఆయన ఆరోపించారు. కలెక్టర్‌కు ఫోన్ చేసినా స్పందించడం లేదు. దళితబంధు, డబుల్‌బెడ్ ఇళ్లు ఇలా ఏ యూనిట్ గ్రౌండింగ్ కాకముందే లంచాలు చెల్లించాల్సి వస్తున్నదని అన్నారు. బిఆర్ఎస్ మొత్తం దోపిడీ అక్రమార్జనపై దృష్టి సారించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక వ్యవస్థ అని టిక్కెట్లు వ్యక్తిగత రాగద్వేషాలతో ప్రకటించదని కుటుంబపార్టీలు మాత్రమే ఇంట్లో కూర్చొని టిక్కెట్లు ప్రకటిస్తారని అన్నారు. భయంతోనే సిఎం కెసిఆర్ రెండుచోట్లలో పోటీ చేస్తున్నారని అన్నారు. కమ్యూనిస్టులకు మోసం చేస్తాడని నాకు ముందే అర్థమైందని ఆయన అన్నారు. ఉత్తమ్ వెంట మహేష్‌కుమార్‌గౌడ్, శంకర్‌నాయక్, రోహిన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# వనపర్తిలో ఎసిబికి చిక్కిన ఆర్ఐ

## విరాసత్ చేయడానికి రూ.10వేల లంచం డిమాండ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రూ.10వేలు లంచం ఇస్తేనే విరాసత్‌కు పంచనామా చేస్తానని ఆర్ఐ చెప్పడంతో రూ.5వేలకు బేరమాడి ఎసిబి అధికారులకు పట్టించిన ఘటన వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలో చోటుచేసుకున్నది. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన గట్టన్నకు పట్టణ శివారులో 2.26ఎకరాల భూమి ఉన్నది. అయితే గట్టన్న మరణించడంతో ఆయన భూమిని వారసులు నాగప్ప, ఆంజనేయులు, మైబమ్మ తమకు విరాసత్ చేయాలని మీ సేవలో దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం వారు వారు తహసీల్దార్‌ను కలిసి విరాసత్ చేయాల్సిందిగా కోరితే ఆర్ఐ పంచనామా అనంతరం చేస్తామని చెప్పడంతో ఆర్ఐను కలిశారు. పంచనామా నిర్వహించిన ఆర్ఐ నర్సింహులు రూ.10వేల లంచం డిమాండ్ చేశాడు. వారి తరఫున వారి బాబాయి జానకిరాములు ఆర్ఐని కలిసి రూ.5వేలకు బేరం చేసుకొని ఎసిబిని ఆశ్రయించారు. జనాకిరాములు ఇచ్చిన రూ.5వేలు ఆర్ఐ తీసుకుంటుండగా ఎసిబి అధికారులు అదుపులోకి ఆయనను తీసుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ శ్రీకృష్ణ గౌడ్ తెలిపారు. నిందితుడిని ఎసిబి స్పెషల్ కోర్టు నాంపల్లిలో హాజరుపర్చనున్నట్లు మీడియాకు వెల్లడించారు.

# ములుగులో గోవింద్‌నాయక్ ఆత్మీయ సమ్మేళనం

## 2009 నుండి 2023 వరకు దక్కని టిక్కెట్

**ములుగు, ఆగస్టు 25, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ ములుగు జిల్లా కేంద్రంలో తన మద్దతుదారులతో శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం బిఆర్ఎస్ పార్టీలో ఉద్యమ కాలం నుండి సీనియర్ నాయకుడిగా ఉంటూ ఉద్యోగానికి రాజీనామా చేసి రాష్ట్రం వచ్చేంత వరకు పోరాడనని అన్నారు. 2004లో ఎంఎల్ఏ టికెట్ ఆశించానని, అప్పుడు కాంగ్రెస్ పార్టీలో పొత్తులో భాగంగా టికెట్ పొడెం వీరయ్యకు ఇవ్వడం జరిగిందని, 2009 లో మళ్లీ టికెట్ అడగ్గా సీతక్క ఇచ్చారని, 2014 లో రాష్ట్రం సాధించుకున్నాక టికెట్ అడిగానని, అప్పుడు అజ్మీర చందూలాల్‌కు టికెట్ ఇవ ్వగా ఆయనను భారీ మెజార్టీతో గెలిపించుకున్నామని తెలిపారు. 2018 లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ నుండి టికెట్ అడగ్గా మళ్లీ చందూలాల్‌కే టికెట్ ఇచ్చారని, ప్రస్తుతం 2023 ఎన్నికలో టికెట్ ఇవ్వమని అడగ్గా బడే నాగజ్యోతికి ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఉద్యమ కాలం నుండి పార్టీ జెండాను మోస్తూ గ్రామా గ్రామాన తిరుగుతూ పార్టీ కార్యక్రమాలు చేపడుతున్నానని, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నానని ఆవేదన చెందారు. అయినప్పటికీ నాకు ఎంఎల్ఏ టికెట్ ఇవ్వడంలేదని, తగిన న్యాయం జరుగడంలేదని గోవింద్ నాయక్ తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నాకు ఏదైనా మంచి అవకాశం కల్పించాలని, అలాగే సీనియర్ కార్యకర్తలకు, ఉద్యమకారులకు తగిన గుర్తింపు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సచివాలయం ముట్టడికి పిడిఎస్‌యు యత్నం

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పిడిఎస్‌యు ఆద్వర్యంలో రాష్ట్రసచివాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. శుక్రవరం ఉదయం పలువురు విద్యార్థి నాయకులు అమరవీరుల చిహ్నం వద్దకు చేరుకోగా వారిని పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా పిడిఎస్‌యు నేతలు మాట్లాడుతూ బిఆర్ఎస్ సర్కార్ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న ఫీరింబర్స్‌మెంట్ బిల్లుల్ని వెంటనే చెల్లించాలని లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# 168 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలతో ప్రత్యేక జాబ్ పోర్టల్!

## ప్రతి విద్యార్థి ఉద్యోగంతోనే బయటికెళ్లాలన్నదే లక్ష్యం

### రాష్ట్ర ఉన్నత విద్యా కమిషనర్ డా॥పోలా భాస్కర్



ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపకులతో మాట్లాడుతున్న ఉన్నత విద్యా మండలి కమీషనర్ డా॥పోలా భాస్కర్

**ఉరవకొండ, ఆగస్టు 25 ప్రభాతవార్త** రాష్ట్రంలోని 168 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలతో ప్రత్యేక జాబ్ పోర్టల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా డిగ్రీలో చేరి పట్టా తీసుకొనే ప్రతి విద్యార్థికి ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా కమీషనర్ డా॥పోలా భాస్కర్ అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన అనంతపురం జిల్లా ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తనను కలిసిన విలేఖరులతో మాట్లాడుతూ జాబ్ పోర్టల్‌లో ఫైనల్ ఇయర్ విద్యార్థులు తమ చదువు, వ్యక్తిగత నైపుణ్యాల గూర్చి నమోదు చేసుకుంటే వారి చదువులకు అనుగుణంగా ప్రైవేటు కంపెనీలతో సంప్రదించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. డిగ్రీ పూర్తీ అయ్యేలోగా ప్రతి విద్యార్థికి 100శాతం ఉద్యోగం కల్పిస్తామని వారిలో నమ్మకాన్ని నింపి చైతన్యం చేస్తామన్నారు. ఈ విద్యాసంవత్సరం ముగిసేలోగా రాష్ట్రంలో 10వేల మంది డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించాలని ముందుకెళుతున్నామని కమీషన్ చెప్పారు. ఇందుకోసం విద్యార్థులను ఎలా చైతన్యం చేసి ఉద్యోగాలకు సంసిద్దులను చేయాలి, పోర్టల్‌లో వారి వివరాలు ఎలా నమోదు చేయాలన్న విషయాలపై అధ్యాపకులకు అవగాహన కల్పించడానికి 8 నుండి 10 కళాశాలలను కలిపి ఎన్ఆర్‌సీ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ విద్యాసంవత్సరంలో 500 ప్రైవేటు కంపెనీలతో జాబ్ పోర్టల్‌ను అనుసంధానం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో గత ఏడాది నుంచి ప్రవేశాలు తగ్గుతున్నాయని దీనికిగల కారణాలను తెలుసుకోవడానికి ప్రత్యేక ఎక్స్‌పర్ట్ ఏజెన్సీతో సర్వే చేయిస్తామని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు వ్యక్తిగత నైపుణ్యాలు కలిగివున్నపుడే ఉద్యోగాలు సులువుగా లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా ఉరవకొండ కళాశాలలో ఫైనల్ ఇయర్‌లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని, అందులో ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని కమీషన్ ఆరా తీశారు. దీంతో కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ మాట్లాడుతూ వివిధ కోర్సుల్లో ఫైనల్ ఇయర్‌లో 187 మంది విద్యార్థులు ఉండగా 147 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని మిగిలిన 40 మందికి కూడా కల్పించడానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళుతున్నామని కమీషనర్ డా॥పోలా భాస్కర్‌కు వివరించారు.

# అంకాలజీ నర్సులకు ప్రత్యేక నైపుణ్యత అవసరం

## బసవతారకం ఆసుపత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ




శిక్షణా సదస్సులో నర్సింగ్ సిబ్బందితో చైర్మన్ బాలకృష్ణ తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** కేన్సర్ రోగు లకు సేవలు అందించే అంకాలజీ నర్సులకు ప్రత్యేక నైపుణ్యత అవసరమని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ నంద మూరి బాలకృష్ణ అన్నారు. ఈమేరకు శుక్రవారం బంజారాహిల్స్‌లోని కొమరం భీం ఆదివాసీ భవన్‌లో బసవతారకం ఆసుపత్రి -రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆంకాలజీ నర్సెస్ అసోసి యేషన్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ అంకాలజీ నర్సింగ్ సింపో జియం సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సంద ర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ మానవ త్వానికి మారుపేరుగా నిలిచే నర్సింగ్ వృత్తిని ఎంచుకున్న వారికి ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ప్రొఫెషన్‌లో ఉన్నట్లే నర్సింగ్‌లో కూడా ప్రతిరోజు సరికొత్త పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞా నం అందుబాటులోకి వస్తుందన్నారు. అలా వస్తు న్న సాంకేతికతను, నూతన అంశాలను నేర్చుకో వాల్సిన అవసరం ఉంటుందన్నారు. ఎంతోబాధ లో ఉండే రోగులకు అత్యంత దగ్గరగా ఉంటూ సేవలందించే భాగ్యం నర్సులకు దొరకుతుందని బసవతారకం ఆసుపత్రి స్థాపించి నప్పటి నుంచి నైపుణ్యం కలిగిన నర్సింగ్ సిబ్బందిని తయారు చేసుకోవాల్సిన అవసరాన్ని గుర్తించిందని తదనుగుణంగానే నర్సింగ్ కాలేజీ, నర్సింగ్ స్కూల్ ఏర్పాటు చేశామన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో అంకాలజీ నర్సింగ్ అంశాలపై చర్చించడమే కాకుండా అందు బాటులోకి వస్తున్న ఆధునిక పద్ధతులపై శిక్షణ ఇవ్వనున్నారు. సిఇఒ ఆర్‌వి ప్రభాకర్, మెడి కల్ డైరెక్టర్ టిఎస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల స్మగ్లర్ల భరతం పడుతోన్న టి.నాబ్

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ఏర్పాటైన తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) గత జూన్, జూలై నెలల వ్యవధిలో 26 కోట్ల లక్షా 34 వేల 650 రూపాయల విలువచేసే మాదకద్రవ్యాలను జంట నగరాల పరిధిలో జప్తు చేసింది. ఈ క్రమంలో 196 కేసులు నమోదవగా ఇందులో 175 కేసులు గంజాయి కేసులున్నాయి. మిగతావి నార్కోటిక్ కేసులున్నాయి. ఈ సందర్భంగా 399 మంది డ్రగ్స్ స్మగ్లర్లు అరెస్టయ్యారు. జూన్ నెలలో 2473.218 కిలోల గంజాయి, 99.11 గ్రాముల ఎండిఎంఎ, 8.56 గ్రాముల హెరాయిన్, 83.95 గ్రాముల కొకైన్ పట్టుబడగా ఈ సందర్భంగా 80 కేసులు నమో దు చేశారు. మొత్తం 151 మంది డ్రగ్స్ స్మగ్లర్లు అరెస్టయ్యారు. కాగా జూలై నెలలో 2598.852 కిలోల గంజాయి 16.50 గ్రాముల ఎండిఎంఎ, 40 గ్రాముల హెరా యిన్, వంద గ్రాముల ఓపియం, 3.332 కిలోల హాష్ ఆయిల్, 400 గ్రాముల వెడ్ ఆయిల్, ఐదు బాక్స్‌ల గంజా ప్యాకెట్లు, ఫెమీ ఫెంట్ ఇంజక్షన్లు 3851, రుమో ర్ఫ్ ట్యాబ్లెట్లు మూడు వేలు పట్టుబడ్డాయి. ఈ సందర్భంగా 116 కేసులు నమోదు చేశారు. మొత్తం 151961 మంది డ్రగ్స్ స్మగ్లర్లు అరెస్టయ్యారు. మొత్తం మీద రెండు నెలల వ్యవధిలో 5072.07 కిలోల గంజాయి, 115.61 గ్రాముల ఎండిఎంఎ. 48.56 గ్రాముల హెరాయిన్, 83.95 గ్రాము ల కొకైన్, వంద గ్రాముల ఓపియం, 110 గ్రాముల హాష్ ఆయిల్, 3022 హాష్ ఆయిల్ (ఒబి), 400 గ్రాముల వెడ్ ఆయిల్, 3851, మూడు వేల రుమోర్ఫ్ ట్యాబ్లెట్లు జప్తు చేశారు. వీటి విలువ 26 కో ట్ల లక్షా 34 వేల 650 రూపాయలుగా వుంది. గత మే నెల 31వ తేదీన టి. నాబ్ ఏర్పాటవగా మాదకద్రవ్యాల స్మగ్లర్ల భరతం పడుతున్నారు.

**రెండు నెలల్లో రూ.26.01 కోట్ల మాదకద్రవ్యాల జప్తు**

# 13,500 టీచర్ పోస్టుల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలి

● విద్యా శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడించిన అభ్యర్థులు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 25, ప్రభాతవార్త:** గతంలో సిఎం కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన విధంగా 13,500 టీచర్ పోస్టుల భర్తీకి తక్షణమే డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సైఫాబాద్‌లోని రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడించడానికి వచ్చిన బిఎడ్, డిఎడ్ అభ్యర్థులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. వందలాది మంది పోలీసులు కమీషనర్ కార్యాలయాన్ని ఎదుట భారీగా బందోబస్తు చేపట్టారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన అభ్యర్థులను పోలీసులు జల్లెడ పట్టారు. బస్‌లు, ఆటోలు, ద్వీచక్ర వాహనాలు, నడుచుకుంటూ వెళ్ళేవారిపై ఎక్కడ నుంచి వస్తున్నారు, ఎక్కడి వెళుతున్నారు అని ప్రశ్నల వర్షం కురిపించారు. అనుమానం ఉన్న వారందరిని పోలీసు వాహనంలోకి ఎక్కించారు. ఇదిలా ఉండగా కొంతమంది అభ్యర్థులు రవీంద్రభారతి వైపు నుంచి ర్యాలీకి కమిషనర్ కార్యాలయంవైపు నుంచి ముట్టడికి వస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులు టీచర్ పోస్టుల భర్తీకి తక్షణమే నోటిఫీకేషన్ విడుదల చేయాలని, 5 వేలు కాదు, అన్ని కలిపి 15 వేలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో పోలీసులు వారిని బలవంతంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు, అభ్యర్థులకు మధ్య వాగ్వివాదం, తొక్కిసలాట జరిగింది. కాగా కొంత మంది అభ్యర్థులు మాట్లాడుతూ భారీగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే ప్రభుత్వం కేవలం 5 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించడం దారుణమన్నారు. కెసిఆర్ 13,500 పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటనలు గుప్పించి ఇప్పుడు ఐదువేల పోస్టుల భర్తీ చేస్తామని ప్రకటించడం నిరుద్యోగ అభ్యర్థులను దారుణంగా మోసం చేయడమేన న్నారు. నోటిఫీకేషన్‌లో కోసం సంవత్సరాల తరబడి వేలాది మంది అభ్యర్థులు ఎదురు చూస్తున్నారని, వేలాది రూపాయలు ఖర్చు పెట్టి కోచింగ్‌లు తీసుకోవడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



అభ్యర్థులను అరెస్టు చేస్తున్న పోలీసులు

# ఇఎస్ఐ కుంభకోణంపై ఇడి ఛార్జిషీట్

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఈఎస్ఐ స్కాంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) శుక్రవారం నాడు నాం పల్లి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన కేసు ఆధారంగా రంగంలో దిగిన ఈడీ ఆ తరువాత వేరుగా కేసు నమోదు చేసి వి చారణ చేబట్టిన ఈడీ మనీలాండరింగ్ కోణంలో విచారించడం తెలిసిందే. ఈ క్రమంలోనే ఈఎస్ఐ మాజీ డైరక్టర్ దేవికారాణి సహా 15 మందిని నిందితులుగా చేర్చిన ఈడీ ఇందులో భాగంగా వీరికి సంబంధించిన 144 కోట్ల రూపాయల ఆస్తులను జప్తు చేసింది. వైద్యం చేయకుండానే చేసినట్లు, మందులు కొనకుండానే కొన్నట్లు చూపడ ం ద్వారా ఈఎస్ఐ మాజీ డైరక్టర్ దేవికారాణి సహా కొందరు అధికారులు, పార్మా నిర్వాహకులు భారీ కుంభకోణానికి పాల్పడడం తెలిసిందే. ఐదేళ్ల పాటు వీరంతా 300 కోట్ల రూపాయల వరకు అవినీతికి పాల్పడినట్లు ఎసిబి అధికారులు అప్పట్లో నిగ్గు తేల్చారు. ఈ కేసులో నిందితులంతా అరెస్టయి బెయిలుపై విడుదలయ్యారు. దోషులకు నాంపల్లి ఎసిబి కోర్టు ఏ శిక్ష ఖరారు చేస్తుందనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# ఆముగ్గురు క్రికెటర్లపై ముంబయి ఫోకస్




**ముంబయి:** ఐపిఎల్ 2024 సీజన్‌కోసంముంబయి ఇండియన్స్ ఇప్పటినుంచే కసరత్తులు ప్రారంభించింది. టీమ్‌ప్రక్షాళన ప్రారంభించిన ముంబయి మేనేజ్‌మెంట్ డిసెంబరులో జరిగే మినీ వేలంకోసం తమ ప్లాన్ సిద్ధంచేసింది. పేస్‌బౌలింగ్‌కోచ్‌గా లసిత్‌మలింగాను నియమించుకున్న ముంబయి ఇండియన్స్ విడుదలచేసే ఆటగాళ్ల జాబితాను రెడీచేసింది. ఐపిఎల్ 2023లో ప్లేఆఫ్స్‌చేరిన ముంబయి ఇండియన్స్ క్వాలిఫయర్2లో ఓడి తృటిలో టైటిల్ వదులుకుంది. బౌలింగ్ బలహీనంగా ఉండటం ఆజట్టుకొంప ముంచింది. వెటరన్ స్పిన్నర్ పియూష్ చావ్లాతోపాటు యువ స్పిన్నర్ హృతిక్‌షోకీన్, అర్షద్‌ఖాన్, క్రిస్ జోర్డాన్‌లను వదులుకుంటున్నది. భారీ ధరకు కొనుగోలుచేసిన జోఫ్రా ఆర్చర్ రాణించకపోవడంతో ఆతడిని కూడా వదిలేయాలనిచూస్తోంది. బుమ్రా రీ ఎంట్రీతో ఆర్చర్‌ను వదిలేస్తోంది. స్పిన్ విభాగం పటిష్టంకోసం రవిబిష్ణోయ్‌ని ఎంపియచేస్తోంది. ఆతనితోప్హా క్రిస్‌వోక్స్, హర్షల్‌పటేల్‌లకోసం ముంబయి ఇప్పటినుంచే ప్రయత్నాలు ప్రారంభించింది. లక్నో జట్టుకు ఆడుతున్న బిష్ణోయ్ ఆజట్టును వీడాలని చూస్తున్నాడు. ట్రేడింగ్ విండోలో ఆతడిని రాబట్టాలని ముంబయి చూస్తోంది. యాషెస్‌లో సత్తాచూపించిన క్రిస్‌వోక్స్‌పైకూడా ముంబయి యాజమాన్యం ఫోకస్ పెంచింది. ఆతడిని తీసుకుంటే పేస్‌తోపాటు బ్యాటింగ్‌కూడా పెరుగుతుందని అంచనావేసింది. కీరన్‌పొలార్డ్‌కు ఇతడే ప్రత్యామ్నాయం అని చూస్తోంది. యాషెస్‌సిరీస్‌లో క్రిస్‌వోక్స్ 19 వికెట్లతో సత్తా చాటాడు. 21 ఐపిఎల్‌మ్యాచ్‌లు ఆడినక్రిస్‌వోక్స్ 30 వికెట్లుతీసాడు. ఇక ఆర్సీబీలో కీలకంగా ఉన్న హర్షల్‌పటేల్‌ను తీసుకునేందుకు చూస్తోంది. 14 మ్యాచ్‌ల్లో 13 వికెట్లుతీసిన పటేల్‌ను ఆర్సీబీ వదిలేస్తే ముంబయి తీసుకోవాలనిచూస్తోంది.




## ఫైనల్‌కు దూసుకువెళ్లిన
# బల్లెం వీరుడు నీరజ్ చోప్రా

**హంగేరి:** ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ క్వాలిఫయర్స్ తొలిప్రయత్నంలోనే భారత బల్లెం వీరుడు ఒలింపిక్ గోల్డ్‌మెడలిస్ట్ నీరజ్‌చోప్రా సంచలన ప్రదర్శనచేసాడు. క్వాలిఫయింగ్‌గ్రూప్ ఏ లో పోటీపడిన నీరజ్ జావెలిన్‌ను 88.77 మీటర్లు దూరం విసిరి ఫైనల్‌కు అర్హత సాధించాడు. ఫైనల్ కటాఫ్ మార్క్ 83 మీటర్లే. చోప్రా మరో 5.77 మీటర్లు ఎక్కువే విసిరి ఫైనల్‌కు చేరాడు. ఆదివారం జావెలిన్‌త్రో ఫైనల్‌పోటీలు జరుగుతాయి. ఈ ప్రదర్శనతో నీరజ్‌చోప్రా పారిస్ ఒలింపిక్స్ అర్హత సాధించాడు. భారత్‌కే చెందినమరో జావెలిన్‌ప్లేయర్ మను తొలిరౌండ్‌లో 78.10 మీటర్లు విసిరి రెండోప్రయత్నంలో 81.31 మీటర్లే విసిరాడు. మూడోప్రయత్నంలో 72.40 మీటర్లకే పరిమితం అయ్యాడు. గత ఏడాదిప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో చోప్రా సిల్వర్‌మెడల్‌సాధించాడు. గత ఏడాది 88.13 మిటర్ల దూరం విసిరిన చోప్రా రెండోస్థానంలో వచ్చాడు. గ్రెనెడాకు చెందిన ఆండర్సన్‌పీటర్స్ 90.54 మీటర్లు విసిరి స్వర్ణపతకం సాధించాడు. టోక్యోవేదికగా జరిగిన ఒలింపిక్స్‌లో నీరజ్ స్వర్ణం సాధించి గోల్డెన్‌బాయ్‌గా నిలిచాడు. 2018 ఆసియాక్రీడల్లో స్వర్ణం, 20198లో కామన్వెల్త్‌గేమ్స్ స్వర్ణంతోపాటు 2022లో ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో రజతపతకాలుసాధించాడు.

## యోయో రిజల్ట్‌పై కోహ్లీపట్ల
# బిసిసిఐ సీరియస్




**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీపై బిసిసిఐ సీరియస్ అయింది. యోయో టెస్ట్ వివరాలను సోషల్‌మీడియాలో పోస్టుచేయడం సరికాదని హెచ్చరించింది. ఆటగాళ్లకు స్వీట్ వార్నింగ్ ఇచ్చినట్లు బిసిసిఐ అధికారి ఒకరు తెలిపారు. ఆసియాకప్ 2023 ప్రిపరేషన్‌లో భాగంగా జట్టులోకి ఎంపికైనవారికోసం బిసిసిఐ యోయోటెస్టు నిర్వహించింది. తప్పనిసరికాక పోయినా ప్రతి ఒక్కరూ హాజరుకావాలని సూచించడంతో కోహ్లీ సహా పలువురు ఆటగాళ్లకు యోయోటెస్టు ముగిసింది. ఇక కోహ్లీ తన టెస్టు స్కోరును సోషల్‌మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నాడు. యోయో టెస్టులో 17.2 స్కోరు వచ్చినట్లు తెలిపాడు. బిసిసిఐ కనీస స్కోరు 16.5. విరాట్ కోహ్లీ చేరుకున్నప్పటికీ కొందరు ఆమార్కు దాటలేదని ప్రచారం వచ్చింది. దీనితో బిసిసిఐ ఆటగాళ్లు ఎవరూ యోయో టెస్టు ఫలితాలు సోషల్‌మీడియాలో పోస్టుచేయవద్దని సూచించింది. శిక్షణ సందర్భంగా దిగిన ఫోటోలు కొందరు తమ ఫ్యాన్స్‌తో పంచుకుంటున్నారు. అలాగే టెస్టుల స్కోరుకు సంబంధించిన విషాలు కూడా పంచుకుంటున్నారు.


ఇది బిసిసిఐ కాంట్రాక్టు నిబంధనల ధిక్కారం కిందకే వస్తుందని బిసిసిఐ చెపుతోంది. ఇలాంటివి ఇకపై చేయవద్దని మౌఖిక ఆదేశాలిచ్చామని బిసిసిఐ ప్రతినిధి చెప్పారు. ఆసియాకప్ ఆగస్టు 30నుంచి ప్రారంభం కానుండగా టీమిండియా తమ తొలిమ్యాచ్‌ను సెప్టెంబరు రెండున పాకిస్థాన్‌తో ఆడనుంది. బెంగళూరు వేదికగా టీమిండియా ప్రాక్టీస్ క్యాంప్‌ప్రారంభించింది. రాహుల్‌ద్రవిడ్ పర్యవేక్షణలో జరుగుతున్న ఈప్రాక్టీస్ శిబిరానికి కోహ్లీకూడా వచ్చాడు.




# బాబర్ ఆజమ్ అరుదైన రికార్డు

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ జట్టు కెప్టెన్ బాబర్ ఆజమ్ ప్రపంచ రికార్డుసాధించాడు. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన రెండో వన్డేలో 53 పరుగులుచేసి అర్ధసెంచరీచేసిన బాబర్ ఆజమ్ అంతర్జాతీయ వన్డేల్లో 100 ఇన్నింగ్స్‌ల తర్వాత అత్యధికపరుగులుచేసిన క్రికెటర్‌గా రికార్డుసాధించాడు. ఆఫ్ఘన్‌తో రెండో వన్డే బాబర్ ఆజమ్‌కు 100వ ఇన్నింగ్స్.ఇప్పటివరకూ ఆజమ్ 100 వన్డే ఇన్నింగ్స్‌లో 5142 పరుగులుచేసాడు. ఇప్పటివరకూ ఈ రికార్డు దక్షిణాఫ్రికా దిగ్గజం హాసీం ఆమ్లాపేరిట ఉండేది. ఆతడు 100వ వన్డే ఇన్నింగ్స్‌ల్లో 4946 పరుగులుచేసాడు. తాజాగా బాబర్ ఆజామ్ ఈ ఘనతను అధిగమించాడు. ఈ జాబితాలో బాబర్ ఆజమ్ ఆమ్లా తర్వాత వివ్ రాచర్డ్స్ 4607 పరుగులతోను, షైహోప్ 4436 పకరుగులతోను, జోరూట్ 4428 పరుగులతో కొనసాగుతున్నారు. టీమిండియా కెప్టెన్ విరాట్‌కోహ్లీ 100 ఇన్నింగ్స్‌లో 4230 పరుగులుచేసాడు. ఈజాబితాలో కోహ్లీ తొమ్మిదోస్థానంలో ఉన్నాడు. ఆఫ్ఘన్‌తో జరిగిన రెండో వన్డేలో పాకిస్థాన్ ఒక్క వికెట్ తేడాతో గెలిచింది. ఈ విజయంతో పాకిస్థాన్ 2-0తో మరోమ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసంచేసుకుంది. బాబర్ తన వన్డే కెరీర్‌లో ఇప్పటివరకూ 18 సెంచరీలు, 27 అర్ధసెంచరీలు చేసాడు.

# యువీ కుటుంబంలోకి లిటిల్‌ప్రిన్సెస్!



**ముంబయి:** టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ 2011 వన్డే వరల్డ్‌కప్ హీరో యువరాజ్‌సింగ్‌మరోసారి తండ్రి అయ్యాడు. యువరాజ్ భార్య హేజెల్‌కీచ్ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. యువరాజ్ ఈ వార్తను సోషల్‌మీడియాలో ప్రకటించాడు. మాలిటిల్‌ప్రిన్సెస్ ఆరాకు వెల్‌కమ్. ఆమెరాకతో మాకుటుంబం పరిపూర్ణం అయింది. నిద్రలేని రాత్రులు చాలా ఆనందకరంగా మారాయని యువీ ఎక్స్ వేదికగా పోస్టు చేసాడు. యువరాజ్‌సింగ్, మోడల్ హేజెల్‌కీచ్ 2016లో వివాహంచేసుకున్నారు. ఈ వేడుకలకు విరాట్‌కోహ్లీ, పుజారా, కరుణ్‌నాయర్‌సహా పలువురు భారత క్రికెటర్లు హాజరయ్యారు. యువరాజ్ కపుల్ పెళ్లయిన ఆరేళ్లకు అంటే 2022లో తొలిసారి తల్లితండ్రులుగా పదోన్నతి పొందారు. హేజెల్ లీచ్ 2022 జనవరిలో మగబిడ్డకు జన్మనిచింది. తాజాగా మరోసారి ఆడబిడ్డను ప్రసవించింది. 2007 టి20 వరల్డ్‌కప్, 2011లో వన్డే వరల్డ్‌కప్ గెలిచినజట్టులో సభ్యుడుగా ఉన్న 41 ఏళ్ల యువరాజ్‌సింగ్ 2019లో క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. 2007 టి20 వరల్డ్‌కప్‌లో ఇంగ్లండ్ బౌలర్ స్టువర్ట్‌బ్రాడ్‌పై ఒక ఓవర్‌లో ఆరుబంతుల్లో యువీ ఆరుసిక్స్‌లు బాదాడు. వన్డే వరల్డ్‌కప్‌లో కూడా తన ఆల్‌రౌడ్ ప్రదర్శనతో అదరగొట్టాడు.

## రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్ సూపర్‌స్టార్
# బ్రేవాట్ హఠాన్మరణం



**వాషింగ్టన్:** ప్రపంచ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్ మాజీ ఛాంపియన్ డబ్ల్యుడబ్ల్యుఈ సూపర్‌స్టార్ బ్రేవ్యాట్ హఠాన్మరణం చెందారు. గుండెపోటు రావడంతోబ్రేవాట్ మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. 36 ఏళ్ల బ్రేవాట్ కొంతకాలంగా గుండె సంబంధిత సమస్యలతో సతమతం అవుతున్నాడు. అనారోగ్యం కారణంగా చాలా రోజులు రింగ్‌లో కూడా కనిపించడంలేదు. వ్యాట్‌మృతితో డబ్ల్యుడబ్ల్యుఈ రంగంలో తీవ్ర విషాదంచోటుచేసుకుంది. ఈ విభాగం చీఫ్ కంటెంట్ అధికారి పాల్‌మైకెల్ లెవెస్కీ అధికారికంగాప్రకటించారు. బ్రేవాట్ అసలుపేరు విండామ్ రొటుండా. మావిభాగం అప్పుడు కుటుంబ సభ్యుడు విండామ్ రొటుండా మరణించారనే సమాచారం అందిందని, బ్రేవ్యాట్‌మరణ వార్త విన్న ఒక్కసారిగా షాక్‌కు గురయినట్లు తెలిపారు. చీఫ్ కంటెంట్ అధికారి ట్రిపుల్‌హోచ్ మాట్లాడుతూ బ్రేవాట్‌చివరిసారిగా ఈఏడాది జనవరిలోజరిగిన రాయల్ రంబుల్‌రెజ్లింగ్ ఈవెంట్‌లోపాల్గొన్నాడు. 2009లో మొదలయిన బ్రేవాట్ రెజ్లింగ్‌ప్రయాణం 2023తో ముగిసింది. ఈ 14 ఏళ్ల రెజ్లింగ్‌కెరీర్‌లో బ్రేవాట్ ఒకసారి ఛాంపియన్‌షిప్, రెండుసార్లు యూనివర్సల్ ఛాంపియన్‌షిప్ టైటిల్స్ సాధించాడు. ప్రముఖ రెజ్లర్ అండర్‌టేకర్ వచ్చేటపుడు లైట్లన్నీ ఎలా ఆపేసేవారో బ్రేవాట్ వచ్చే సమయంలోకూడా నిర్వాహకులు అదేచేసేవారు. అప్పుడు బ్రేవాట్ లాంతరుపట్టుకుని ఎంట్రీ ఇచ్చేవాడు. రెజ్లింగ్‌లో ఆతడు చేసే విన్యాసాలు ఫ్యాన్స్‌ను ఆకట్టుకునేవి.

# భారత్‌లో జార్జిసోరస్ మద్దతుతో ఒసిసిఆర్‌పి దృష్టి!

**వాషింగ్టన్, ఆగస్టు 25:** అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని అమెరికాకు చెందిన పెట్టుబడుల పరిశోధన సంస్థ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక భారతీయ స్టాక్ మార్కెట్లను కుదిపేసిన విషయం విదితమే. చాలా కాలంగా ఇది చర్చనీయాంశంగా మారింది. తాజాగా హిండెన్‌బర్గ్ తరహా మరోసంస్థ భారత కార్పొరేట్ల ఆర్థిక అవకతవకలపై త్వరలోనే నివేదిక విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ బిలియనీర్ జార్జ్ సోరోస్, రాక్‌ఫెల్లర్స్ బ్రదర్స్ వంటి దిగ్గజాల్లో నడుస్తున్న ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ (ఒసిసిఆర్‌పి) ఈ నివేదికను విడుదల చేయనున్నట్లు కూడా కథనాలు వెలువడ్డాయి. భారత కార్పొరేట్ కంపెనీల్లోనే విదేశీ పెట్టుబడులపై దృష్టిసారించినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, అదానీ గ్రూప్ తమ కంపెనీల షేర్ల ధరల్ని కృత్రిమంగా పెంచిందని 2023 జనవరి 23న వెలువడిన నివేదికలో అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ ఆరోపించిన విషయం విదితమే. దీంతో అదానీ గ్రూప్‌నకు చెందిన స్టాక్స్ పెద్ద ఎత్తున నష్టపోయాయి.



ఏకంగా 150 బిలియన్ డాలర్ల సంపదను అదానీ కోల్పోయింది. అయితే ఈ ఆరోపణలను అవాస్తమని అదానీ తోసిపుచ్చింది. 24 లాభాపేక్షలేని పరిశోధనాత్మక కేంద్రాలతో ఏర్పాటు చేసిన పరిశోధనాత్మక సంస్థగా ఈ ఒసిసిఆర్‌పి పేరు పొందింది. ఈ సంస్థ 2006లో ప్రారంభమైంది. జార్జ్ సోరోస్, ఓక్ ఫౌండేషన్, ఫోర్డ్ ఫౌండేషన్, రాకెఫెల్లర్ బ్రదర్స్ ఫండ్ సంస్థలు ఇందులో పెట్టుబడులు పెట్టాయి. ఇక ఈ సంస్థ వ్యవస్థీకృత నేరాలపై నివేదికలు అందిస్తుంది.

## పాలసీ రేట్లు పెంచాల్సి ఉంటుంది: ఆర్‌బిఐ గవర్నర్

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** రానున్న నెలల్లో ఆర్‌బిఐ కీలక పాలసీ రేట్లు పెరిగే అవకాశం ఉంది. ఈ విషయాన్ని ఆర్‌బిఐ గవర్నరే స్వయంగా తెలిపారు. ఇప్పటికే పెరిగిపోయిన పలు ధరలపై ఆహారధరల షాక్‌ల ప్రభావం రెండో రౌండ్‌లోనూ ఉంటే ఆర్‌బిఐ కీలక రేట్లను పెంచాల్సి ఉంటుందని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ హింట్ ఇచ్చారు. ద్రవ్య విధాన కమిటీ సమావేశం ముఖ్యాంశాలపై ఆయన మాట్లాడుతూ, 'విస్తృత ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, ద్రవ్యోల్బణం అంచనాలను పెంచే ప్రమాదాలపై ఆహార ధరల షాక్‌ల రెండో రౌండ్ ప్రభావాన్ని ముందస్తుగా తొలగించ డానికి మనం సిద్ధంగా ఉండాలి. ఆగస్టు 8 నుంచి 10 మధ్య జరిగిన ఎంపిసి సమావేశంలో ఈ సంవత్సరం మూడవసారి కూడా రేట్లను యధతథంగా ఉంచేందుకు ద్రవ్య విధాన కమిటీ ఏకగ్రీవంగా ఓటు వేసింది' అన్నారు. అయితే పాలసీ రేటు యధాతథ కొనసాగింపుపై ఆర్‌బిఐ గవర్నర్ మాట్లాడుతూ, కూరగాయల ధరల స్వల్పకాలిక స్వభావాన్ని బట్టి, ప్రధాన ద్రవ్యోల్బణంపై ధరల మొదటి రౌండ్ ప్రభావాన్ని బట్టి ద్రవ్య విధానం ఉంటుందన్నారు. ప్రపంచ ఆర్థిక వాతావరణం అనిశ్చితంగా కొనసాగుతోందని, ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ద్రవ్యోల్బణం లక్ష్యం కంటే ఎక్కువగానే ఉందని చెప్పారు. వీటన్నింటి మధ్య, భారతదేశం స్థిరంగా నిలుస్తూ ప్రపంచంలో కొత్త గ్రోత్ ఇంజిన్‌గా ఎదుగుతోందని శక్తికాంతదాస్ పేర్కొన్నారు. ప్రస్తుత అధిక ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరాన్ని ఇతర కమిటీ సభ్యులు కూడా అంగీకరించారు. ఈ ఆహార ధరల పరిణామాల వల్ల గృహాల ద్రవ్యోల్బణ భావనలు ప్రభావితమైనట్లు తమ సర్వేలు సూచిస్తున్నాయని ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ మైఖేల్ పాత్ర పేర్కొన్నారు.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 366 పాయింట్లు క్షీణించి 64,886.51 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 121 పాయింట్లను కోల్పోయి 19,265.80 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇదే సమయంలో నిఫ్టీ బ్యాంకు సూచి 265 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచి 318 పాయింట్ల మేర నష్టాన్ని చవిచూశాయి. కేపిటల్ గూడ్స్, ఎఫ్ఎంసిజి, పిఎస్‌యు బ్యాంకు, మెటల్, రియాల్టీ, పవర్ రంగాలు ఒక శాతం చొప్పున క్షీణించడంతో అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిసాయి. ఎన్ఎస్ఇలో జియో ఫైనాన్షియల్, బజాజ్ ఫిన్ సర్వ్, ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, ఒఎన్‌జిసి, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బిఐ లైఫ్, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, టైటాన్ కంపెనీ, ఐషర్ మోటార్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో ఎల్‌అండ్‌టి, డాక్టర్ రెడ్డీస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, అదానీ పోర్ట్స్, అదానీ ఎంటర్ ప్రైజెస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్ గ్రిడ్, ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టాటా కన్జూమర్, టాటా మోటార్స్ ఎన్‌టిపిసి, హిండాల్కో, అల్ట్రాటెక్ సిమెంట్స్, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎస్‌బిఐ, అపోలో హాస్పిటల్స్, ఎల్‌టిఐఎం కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.



## భారత్‌కు వరంగా కృత్రిమ మేధ: టాటా సన్స్ చైర్మన్

**ముంబై, ఆగస్టు 25:** టాటా సన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ బి20 సమ్మిట్‌లో పాల్గొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భారతదేశ శ్రామికశక్తి ల్యాండ్‌స్కేప్‌లో మంచి ఫలితాలను అందిస్తుందని తెలిపారు. ఇది కొత్త నైపుణ్యాలను పెంచి ఉద్యోగులకు ఉన్నతస్థాయి పనులకు, ఉద్యోగాల సృష్టికి దోహదపడుతుందని అన్నారు. భారత్ వంటి దేశంలో ఏఐ కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుందని చంద్రశేఖరన్ అభిప్రాయపడ్డారు. వివిధ రంగాలలో మరింత సమర్థవంతమైన, ఉత్పాదక శ్రామికశక్తికి దారితీసే కార్మికుల సామర్థ్యాలను పెంపొందించడానికి ఏఐ ఒక ఉత్ప్రేరకంగా నిలుస్తుందని అన్నారు. ఏఐ సాంకేతికతలను అభివృద్ధి చేస్తున్న సంస్థలను మాత్రమే కాకుండా వాటిని అమలు చేస్తున్న సంస్థలను కూడా పరిశీలించవలసిన అవసరం ఉందని మైక్రోసాఫ్ట్ ప్రెసిడెంట్ బ్రాడ్ స్మిత్ అన్నారు. ఏఐ స్వీకరణ వల్ల కలిగే నష్టాలను పరిగణనలోకి తీసుకోవాలని వాటాదారులను బ్రాడ్ స్మిత్ కోరారు. మూడు రోజుల పాటు జరుగనున్న జి20 సమ్మిట్‌లో ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, విదేశాంగ మంత్రి



# వాణిజ్యం


ఎస్.జైశంకర్, విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌లతో సహ ఉన్నతస్థాయి అతిథి జాబితాలో శుక్రవారం ప్రారంభమైంది. 2010లో స్థాపించబడిన జి20 సమ్మిట్ జి20 ఫ్రేమ్ వర్క్‌లోని అత్యంత ప్రభావవంతమైనదిగా ఎదిగింది. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ కంపెనీలు, వ్యాపార సంస్థల నుంచి భాగస్వామ్యాన్ని ఆకర్షిస్తుంది. ప్రస్తుత శిఖరాగ్ర సమావేశం ఏఐ, దాని సంభావ్య చిక్కులు, ప్రపంచ ఉపాధి ల్యాండ్‌స్కేప్‌ను పునర్నిర్మించే దాని సామర్థ్యంపై చర్చించడానికి నాయకులకు ఒక ముఖ్యమైన అవకాశాన్ని కలిగించింది.

## అంబానీ కిల్లర్ 2.0 దందా రెడీ!

**ముంబై, ఆగస్టు 25:** పెట్రోల్ నుంచి డిజిటల్ పేమెంట్స్ వరకు అన్ని రంగాల్లోనూ అంబానీ విస్తరణ విరామం లేకుండా కొనసాగిస్తున్నారు. తాజాగా ఆయన తీసుకున్న నిర్ణయం ఫిన్ టెక్ రంగంలోని కంపెనీలకు నిద్ర లేకుండా చేస్తోంది. అంబానీ తన స్లో పాయిజన్ స్ట్రాటజీని మళ్లీ తెరమీదకు తీసుకొస్తున్నారు. జియో టెలికం రంగంలో సృష్టించిన ప్రభంజనాన్ని మళ్లీ రిపీట్ చేయాలని చూస్తున్నారు. ఈ క్రమంలోనే రిలయన్స్ తన ఉద్యోగులతో కలిసి సౌండ్ బాక్స్ చెల్లింపు వ్యవస్థను పరీక్షిస్తోంది. జియో తన ఆర్థిక సేవలను విస్తరించాలని చూస్తున్నందున మిగిలిన ఫిన్ టెక్ కంపెనీల మాదిరిగానే విజయవంతమైన చెల్లింపు లావాదేవీలను ధృవీకరించే పరికరాన్ని సిద్ధం చేస్తోంది. ఇలాంటి సాంకేతికతను ముందుగా పేటిఎం సంస్థ దేశంలో పరిచయం చేసింది. రిటైల్ వ్యాపారుల వద్ద ఇది అత్యంత ప్రాచుర్యం పొంది విస్తృతంగా ఉపయోగించబడుతోంది. చెల్లించిన మొత్తాన్ని స్పీకర్ ఆడియో కన్ఫమేషన్ అందిస్తూ వ్యాపారులకు లావాదేవీల పై నమ్మకాన్ని పెంచుతుంది. పైగా సౌండ్ బాక్స్ లాభదాయకమైన సబ్‌స్క్రిప్షన్ మోడల్‌గా కూడా పనిచేస్తోంది. నామమాత్రపు ఛార్జీలతో పేటిఎం, ఫోన్ పేలు వీటిని రిటైల్ దుకాణదారులకు అందిస్తున్నాయి. పైగా ఈ డేటా ఆధారంగా వ్యాపారులకు రుణాలను కూడా ఆఫర్ చేస్తున్నాయి. దేశంలోని దిగ్గజ బ్యాంకులు హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటివి తమ సొంత స్పీకర్లను సిద్ధం చేస్తుండగా, అమెజాన్, గూగుల్ వంటి టెక్ కంపెనీలు కూడా తమ సొంత వేరియంట్లను పరీక్షించడం ప్రారంభించాయి.

## ఇపిఎఫ్ఒ సభ్యులకు మరింత రాబడి!

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** వడ్డీరేటు తగ్గిపోయిందని బాధపడుతున్న ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఇపిఎఫ్ఒ) సభ్యులకు త్వరలో గుడ్‌న్యూస్ రానుంది. ఈక్విటీల్లో ఉపసంహరించుకున్న పెట్టుబడులను మళ్లీ ఈక్విటీల్లోనే ఇన్వెస్ట్‌చేయాలని ఇపిఎఫ్ఒ భావిస్తోంది. ఇందుకు అనుమతించాలని కేంద్ర ఆర్థిక శాఖ ముందు ఇపిఎఫ్ఒ ఓ ప్రతిపాదన కూడా చేసిందన్నది సమాచారం. దీనివల్ల సభ్యుల భవిష్యనిధిపై మరింత రాబడికి అవకాశం కల్పించనుంది. ఇటిఎఫ్ నుంచి తీసుకున్న పెట్టుబడులను మళ్లీ ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేసేందుకు ఇపిఎఫ్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ ఈ యేడాది మార్చిలోనే అనుమతించడం విశేషం. కేంద్ర ఆర్థిక శాఖ మార్గదర్శకాల ప్రకారం ఈక్విటీ, ఈక్విటీ ఆధారిత సాధనాల్లో ఇపిఎఫ్ఒ తన మొత్తం నిర్వహణ ఆస్తుల్లో 15శాతం వరకు పెట్టుబడులు పెట్టొచ్చు. పరిస్థితులకు అనుగుణంగా రోజువారీ ఇటిఎఫ్ పెట్టుబడులను వెనక్కి తీసుకునే ప్రతిపాదన కూడా ఉంది. దీని వల్ల తక్కువ అస్థిరతలు, మెరుగైన రాబడులకు అవకాశం ఉంటుందని తెలుస్తోంది. ఈటిఎఫ్‌లలో 2015 నుంచి ఇపిఎఫ్ఒ 10శాతం మేర ఇన్వెస్ట్ చేస్తూ వస్తోంది. ఇపిఎఫ్ నిర్వహణలో 12.53 లక్షల కోట్ల రూపాయలు ఉన్నాయి.




## ఫుట్‌వేర్ పరిశ్రమ 11% వృద్ధి!

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** దేశీయ ఫుట్‌వేర్ పరిశ్రమ ఆదాయం ఈ ఆర్థిక సంవత్సరంలో 11 శాతం వృద్ధి సాధించగలదని క్రిసిల్ రేటింగ్స్ అంచనా వేసింది. పలు సవాళ్లు ఉన్నప్పటికీ అమ్మకాలు కూడా 4శాతం పెరిగే అవకాశాలు ఉన్నాయని క్రిసిల్ అభిప్రాయపడింది. ముడిసరుకుల ధరలు దిగిరావడం కూడా ఈ రంగంలోని కంపెనీల నిర్వహణ మార్జిన్‌లు మెరుగుపడేందుకు సహాయ పడతాయని క్రిసిల్ పేర్కొంది. అయితే మార్జిన్‌లు కరోనా మహమ్మారి కంటే ముందు 10శాతం తక్కువగానే ఉన్నాయి. ఫుట్‌వేర్ తయారీలో ముడిసరుకుల వాటా 45శాతం ఉంటుంది. గత ఆర్థిక సంవత్సరంలో కీలకమైన ఇన్‌ఫుట్ ధరలు దాదాపు 30శాతం వరకు తగ్గడం పరిశ్రమకు కొంత కలిసి రానుంది. కాబట్టి పరిశ్రమ ఆదాయం మరీ ఎక్కువ ఒత్తిడిని ఎదుర్కొనే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. అయితే ఈ రంగంలో ఎగుమతులు గణనీయంగా నెమ్మదించాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14